వరుస పోటీపరీక్షలు... రాబోయే రోజులు కీలకం

విజయం దక్కాలి.. దశ తిరగాలి

చెడుపై మంచి గెలిచిన దసరానే స్ఫూర్తి



నగరంలో దసరా పండగ సందడే వేరు. దుర్గాపూజలు, బతుకమ్మ ఆటలు, దాండియా, గార్బ నృత్యాలతో ధూంధాం చేస్తుంటారు. మహిషాసురునిపై దుర్గాదేవి సాధించిన విజయానికి ప్రతీకగా, రాముడు రావణుడిని ఓడించి దసరా రోజు అయోధ్యకు వచ్చాడని.. చెడుపై మంచి సాధించిన విజయంగా విజయదశమి చేసుకుంటారు. ఈ పండగ కొలువుల వేటలో ఉన్న ఉద్యోగార్థులకు ఓ సందేశాన్నిస్తోంది. గెలుపు తీరాలను చేరుకోలేకపోవడానికి ఉన్న బలహీనతలను అధిగమిస్తే విజయం సొంతం చేసుకోవచ్చని ఈ పండగ ద్వారా అర్థం చేసుకుంటే కొలువు మీ సొంతమవుతుంది.

2024 కొలువుల నామ సంవత్సరం. ఇప్పటికే వేల మంది నిరుద్యోగులు కష్టపడి చదివి ప్రభుత్వ కొలువులు సాధించారు. కొందరైతే నాలుగైదు ఉద్యోగాలకు అర్హత సాధించారు. వచ్చే వారం నుంచి గ్రూప్స్ పరీక్షల పరంపర మొదలు కాబోతుంది. జూన్ 21 నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ఉన్నాయి. నవంబరులో గ్రూప్-2, డిసెంబరులో గ్రూప్-2 పరీక్షలను టీజీపీఎస్సీ నిర్వహించబోతుంది. పోస్టులు వందల సంఖ్యలోనే ఉండగా.. పోటీపడుతున్న అభ్యర్థులు లక్షల సంఖ్యలో ఉన్నారు. శ్రమిస్తేనే విజయం వరిస్తుందని.. కష్టపడేవారికే అదృష్టం వరిస్తుందని నిపుణులు చెబుతున్నారు.



1. ఫోన్ పక్కన పెట్టేద్దాం..

రోజులో ఎక్కువ సమయం మొబైల్‌తోనే వృథా అవుతుంది. పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు ప్రతి నిమిషం కీలకమే. మొబైల్ ఏకాగ్రతను దెబ్బతిస్తుంది. మొదటగా చేయాల్సిన పని దీన్ని దూరం పెట్టడమే. ఇక ఆన్‌లైన్‌లో యాప్స్‌లో సన్నద్ధం అయ్యేవారు వాటి వరకే పరిమితం కావడం మేలు. రీల్స్ మీదకు చేతులు వెళ్లాయో కాలం ఇట్టే కరిగిపోతుంది.

2. ప్రణాళికతో విజయం

పోటీ పరీక్షలకు రోజువారీ షెడ్యూల్ ఉండాలి. ఆ రోజు, ఆ వారం ఏ అంశాలు పూర్తి చేయాలనే లక్ష్యం నిర్దేశించుకోకపోతే సిలబస్ పూర్తి చేయడం కష్టం. ప్రణాళిక వేసుకున్నట్లుగానే ఏ రోజు చదవాల్సిన అంశాలను ఆరోజు పూర్తిచేయాలి. నిపుణుల అభిప్రాయాలు తీసుకొని సన్నద్ధం కావాలి. అప్పుడే విజయావకాశాలు దరి చేరుతాయి.

3. మధ్యలో వదిలేయవద్దు..

పరీక్షలో నెగ్గి కొలువు సాధించాలంటే ఆరంభ శూరత్వం వీడాలి. తొలి నాళ్లలో గంటల తరబడి చదివి.. తీరా పరీక్ష దగ్గరికి వచ్చేసరికి డీలా పడిపోతుంటారు. అనవసరమైన విషయాలకు ఆందోళన చెందుతుంటారు. తమకు సంబంధం లేని వాటిని పట్టించుకోకపోవడం ఉత్తమం. పరీక్షలకు సన్నద్ధం అయ్యేవారు ఏకాగ్రతను దెబ్బతీసే అంశాలకు దూరంగా ఉండాలి. మధ్యలోనే కాడి పడేయకుండా చివరి వరకు ప్రయత్నించాలి. అప్పుడే విజయం దరి చేరుతుంది.

4. బద్ధకం వీడాలి..

షెడ్యూల్ ప్రకారం సిలబస్ చదవడం పూర్తికావాలంటే నిర్దేశిత సమయం కేటాయించాలి. బద్ధకం వీడి సమయానికి నిద్రలేచి చదవడం మొదలెట్టాలి. రాత్రి ఆలస్యంగా పడుకున్నాననే సాకుతో ఉదయం లేవడానికి బద్ధకిస్తుంటారు. రోజుకు ఆరేడు గంటల నిద్ర సరిపోతుంది. మిగిలిన సమయాన్ని లక్ష్యం కోసమే వెచ్చించాలి.

5. సాకులు వెతకొద్దు..

స్నేహితులు పిలిచారనో, వారాంతం వచ్చిందనే సాకుతో సన్నద్ధతతకు విరామం ఇస్తుంటారు. కొందరి విషయంలో విశ్రాంతి మంచి ఫలితాలనే ఇచ్చినా.. ఎక్కువ మంది ప్రతికూల ప్రభావాలనే ఎదుర్కొంటున్నారు. ఒక్కరోజే కదా అని పుస్తకం పక్కన పెట్టేస్తే.. అదికాస్త ఏదో ఒకసాకుతో రెండు మూడు రోజులకు పెరుగుతుంది. అప్పుడు అనుకున్న సమయంలో సన్నద్ధతతను పూర్తిచేయలేరనే విషయాన్ని గుర్తించాలి.

6. సాధన చేయకపోవడం లోపమే..

పోటీ పరీక్షల సమయం రెండున్నర గంటల నుంచి 3 గంటల వ్యవధి ఉంటుంది. ఆ సమయంలోనే ఇచ్చిన ప్రశ్నలన్నీ చేస్తేనే రేసులో నిలబడతారు. విజయానికి చేరువవుతారు. చాలా మంది పూర్తి ప్రశ్నలు చేసేందుకు సమయం చాలలేదని చెబుతుంటారు. పరీక్షలకు ముందు సాధన చేయకపోవడంతో ఈ సమస్య ఎదురవుతుంది. ఎక్కువగా నమూనా ప్రశ్నాపత్రాల సాధన చేయాలి. ఫలితంగా సమయపాలన అలవాటు అవుతుంది.

7. రాతకు కోత పెట్టొద్దు..

చదివిన అంశాల్లోని ముఖ్యమైన అంశాలను నోట్స్ రూపంలో రాసుకుంటే ఎక్కువగా గుర్తుండానికి అవకాశం ఉంటుందని విజేతలు చెబుతుంటారు. అయితే చాలామంది చదవడం తప్ప రాసే అలవాటే లేదంటున్నారు. విజయం దక్కాలంటే విజేతలు చెబుతున్నా ఈ మాటను తూచా తప్పక పాటించాల్సిందే. పునశ్చరణ సమయంలో వందల పేజీలను తిరగేయాల్సిన ఒత్తిడి లేకుండా రాసుకున్న నోట్స్‌ను సాధన చేస్తే సరిపోతుంది.

8. మళ్లీ మళ్లీ చేయకపోవడమే సమస్య

కొలువులు సాధించిన వారి విజయ రహస్యం ఏంటని అడిగినప్పుడు చదవడం, పునశ్చరణ చేయడం, ఇదే పనిని మళ్లీ మళ్లీ చేయడమే అని చెబుతుంటారు. ఎన్నిసార్లు చేస్తే అంతా బాగా గుర్తుండిపోతుంది. చాలామంది ఉద్యోగార్థులు ఒకసారి చదివాక పక్కన పడేస్తుంటారు. అంశాలు ఒక కాలాక్రమానుసారం గుర్తుండాలంటే పదే పదే పునశ్చరణ చేయాల్సిందే.

9. వారిని దూరం పెట్టాలి..

ఏదో సాధించాలని మీరు తపన పడుతుంటే పక్కన ఉండే కొందరు నీవల్ల ఎక్కడ అవుతుందని నిరాశపరుస్తుంటారు. వెన్ను తట్టాల్సిందిపోయి వెనక్కు లాగుతుంటారు. ఇలాంటివారిని దూరం పెట్టడం మేలు. ప్రోత్సహించే వారితోనే సహవాసం చేయాలి. అది వెయ్యేనుగుల బలాన్ని ఇస్తుంది. అదే పరీక్షల వరకు మిమ్మల్ని నడిపిస్తుంది.

ఈనాడు, హైదరాబాద్



నేడు భారత్-బంగ్లాదేశ్

టీ20 పోరు

మ్యాచ్‌కు ఏర్పాట్లు పూర్తి: సీపీ సుధీర్‌బాబు

ఉప్పల్, న్యూస్‌టుడే: ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శనివారం జరిగే భారత్-బంగ్లాదేశ్ టీ 20 క్రికెట్ మ్యాచ్‌కు భారీ భద్రత ఏర్పాట్లను చేసినట్టుగా రాచకొండ సీపీ సుధీర్‌బాబు పేర్కొన్నారు. ఆ వివరాలను ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

భారీగా పోలీసు బలగాలు..:

● లా అండ్ ఆర్డర్ 1662, సెక్యూరిటీ వింగ్ 250, ట్రాఫిక్ 400, టీఎస్ఎస్‌పీ 14 ప్లాటూన్స్, ఏఆర్ ఫోర్స్ 6 ప్లాటూన్స్, ఆక్టోపస్ 2 టీంలు, వజ్ర-10, మౌంటెడ్ పోలీస్-10, వీటితో ఎస్‌బీ, ఇంటెలిజన్స్, సీసీఎస్, ఎస్ఓటీ, ఇతర అన్ని విభాగాలు కలిపి 2600 మందితో భద్రత కల్పిస్తున్నారు.

ఈ వస్తువులకు అనుమతి లేదు..: ల్యాప్‌టాప్స్, కెమెరాలు, అగ్గి పెట్టెలు, బైనాక్యులర్స్, బ్యాటరీలు, బ్యాగులు, బ్యానర్లు, సిగరెట్లు, లైటర్లు, హెల్మెట్లు, నీళ్ల సీసాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, షార్ప్‌మెటల్స్, పెన్నులు, అత్తర్లు, పవర్ బ్యాంకులు, బయటి ఆహార పదార్థాలు, నాణేలను స్టేడియంలోకి అనుమతించరు.






శుక్రవారం ఉప్పల్ స్టేడియంలో సాధన చేస్తున్న భారత క్రికెటర్లు

మఫ్టీలో ప్రత్యేక బృందాలు..

స్టేడియం బయట, లోపల మహిళల భద్రతకు ప్రత్యేకంగా షీ టీంలను ఏర్పాటు చేశారు. అన్ని చోట్లా మఫ్టీలోనూ ప్రత్యేక బృందాలు ఉంటాయి. నకిలీ లేదా బ్లాక్‌లో టికెట్లను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.



బంగారు చీరలో లాల్‌దర్వాజ మహంకాళి అమ్మవారు







పాహిమాం.. మహిషాసురమర్దిని

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి, బల్కంపేట ఎల్లమ్మ, సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి అమ్మవార్లు భక్తులకు మహిషాసురమర్దిని అలంకారంలో దర్శనమిచ్చారు.
– న్యూస్‌టుడే,జూబ్లీహిల్స్, సంజీవరెడ్డినగర్, బన్సీలాల్‌పేట్, చాంద్రాయణగుట్ట

అత్యవసరమా.. అంతరాయమా

వేగంగా చేరుకొనేలా విద్యుత్తు సిబ్బందికి వాహనాలు



ఈనాడు, హైదరాబాద్: నగరంలో విద్యుత్తు అంతరాయాల సమయంలో మరింత వేగంగా సేవలు అందించేందుకు సెంట్రల్ బ్రేక్‌డౌన్ గ్యాంగ్ (సీబీడీ)లకు కొత్త వాహనాలను సమకూర్చాలని దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ నిర్ణయించింది. వాహనాలు ఎలా ఉండాలనే దానిపై ఆగస్టు 31న సీఎండీ ఒక కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ సూచనల మేరకు సిద్ధమైన యుటిలిటీ వాహనాలు మింట్ కంపౌండ్‌లోని కార్పొరేట్ కార్యాలయానికి చేరాయి. విద్యుత్తు శాఖ మంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా వీటిని ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం కార్పొరేట్ కార్యాలయంలో 8 వాహనాలున్నాయి. మరిన్ని వస్తాయని చెబుతున్నారు.

ప్రత్యేకంగా కన్పించేలా... విద్యుత్తు సిబ్బంది అవసరాలు తీరుస్తూ.. చూడగానే విద్యుత్తు పంపిణీ సంస్థకు చెందిన వాహనంగా ప్రత్యేకతను చాటేలా కొత్త వాహనాలకు డిజైనింగ్ చేయించారు. విద్యుత్తు అంతరాలు, అత్యవసరాల్లో ఫిర్యాదు చేసే డయల్ 1912 పెద్దగా కన్పించేలా వాహనంపై రాయించారు.

ఆర్టీసీ అదనం.. ప్రైవేటు ఇష్టారాజ్యం

ఈనాడు, హైదరాబాద్: దసరా నేపథ్యంలో భాగ్యనగరం పల్లె బాట పట్టింది. హైదరాబాద్ నుంచి అటు ఆంధ్రా ఇటు తెలంగాణ ఊళ్లకు వెళ్లే ప్రయాణికులతో శుక్రవారం ఉదయం నుంచే ఎంజీబీఎస్, జేబీఎస్ బస్సు స్టేషన్లు, సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వేస్టేషన్లు ప్రయాణికులతో రద్దీగా కనిపించాయి. చివరి రోజు ఇది మరింత పెరిగింది. సందట్లో సడేమియా అన్నట్లు తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సుల్లో టిక్కెట్ ఛార్జీలపై 50 శాతం అదనంగా వసూలు చేయగా...ప్రైవేటు ట్రావెల్స్ దోపిడీకి పగ్గాలు లేకుండాపోయింది. వీరిని ఆర్టీఏ అధికారులు సైతం చూసిచూడనట్లుగా వ్యవహరించారనే విమర్శలు ఉన్నాయి. దీంతో తాము నిర్ణయించినదే ధర అన్నట్లు కాంట్రాక్టు క్యారేజీ వాహనాలన్నీ స్టేజీ క్యారేజీలుగా మారాయి. మామూలు రోజుల్లో హైదరాబాద్ నుంచి వైజాగ్‌కు బస్సులో సాధారణ టిక్కెట్ రూ.600-700, అదే ఏసీ స్లీపర్ రూ.1200కు మించదు. అయితే దసరా రద్దీని దృష్టిలో పెట్టుకొని అంతకు రెండురెట్లు వసూలు చేశారు.



యంగ్ ఇండియా సమీకృత పాఠశాలల నిర్మాణంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం కొందుర్గు మండల కేంద్రంలో భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఫొటో దిగారు. – న్యూస్‌టుడే, కొందుర్గు, షాద్‌నగర్

కుటుంబాలు.. పొరులు.. కొత్త సమాచారం

ఫ్యామిలీ డిజిటల్ కార్డుల్లో సమగ్ర వివరాలు



నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ శశాంక

ఈనాడు,హైదరాబాద్ : ఒకే రాష్ట్రం.. ఒకే కార్డు ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ సర్వేలో కుటుంబాలు.. వ్యక్తులు.. కొత్త సమాచారం అధికారుల దృష్టికి వస్తోంది. ఒక కుటుంబంలో ఎంతమంది ఉన్నారన్న వివరాలు ఇంత వరకూ ఎక్కడా లేకపోవడంతో ప్రభుత్వం కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని ఫ్యామిలీ డిజిటల్ కార్డులను రూపొందిస్తోంది. కుటుంబాల్లోని వ్యక్తుల అభ్యంతరాలు స్వీకరించాక ప్రభుత్వానికి నివేదించారు.

ఆధార్, రేషన్‌కార్డుల వివరాలతో.. కుటుంబాల వివరాలను సేకరించేందుకు వెళ్లిన సర్వే అధికారులు ఆయా కుటుంబాల్లోని వ్యక్తుల ఆధార్, రేషన్ కార్డుల, ఇంటి నంబర్ల వివరాలతో వెళ్లారు. వారి వద్ద ఉన్న డేటా ఆధారంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డులో నమోదు చేసేప్పుడు సరి పోల్చారు. ఆధార్ కార్డుల్లో చిరునామాలు మారిపోతే వాటిని సరి చేసుకోండని సూచిస్తున్నారు. కొత్తగా పెళ్లై మెట్టినింటికి వచ్చిన వివాహితుల పేర్లను కుటుంబ సభ్యుల జాబితాలో చేర్చారు. తండ్రి, కొడుకులు తమ వివరాలను వేరుగా నమోదు చేయండంటూ అభ్యర్థిస్తే.. అంగీకరించారు. కుటుంబంలో అందరి ఫొటోలను తీసుకున్నారు.

వేటికవే విడివిడిగా.. ఫ్యామిలీ డిజిటల్ కార్డు వివరాలను సేకరించేందుకు వెళ్లిన సర్వే అధికారులు ఒక కుటుంబంలోని వ్యక్తుల వివరాలు వేటికవే విడివిడిగా కనిపించాయి. కుటుంబంలో ప్రతి వ్యక్తి వివరాలు భిన్నమైన శాఖల వద్ద ఉన్నాయి. రేషన్ కార్డులో కుటుంబంలోని వ్యక్తుల వివరాలున్నా... రేషన్ కార్డులు లేనివారి పూర్తి కుటుంబ వివరాలు లేవు. వీటిని పరిగణనలోకి తీసుకున్న అధికారులు అన్ని అంశాలను సమగ్రంగా సేకరించి నివేదికలను రూపొందించారు. కార్డులు జారీచేసిన అనంతరం ఏవైనా సమస్యలుంటే సవరిస్తారు.

ఎల్.బి.నగర్

• ఎల్.బి.నగర్ • మలక్‌పేట

జలమండలి ఆస్మాన్‌గఢ్ డీజీఎంగా హస్మత్ అలీ



సైదాబాద్, న్యూస్‌టుడే: జలమండలి ఆస్మాన్‌గఢ్ సబ్ డివిజన్ డీజీఎంగా సయ్యద్ హస్మత్ అలీ బాధ్యతలు స్వీకరించారు. ఈ ఏడాది జులైలో సాధారణ బదిలీల్లో భాగంగా మలక్‌పేట సెక్షన్ మేనేజర్‌గా కొనసాగుతూ అడిక్‌మెట్ ప్రాజెక్టు-కేకు వెళ్లారు. ఇప్పటివరకు ఇన్‌ఛార్జి డీజీఎంగా కొనసాగిన కరిపె నాగరాజు శుక్రవారం ఆయనకు బాధ్యతలు అప్పగించారు. సైదాబాద్, ఆస్మాన్‌గఢ్, మూసారాంబాగ్, మలక్‌పేట, ఆజంపురా సెక్షన్లు డీజీఎం పరిధిలోకి వస్తాయి.

విమలక్కకు సత్కారం



నాగోలు, న్యూస్‌టుడే: బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా నాగోలులోని తమ నివాసానికి వచ్చిన ఆడపడుచు విమలక్కకు టీపీసీసీ ప్రచారకమిటీ కోకన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త, స్వప్న దంపతులు చీర బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు.

దసరా వేడుకల్లో దత్తన్న



శంషాబాద్, న్యూస్‌టుడే: శంషాబాద్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో దసరా వేడుకల్లో భాగంగా శనివారం రాత్రి నిర్వహించిన రంగ్‌తాలి కార్యక్రమానికి హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరయ్యారు. అగర్వాల్ సమాజం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దాండియా ఆట పాటలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ.. దేవి శరన్నవరాత్రుల వేడుకలు భారత దేశానికే ప్రతీక అన్నారు.



మాధవనగర్ కాలనీలో అమ్మవారి వద్ద శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయ పాలక మండలి మాజీ ఛైర్మన్ రఘునాథరెడ్డి



శ్రీ ధ్యానాంజనేయ ఆలయంలో మహిషాసుర మర్దిని అవతారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు



రాజప్పనగర్‌లో నవరాత్రి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు దీపావళి శ్రవణ్ కుమార్

వనస్థలిపురం కాంప్లెక్స్‌లోని శ్రీ మహాకాళి అమ్మవారి దేవాలయంలో దేవీనవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం సుదర్శన హోమం జరిగింది. అమ్మవారు మహిషాసుర మర్దని రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం ఆలయ ఫౌండర్ కమిటీ ఛైర్మన్ నీళ్ల అంజన్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమాలలో కొత్త రవీందర్ గౌడ్, ఆలయ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ గుప్తా, అధ్యక్షుడు వీరస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. – వనస్థలిపురం, కర్మాన్‌ఘాట్, న్యూస్‌టుడే



బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ హరిహరపురంలో బతుకమ్మ వేడుకల్లో ఎంపీ ఈటల రాజేందర్‌ను సత్కరిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి. చిత్రంలో భాజపా రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి - వనస్థలిపురం, న్యూస్‌టుడే

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ.10 నుంచి మ.1 గంట మధ్య

ఎల్బీనగర్: 76759 19030	మలక్‌పేట: 80085 73284
	హయత్‌నగర్: 98336 64897
	కర్మన్‌ఘాట్: 94400 32872
	బండ్లగూడ: 96034 78579
	మూసారాంబాగ్: 79933 00559

న్యూస్‌టుడే, కర్మాన్‌ఘాట్, సైదాబాద్

? లింగోజిగూడ డివిజన్ అవేర్‌గ్లోబల్ ఆసుపత్రి నుంచి మణిపురి కాలనీ ప్రధాన రోడ్డులో పలుచోట్ల గుంతలు ఏర్పడ్డాయి.
– జంగారెడ్డి, బైరామల్‌గూడ

✓ మరమ్మతులు చేపడతాం.
– విజయ్ కుమార్, ఏఈ, లింగోజిగూడ

? ఓల్డ్ మలక్‌పేట సరోజినీనగర్ కాలనీలో వారంరోజులుగా వీధిదీపాలు పగలు సైతం వెలుగుతున్నాయి.
– రాకేశ్, ఓల్డ్ మలక్‌పేట

✓ ఆ ప్రాంత సిబ్బందిని అప్రమత్తం చేస్తాం.
– రాజు, ఏఈ.. వీధి దీపాల విభాగం, మలక్‌పేట



నిర్లక్ష్యం నీడలో సర్కారీ నివాసాలు

న్యూస్‌టుడే, సైదాబాద్: మలక్‌పేటలోని ప్రభుత్వ ఉద్యోగుల నివాస గృహ సముదాయాల్లోని పలు నివాసాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. వీటి నిర్వహణపై సంబంధిత శాఖ నిర్లక్ష్యం చూపుతోంది. ఆ సముదాయాల నుంచి పరిసర ప్రాంతాలకు వెళ్లే దారులన్నీ పిచ్చి చెట్లతో మూసుకుపోయాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది.

చంపాపేటలో పథ సంచలన్

కర్మాన్‌ఘాట్, న్యూస్‌టుడే: ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలను నిర్వహిద్దామని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చంపాపేట కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి అన్నారు. విజయదశమిని పురస్కరించుకుని దిల్‌సుఖ్‌నగర్ ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో చంపాపేటలోని మంద నరసింహారెడ్డి గార్డెన్‌లో శుక్రవారం వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ఇరిగేషన్ శాఖ మాజీ ఈఈ గుర్రాల మదన్‌మోహన్‌రెడ్డి, తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్‌జీతో కలిసి చంపాపేట డివిజన్ పరిధి కాలనీల్లో పథ సంచలన్ నిర్వహించారు. కార్యక్రమంలో బాగ్ సంఘచాలక్ దయానంద్, ప్రాంత సంఘచాలక్ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శ్రీవారి బ్రహ్మోత్సవాలు

వనస్థలిపురం, న్యూస్‌టుడే: వనస్థలిపురం సచివాలయనగర్ శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కనుల పండుగ జరుగుతున్నాయి. శుక్రవారం 8వ రోజు స్వామివారికి సుప్రభాత సేవ, శ్రీవారికి అష్టోత్తర శత రజిత కలశ పంచామృత స్నపన తిరుమంజనం 108 వెండి కలశాలతో శ్రీ మహాలక్ష్మి హోమం, శ్రీ పద్మావతి అమ్మవారి సన్నిధిలో సామూహిక విశేష కుంకుమార్చన, శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి ప్రత్యేక కల్యాణ మహోత్సవం, సాయంత్రం రథోత్సవం, పవళింపు సేవ జరిగాయి. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కె.లక్ష్మయ్య, ప్రతినిధులు సత్యనారాయణ, గణపతి, జగదీష్ కుమార్, పాపారావు, సత్తయ్య, శ్యామల, రామలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



మహాలక్ష్మి హోమంలో పాల్గొన్న భక్తులు



విశేష కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

అపారిశుద్ధ్యం.. అధ్వానం.. దుర్వాసన అనంతం



గాయత్రీనగర్ నుంచి కర్మన్‌ఘాట్‌కు రాకపోకలు సాగించే ప్రధాన రోడ్డులో పేరుకుపోయిన చెత్తకుప్పలు

కర్మాన్‌ఘాట్ న్యూస్‌టుడే: ఆ రోడ్లపై రాకపోకలు సాగించాలంటే ఒంట్లో వణుకు పుడుతుంది. దుర్గంధంతో ఇళ్లల్లో ఉండలేక, బయటకు రాలేక నరకయాతన పడుతున్నారు. ఏడాది పొడవునా చెత్తకుప్పలు, మాంసం వ్యర్థాలు కుప్పలు తెప్పలుగా పేరుకపోతుండటంతో అటువైపు పోవాలంటే చిరాకు వేస్తుంది. చంపాపేట, లింగోజిగూడ డివిజన్ల గాయత్రీనగర్ - కర్మన్‌ఘాట్ ప్రధాన రోడ్డు, బైరామల్‌గూడ - లింగోజిగూడ ప్రధాన రోడ్డులో పరిస్థితి ఇది.

రెండు నియోజకవర్గాల పరిధి

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ నుంచి మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట డివిజన్ గాయత్రీనగర్ చౌరస్తాకు రాకపోకలు సాగించడానికి గాయత్రీనగర్ నుంచి కర్మన్‌ఘాట్ వరకూ ప్రధాన రోడ్డు ఉంది. ఈ రోడ్డుపై నిత్యం వేలాది వాహనదారులు రాకపోకలు సాగిస్తారు. రోడ్డుకు రెండువైపులా వేలాది నివాసాలున్నాయి. కాగా చంపాపేట డివిజన్ పరిధి ముగియగానే గాయత్రీనగర్ చౌరస్తాకు కూతవేటు దూరంలో మీర్‌పేట డివిజన్ మొదలవుతుంది. కేవలం గాయత్రీనగర్ చౌరస్తా నుంచి 50 మీటర్ల దూరం మాత్రమే మీర్‌పేట డివిజన్ పరిధి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ ప్రాంత బాగోగులు బడంగ్‌పేట కార్పొరేషన్ అధికారులు చూసుకోవాలి. అసలు ఈ ప్రాంతం గురించి వారు పట్టించుకోకపోవడంతో పలు కాలనీల నుంచి చెత్తతోపాటు వ్యర్థాలను తీసుకొచ్చి రోడ్డు పక్కనే పెట్రోల్ పంపు ముందు పారబోస్తున్నారు. చెత్తను ఎందుకు ఇలా పారబోస్తున్నారని ఎవరైనా అడిగితే ఈ ప్రాంతం మీ పరిధిలోకి రాదు కదా అంటూ ఎదురు ప్రశ్నిస్తున్నారు. ఈ రోడ్డు మీదుగా అధికంగా కర్మన్‌ఘాట్, క్రాంతినగర్, సరస్వతీనగర్, పద్మానగర్, న్యూ పద్మానగర్‌తోపాటు తదితర కాలనీల ప్రజలు అధికంగా రాకపోకలు సాగిస్తారు. మీర్‌పేట డివిజన్ ప్రజలు తక్కువగానే ఇటు వైపు వస్తుంటారు. పారబోసిన చెత్త రోజుల తరబడి అలాగే ఉండటంతో వర్షానికి తడిసి దుర్వాసన వెదజల్లుతుందని కాలనీ వాసులతోపాటు వాహనదారులూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్ పంపులో విధులు నిర్వహించలేక పోతున్నామని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్బీనగర్ జడ్సీ ప్రత్యేక చొరవ తీసుకుని మీర్‌పేట పరిధిలోకి వచ్చే 50 మీటర్ల రోడ్డును చంపాపేట డివిజన్ పరిధిలోకి తీసుకురావాలని కోరుతున్నారు. అదేవిధంగా బైరామల్‌గూడ నుంచి సరూర్‌నగర్ పోస్టాఫీస్ వైపు రాకపోకలు సాగించే లింగోజిగూడ రోడ్డులోనూ చెత్తతోపాటు మాంసం వ్యర్థాలను పారబోస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది నిత్యం ఓ టిప్పర్ నిండా వ్యర్థాలను తరలిస్తున్నా పరిస్థితిలో మార్పు లేదు.

జడ్సీ దృష్టికి తీసుకెళ్తాం: కార్పొరేటర్

ఈ విషయంపై చంపాపేట కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డిని వివరణ కోరగా గాయత్రీనగర్ నుంచి కొంతభాగం బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని వస్తుంది. ఈ నేపథ్యంలో పలు కాలనీల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి సైతం చెత్తతో పాటు వ్యర్థాలను తీసుకొచ్చి పారబోస్తున్నారు. గతంలోనూ రోడ్డు నిర్మాణం విషయంలోనూ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఉన్నతాధికారులతో చర్చించి నిర్మాణం చేయించాం. మరోసారి ఎల్బీనగర్ జడ్సీతో మాట్లాడి చెత్తవేకుండా నివారణ చర్యలు చేపట్టే విధంగా చూస్తాం.



ఎల్.బి.నగర్

•ఎల్.బి.నగర్ • మలక్‌పేట

రూ.కోట్ల విలువైన జలమండలి భూమిపై అక్రమార్కుడి కన్ను

ఈనాడు, హైదరాబాద్: నగరంలో రూ.కోట్ల విలువైన భూమిని ఓ వ్యక్తి ఆక్రమించే ప్రయత్నం చేయడంతో శుక్రవారం జలమండలి అధికారులు, పోలీసులు అడ్డుకున్నారు. జలమండలి ఓఅండ్‌ఎం డివిజన్ నంబర్ 7లోని మహేంద్రహిల్స్ పరిధి సర్వే నం. 844/1లో బోర్డుకు అత్యంత విలువైన 8,072 చదరపు మీటర్ల భూమి ఉంది. తాజాగా ఈ స్థలాన్ని కాపాడుకునే ఉద్దేశంతో జలమండలి అధికారులు ఫెన్సింగ్‌కు సిద్ధమయ్యారు. స్థానిక వ్యక్తి అక్కడకు చేరుకొని ఆ భూమి తనదని, కంచె ఎలా కడతారని సిబ్బందితో గొడవకు దిగాడు. అప్రమత్తమైన జలమండలి విజిలెన్సు బృందంతోపాటు మేనేజర్ ఇతర అధికారులు స్థలం వద్దకు వెళ్లి ఆరా తీశారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం స్థలానికి వచ్చిన పోలీసులు పరిశీలించి మారేడుపల్లి ఎమ్మార్వోతో మాట్లాడారు. ఆయన స్థలం వద్దకు వచ్చి రికార్డులను సరిచూసి స్థలం జలమండలిదిగా తేల్చారు. దీంతో ఆ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

బాబోయ్.. ఇదేం మురుగు?

బండ్లగూడ, న్యూస్‌టుడే: నాగోల్ డివిజన్ ఫత్తుల్లాగూడలో సుదీర్ఘకాలంగా నెలకొన్న బహిరంగ మురుగు పారుదల సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. చాలాకాలంగా మీదుస్తున్నా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు కనీసంగా దృష్టి సారించడం లేదు. 2013లో ఫత్తుల్లాగూడ ఖాస్తం స్కూల్ వరకు పైపులైను ద్వారా మురుగును తీసుక వచ్చి అక్కడి నుంచి బహిరంగంగానే పారేలా వదిలేశారు. ఫత్తుల్లాగూడ చెరువు నిండి వరద అలుగు పారే దారిలోనే మురుగు పారుతోంది. ప్రభుత్వ అసైన్డ్ భూమి, అటవీశాఖ భూమి మీదుగా ఖాళీగా ఉన్న ప్రైవేటు భూముల మీదుగా డీఆర్‌డీఓ కేంద్రం పక్క నుంచి కొత్త రోడ్డు కింద నుంచి హరిణ వనస్థలి అటవీ ప్రాంతంలోకి పారుతున్నాయి. అటు ప్రజలకు, పర్యావరణానికి, జంతువులకు హాని చేస్తున్నా పదేళ్లకుపైగా సరిష్కారానికి నోచుకోవడం లేదు.



ఫత్తుల్లాగూడ నుంచి అసైన్డ్ భూముల మీదుగా పారుతున్న మురుగు

ఇదీ అసలు కథ..

శ్రీఇంద్రప్రస్థ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి 2012లో భూగర్భ ట్రంకులైను నిర్మాణం చేపట్టారు. దీన్ని ఇంద్రప్రస్థకాలనీ నుంచి ధనలక్ష్మీనగర్, మధురానగర్, రాఘవేంద్రనగర్, వసంత్ విహార్, ఫత్తుల్లాగూడ గ్రామం మీదుగా చెరువు వరకు పైపులైను నిర్మాణం చేపట్టారు. అప్పట్లో జీహెచ్‌ఎంసీ అధికారులు మురుగును చెరువులో కలిపేందుకు ప్రణాళిక రూపొందించారు. స్థానికులు అడ్డుకోవడంతో చెరువు కట్ట కింద దిగువకు పారేలా వదిలేశారు. దీంతో అనాటి నుంచి మురుగు బహిరంగంగానే పారుతోంది. అప్పట్లో నివాసాల సంఖ్య తక్కువగా ఉండేది. కాలక్రమేణా శ్రీఇంద్రప్రస్థ చుట్టూ పక్కల కాలనీలతో పాటు శివారులో పెద్దంబర్‌పేట నగర పంచాయతీకి చెందిన గెటెడ్ కమ్యూనిటీలు, హాస్టళ్లు, అపార్టుమెంట్లు, ఫత్తుల్లాగూడ సర్వే నంబర్-58 బస్తీతోపాటు ఇతర వాణిజ్య భవనాల మురుగు సైతం ఇంద్రప్రస్థకాలనీ ట్రంకులైనుకే కలిపేస్తూ వస్తున్నారు. కానీ బహిరంగంగా వదిలేసిన చోట నుంచి దిగువన, పక్కన ఉన్న కాలనీవాసులు దుర్గంధం, దోమలతో అనారోగ్యంపాలవుతున్నారు.

పట్టించుకోవడం లేదు..

నాగోల్ డివిజన్‌లో అత్యంత ప్రాధాన్యమైన ఈ సమస్యను అధికార యంత్రాంగం గుర్తించడం లేదు. మూడు పర్యాయాలు అసెంబ్లీ, రెండుసార్లు జీహెచ్‌ఎంసీ ఎన్నికలు జరిగినా ఏ ఒక్క పార్టీ అభ్యర్థులూ ఈ సమస్య పరిష్కరిస్తామని కనీస హామీ కూడా ఇవ్వలేదు. 2020 అక్టోబరులో వచ్చిన వరదలకు, మురుగు తోడై దిగువన డీఆర్‌డీఓ కేంద్రం పక్కన ఉన్న వర్షాల ప్రహరీని బద్దలు కొట్టి నీరు, మురుగు అందులోకి పారాయి. అప్పుడు మాత్రం అక్కడ జీహెచ్‌ఎంసీ విల్లాల గోడ పక్క నుంచి కాలువను, కొత్తరోడ్డు వరకు నిర్మించింది. మిగతా దారిలో పారుతున్న మురుగు గురించి ఎలాంటి ప్రతిపాదనలు చేయలేదు. తాజాగా బదిలీపై వచ్చిన ఇంజనీరింగ్ అధికారులు దీనిపై ఎలాంటి అవగాహన లేదు. ఈ మురుగు అటవీ ప్రాంతంలోకి ప్రవేశించి అక్కడే కిష్టపన్పోంది. ఉధృతి ఎక్కువగా ఉంటే అక్కడి నుంచి సమీపంలోని మూసీలోకి పారుతున్నాయి. ఇన్నేళ్ల నిబంధనలు ఉల్లఘించే మురుగును అటవిలోకి వదలడంపై అటవీ అధికారులు అభ్యంతరం తెలిపారు. అయినా స్పందన లేదు. పైగా మూసీ వద్ద ఉన్న సీవరేజీ ప్లాంటును దాటిన తరువాత మురుగు మూసీలోకి పారుతున్నాయి. రూ.కోట్లు ఖర్చు పెట్టి మూసీ నీటి శుద్ధికి ప్లాంటు నిర్మిస్తే మురుగు మాత్రం ప్లాంటును దాటి మూసీలో కలుస్తుంది. అధికారులు శ్రద్ధ వహించి ప్రత్యేక ట్రంకు లైను ఫత్తుల్లాగూడ నుంచి సీవరేజీప్లాంటు వరకు నిర్మించాలి. శివారులో కొత్తగా అనేక ప్రాజెక్టు నిర్మాణంలో ఉన్నాయి. ట్రంకులైను నిర్మాణం తరువాతే కొత్త డ్రైనేజీ కనెక్షన్లను అనుమతించాలి. అన్నిరకాల పన్నులు కడుతున్నా తమకు మురుగు దుర్గతి ఏంటంటూ సమీప ప్రాంతాల వారు ఆవేదన చెందుతున్నారు. మురుగు ట్రంకులైను పెద్ద ప్రాజెక్టని ప్రతిపాదనలు పెట్టించి మేయర్‌తో మాట్లాడి త్వరలో సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తానని కార్పొరేటర్ చింతల అరుణాయాదవ్ అన్నారు.

ఆర్థరైటిస్ పంజా



ఈ లక్షణాలు ఉంటే..

- ఆరు వారాలకంటే ఎక్కువ కాలంపాటు నిరంతర కీళ్ల నొప్పులు, వాపు.
- దీర్ఘకాలిక జ్వరం.
- ఎండ తగిలితే చర్మం మీద దద్దుర్లు రావడం.
- కీళ్ల నొప్పులు, నోటి పూత పదేపదే వేధించడం.
- బాగా బరువు తగ్గిపోవడం, ఆకలి లేకపోవడం.
- కళ్లు పొడిబారిపోవడం, నోరు, చర్మం పొడిగా మారడం.
- ఉదయం పూట 45 నిమిషాలుకంటే ఎక్కువ సేపు తీవ్రమైన వెన్ను లేదా మెడనొప్పి.
- కీళ్ల నొప్పులతోపాటు రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడం.
- తీవ్రమైన కండరాల బలహీనత, నొప్పులు.
- చిన్న పిల్లల్లో కీళ్ల నొప్పులు వేధించడం.

నేడు ప్రపంచ ఆర్థరైటిస్ నివారణ దినం

- పిల్లల నుంచి పెద్దల వరకు బాధితులే
- ముందే గుర్తించి చికిత్స చేయించుకుంటే మేలు

తీవ్రమైన ఆర్థరైటిస్ వ్యాధి పంజా విసురుతోంది. వయసుతో సంబంధం లేకుండా పిల్లలు, పెద్దల్లో ఈ సమస్య కనిపిస్తోందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముందే గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా ఉపశమనం పొందవచ్చునని సూచిస్తున్నారు. నగరంలో ఆర్థరైటిస్ బాధితుల సంఖ్య పెరుగుతోందని వైద్యులు పేర్కొంటున్నారు. ఈ నెల 12న ప్రపంచ ఆర్థరైటిస్ నివారణ దినం సందర్భంగా ప్రత్యేక కథనం..

ఆర్థరైటీస్‌ను పలు రకాలుగా విభజించారు. వృద్ధుల్లో ఎక్కువగా ఆస్టియో ఆర్థరైటిస్ సమస్య కనిపిస్తే.. మహిళలు, యువతుల్లో లూపస్‌గా అర్థరైటీస్ వేధిస్తుంది. దీనివల్ల ముఖంపై సీతాకోక చిలుక ఆకారంలో ఎర్రటి మచ్చలు ఏర్పడతాయి. ఇంకొందరు గౌట్‌తో బాధపడుతున్నారు. దీనివల్ల చేతులు, కాళ్ల వేళ్లు భాగాల్లో వాపు, నొప్పితో తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. ఆస్టియో ఆర్థరైటిస్ కారణంగా ఎముకలు పెలుసుబారి తీవ్రమైన కీళ్ల నొప్పులు వేధిస్తాయి. ఇదో ఆటో ఇమ్యూన్ సమస్య. మనలోని వ్యాధి నిరోధక శక్తి తిరిగి శరీరంపై దాడి చేసినప్పుడు ఈ సమస్యకు కారణమవుతుంది. పిల్లల్లో సైతం జువైనల్ ఆర్థరైటిస్‌కు దారి తీస్తుంది. వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవడం ద్వారా దీర్ఘకాలిక ఇబ్బందులు లేకుండా బయట పడవచ్చు. ఆర్థరైటిస్ నుంచి బయట పడాలంటే వీలైనంత త్వరగా వ్యాధిని నిర్ధారించాలి.

ఈనాడు, హైదరాబాద్

అందుబాటులోకి ఆధునిక చికిత్సా విధానాలు..



ఆర్థరైటిస్‌కు ప్రస్తుతం ఆధునిక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. సంప్రదాయ గోలీలు నుంచి అధునాతన బయోలాజికల్ ఇంజక్షన్లు, కార్టిసెల్ థెరపీ కూడా ఉంది. ఆర్థరైటిస్ చికిత్సల్లో స్టెరాయిడ్ల వాడకంపై ఆందోళనలు అవసరం లేదు. వైద్యుల పర్యవేక్షణలో కొద్ది మోతాదులో స్వల్ప కాలానికి స్టెరాయిడ్లు ఉపయోగించవచ్చు. లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే రుమటాలజిస్టులను సంప్రదించాలి. పరీక్షల ద్వారా ఏ రకమైన ఆర్థరైటిస్ ఉందో నిర్ధారణ అవుతుంది.

– డాక్టర్ వి.శరత్‌చంద్రమౌళి, రుమటాలజీ, క్లినికల్ ఇమ్యునాలజీ విభాగాధిపతి, కిమ్స్

మొగులయ్య స్థలంలో ప్రహరీ ధ్వంసం.. కేసు నమోదు



వివరాలు తెలుసుకుంటున్న సీఐ నాగరాజు గౌడ్

హయత్‌నగర్ న్యూస్‌టుడే: ప్రముఖ కిన్నెర వాయిద్యకారుడు మొగులయ్య స్థలంలో నిర్మించిన ప్రహరీని గుర్తుతెలియని వ్యక్తులు గురువారం రాత్రి కూల్చేశారు. బాగ్ హయత్‌నగర్‌లోని కుంట్లూర్ రోడ్డులోని ప్రభుత్వ భూమి సర్వేనంబర్ 159 పన్నెండు మెట్ల కిన్నెర మొగులయ్యకు 600 గజాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఇటీవలే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా స్థల పత్రాలను మొగులయ్య అందుకున్నారు. ఆ స్థలం చుట్టూ మొగులయ్య కంపౌండ్ వాల్ నిర్మించుకున్నారు. గురువారం రాత్రి గుర్తుతెలియని దుండగులు దాన్ని ధ్వంసం చేయడంతో ఆయన ఠాణాలో ఫిర్యాదు చేయగా సీఐ నాగరాజు గౌడ్ వెళ్లి పరిశీలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

బంగారు గొలుసు దొంగతనం కేసులో నిందితుడి అరెస్టు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: మాడ్గుల పోలీస్‌స్టేషన్ పరిధిలో వృద్ధ మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు దొంగతనం చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు వివరాలను ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఈ నెల 7న మాడ్గుల పోలీస్‌స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లికి చెందిన జెల్లి లింగమ్మ (70) ఇర్విన్‌కు వెళ్లే రోడ్డులో ఎర్రమట్టి కోసం వెళుతోంది. నల్గొండ జిల్లా డిండి మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన సత్తయ్య(32) బొలెరో వాహనంలో కోళ్లు తీసుకువెళుతున్న సమయంలో లింగమ్మ మెడలో నుంచి తులం బంగారు గొలుసు దొంగిలించాడు. మాడ్గుల సీఐ జగదీష్, ఎస్ఐ నాగరాజు కానిస్టేబుళ్లు రాజశేఖర్‌రెడ్డి, సహదేవ్, రాజు, వినోద్ సీసీ కెమెరాల ద్వారా గుర్తించి నిందితుడిని పట్టుకున్నారు. తులం బంగారంతో పాటు సత్తయ్యకు చెందిన బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకుని శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. నిందితుడు సత్తయ్య బీటెక్ చదివి ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో అంగీకరించినట్లు చెప్పారు.

జాతీయ రహదారిలో అండర్‌పాస్ నిర్మించండి



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న నీలకంఠ విద్యాపీఠ్ ప్రతినిధులు, నాయకులు

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారం పరిధి శివాజీ చౌక్ వద్ద జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 65)లో అండర్ పాస్ నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు అవస్థలు ఎదురవకుండా చూడాలని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డికి విన్నవించినట్లు స్థానికులు తెలిపారు. నగరంలోని నాంపల్లి ప్రాంతంలోని భాజపా కార్యాలయంలో శుక్రవారం వివిధ గ్రామాల నాయకులు, నీలకంఠ విద్యాపీఠ్ ప్రతినిధులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి అండర్‌పాస్ ఆవశ్యకతను ఆయనకు వివరించి వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు. బాటసింగారం, జాఫర్‌గూడ, సింగరేణి కాలనీ, మౌంట్ ఓపెరా, మజీద్‌పూర్, గుంతపల్లి, నెర్రపల్లి, రాయపోల్, పోల్కంపల్లి తదితర గ్రామాలకు రాకపోకలు సాగించే వారితో పాటు ఈ ప్రాంతంలోని విద్యాసంస్థలకు వచ్చే విద్యార్థులు బాటసింగారం శివాజీ చౌక్ మీదుగా రాకపోకలు సాగిస్తుంటారని వివరించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఇక్కడ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణంతో ఆయా గ్రామాలు, విద్యా సంస్థలకు రాకపోకలు సాగించే వారు ఇబ్బందిపడే అవకాశం ఉందని, అక్కడ అండర్ పాస్ నిర్మించి సజావుగా వాహనాలు తిరిగేందుకు వీలు కల్పించాలని కోరారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో మజీద్‌పూర్ మాజీ సర్పంచి సుధాకర్‌రెడ్డి, బాటసింగారం ఎంపీటీసీ సభ్యుడు విష్ణుగౌడ్, మాజీ సర్పంచి లతాశ్రీ, నాయకులు గౌరీశంకర్ చారి, వెంకట్‌రెడ్డి, నీలకంఠ విద్యాపీఠ్ ప్రతినిధులు ఉన్నారు.

ట్రాక్టర్ ట్రాలీని ఢీకొట్టిన వ్యాన్ డ్రైవర్ బయోటెక్ ఉద్యోగిని దుర్మరణం

శామీర్‌పేట, న్యూస్‌టుడే: ఐదు నిమిషాల్లో బయోటెక్ సంస్థలోకి వెళ్లే సమయంలోనే వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపాడు. ముందు వెళ్తున్న ట్రాక్టర్ ట్రాలీని వెనక నుంచి అతివేగంగా ఢీకొట్టడంతో ఉద్యోగి దుర్మరణం చెందారు. రాజీవ్ రహదారిపై శుక్రవారం ఈ ప్రమాదం జరిగింది. ఇన్‌స్పెక్టర్ యాదయ్యగౌడ్ కథనం ప్రకారం.. గ్రేటర్ హైదరాబాద్, బేగంపేట ప్రాంతానికి చెందిన ఏవిలిన్(31) మరో 8 మంది ఉద్యోగులతో వింగర్ వ్యాన్‌లో హైదరాబాద్ నుంచి తుర్కపల్లి వెళ్తున్నారు. రాజీవ్ రహదారి దిగి జీనోంవ్యాలీ రోడ్డులోకి వెళ్లే సమయంలోనే వింగర్ వాహనం డ్రైవర్ అతి వేగంగా అజాగ్రతగా నడిపి మజీద్‌పూర్-మురహరిపల్లి గ్రామాల మధ్య ట్రాక్టర్ ట్రాలీని వెనక నుంచి ఢీకొట్టారు. డ్రైవర్‌కు ఎడమ వైపు ముందు సీటులో కూర్చున్న ఏవిలిన్ తలకు తీవ్ర గాయాలై సంఘటన స్థలంలోనే దుర్మరణం చెందారు. బయోటెక్ కంపెనీ ఉద్యోగులు భవానీ, జ్యోత్స్నలకు స్వల్ప గాయాలయ్యాయి.



ఎవిలిన్

దసరా వేళ బందీ అవుతున్న రాష్ట్రపక్షి



ఈనాడు, హైదరాబాద్ : స్వేచ్ఛగా తిరగాల్సిన రాష్ట్రపక్షి పాలపిట్ట పంజరాల్లో బందీ అవుతోంది. విజయదశమి రోజున దీనిని చూస్తే మంచి జరుగుతుందని, విజయాలు వరిస్తాయన్న నమ్మకాన్ని కొందరు సొమ్ము చేసుకుంటుండడంతో వాటి సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. రాజధాని పరిధిలోని మూడు జిల్లాల్లో సంచరిస్తున్న అతి ప్రాధాన్యమున్న 104 పక్షి జాతుల్లో పాలపిట్ట ఒకటి. ఈ జిల్లాల పరిధిలో గత ఏడాది 400 పాలపిట్టలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 300లకు పడిపోయినట్లు బర్డింగ్ పల్స్ సంస్థ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాలపిట్ట పక్షుల సంఖ్య తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తోందని స్టేట్ ఆఫ్ ఇండియా బర్డ్స్ నివేదిక వెల్లడించింది. ప్రస్తుతం ఇది ఐయూసీఎన్ రెడ్ లిస్టులో ఉందని, ఈ పక్షి జాతిని కాపాడుకోకపోతే ఈ సంఖ్య మరింతగా తగ్గే అవకాశం ఉందని పేర్కొంది. విజయదశమి రోజున రావణదహనం, జమ్మి బంగారం ఇచ్చిపుచ్చుకునే ప్రదేశాలు, 'అలయ్ బలయ్' ఇచ్చుకునే చోట పంజరాల్లో ప్రదర్శిస్తూ కొందరు జేబులు నింపుకొంటున్నారు. స్వేచ్ఛగా తిరగాల్సిన వీటిని పంజరాల్లో బంధించడంతో సరిగా ఆహారం, నీరు తీసుకోక డీహైడ్రేషన్‌తో చనిపోతున్నాయి.

బంధిస్తే జరిమానా, జైలుశిక్ష..

పాలపిట్టలు వన్యప్రాణుల విభాగంలోని అటవీ చట్టం పరిధిలోకి వస్తాయి. వీటిని బంధించడం శిక్షార్హమైన నేరం. పాలపిట్టను బంధించినా, హింసించినా నాన్‌బెయిలబుల్ కేసు నమోదు చేస్తారు. మూడేళ్ల వరకు జైలు శిక్ష రూ.25 వేల జరిమానా విధించే అవకాశం ఉంది.

బ్యాటరీకి ఛార్జి పెడుతుంటే మంటలు

అల్వాల్, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనానికి ఛార్జింగ్ పెట్టిన క్రమంలో మంటలు వెలువడి.. దాంతో పాటు పక్కనున్న ఐదు వాహనాలు దగ్ధమయ్యాయి. అల్వాల్ పోలీసుల కథనం ప్రకారం హస్మత్‌పేటలోని అంజయ్యనగర్‌లో నివసించే దిలీప్ కుమార్ శుక్రవారం రాత్రి తన విద్యుత్ ద్విచక్ర వాహనానికి భవనం పార్కింగ్ స్థలంలో ఛార్జింగ్ పెట్టాడు. తెల్లవారుజామున ఈ వాహనం నుంచి మంటలు వ్యాపించి అక్కడే ఉన్న ఐదు ద్విచక్రవాహనాలు, రెండు సైకిళ్లకు మంటలు వ్యాపించాయి స్థానికులు మంటలు ఆర్పేసరికే ఆయా వాహనాలు దగ్ధమయ్యాం

'గోసంరక్షణ'పై సినిమా తీయాలి

కాచిగూడ, న్యూస్‌టుడే: దేశ వ్యాప్తంగా గోవధ నిషేధంతో పాటు గోసంరక్షణను అమలుచేయాలని కోరుతూ సినిమా తీయాలని నిర్మాత అభిషేక్ అగర్వాల్(కాశ్మీర్ ఫైల్స్ ఫేమ్)కు తెలంగాణ గోసంరక్షణ సంస్థలు విజ్ఞప్తి చేశాయి. గోవధ జరగకుండా అన్ని రాష్ట్రాల్లోనూ ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరాయి. కార్తికేయ-2 సినిమా నిర్మాతగా అత్యుత్తమ తెలుగు చలనచిత్రం కేటగిరీలో జాతీయ పురస్కారాన్ని అందుకున్న ఆయన్ను శుక్రవారం కాచిగూడకు చెందిన తెలంగాణ లౌఫర్‌కౌ ఫౌండేషన్ ఛైర్మన్ జస్మత్‌పటేల్, ప్రాణిమిత్ర రమేష్ జాగిర్దార్ మెమోరియల్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి రితీష్ జాగిర్దార్, అఖిల భారత హిందూ మహాసభ జాతీయ కార్యదర్శి స్వామి కమలేష్ మహారాజ్, శశికళ, సూర్యప్రకాష్ తదితరులు సన్మానించి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.

శిల్పారామంలో నేడు ప్రత్యేక కార్యక్రమాలు



నృత్య ప్రదర్శన చేస్తున్న కళాకారులు

ఉప్పల్, న్యూస్‌టుడే: దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్‌లోని శిల్పారామంలో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి. సాయంత్రం జమ్మిపూజతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. శుక్రవారం శిల్పారామంలో నాట్య గురువు ప్రతిభారాజ్‌గౌడ్ శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి, జానపద నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి.


జియాగూడ తుల్జాభవాని

రావణ దహనం నేడు

జియాగూడ, న్యూస్‌టుడే: విజయదశమిని పురస్కరించుకొని శనివారం రాత్రి 7గంటల నుంచి పురానాపూల్ మూసీ ఒడ్డున రావణ దహన వేడుకలు నిర్వహించనున్నట్లు సీమోల్లంఘన్ సమితి ప్రతినిధులు, సంఘసేవకుడు రాజేంద్రప్రసాద్‌జైస్వాల్ తెలిపారు. జియాగూడ కేశవస్వామినగర్ మూసీ ఒడ్డున ధార్మిక ఉత్సవ సమితి ఆధ్వర్యంలోనూ నిర్వహించనున్నటు ఛైర్మన్ ఎమ్.కాంతిలాల్, అధ్యక్షుడు శివకుమార్‌యాదవ్, ప్రధానకార్యదర్శి లక్ష్మీనారాయణలు తెలిపారు.

కార్వాన్: శనివారం రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కార్వాన్ కాచి సంఘం అధ్యక్షుడు పురుషోత్తంసింగ్ తెలిపారు. రాంసింగ్‌పుర మైదానంలో చేస్తున్న ఏర్పాట్లను శుక్రవారం రాత్రి ఆయన పరిశీలించారు.

చార్మినార్

• చార్మినార్ • కార్వాన్ • నాంపల్లి • గోషామహల్ • చాంద్రాయణగుట్ట • యాకుత్‌పుర • బహదూర్‌పుర

‘ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఎందుకు స్పందించలేదు?’

ఖైరతాబాద్: మంత్రి కొండా సురేఖ తప్పు చేశారంటున్న సినీ పెద్దలు, కొందరు రాజకీయ నాయకులు ఫోన్ ట్యాపింగ్ వెలుగు చూసినప్పుడు ఎందుకు స్పందించలేదని మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఆధారంగానే మంత్రి మాట్లాడారు తప్ప వ్యక్తిగతంగా ఎవ్వరిని ఇబ్బంది పెట్టాలనే ఆలోచన కాదన్నారు. సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. బలహీన వర్గాలకు చెందిన మహిళా మంత్రులు కొండా సురేఖ, సీతక్కలపై తరచూ అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం చేసిన అవినీతి, ఫోన్ ట్యాపింగ్‌పై కేంద్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదన్నారు. కేసీఆర్ బాధితుల్లో తానూ ఉన్నానని, తెలంగాణ ఉద్యమ సమయంలో నగరంలో తనకున్న ప్లాట్లు విక్రయించేలా చేశారని, అలాగైతేనే టికెట్ ఇస్తానని, మొత్తం స్థలాలను స్వాహా చేయించారని ఆరోపించారు. ఆయన కుటుంబం భూకబ్జాలు, నయీమ్, గోల్డ్ ప్రసాద్‌ల నుంచి కాజేసిన మొత్తం బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

మెహిదీపట్నం: (శుక్రవారం నాటివి, కిలో రూ.లో) టమాటా 43, వంకాయ 35, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, కాకరకాయ 32, బీరకాయ 38, క్యాబేజీ 23, బీన్స్ 115, క్యారెట్ 33, దొండ 28, చిక్కుడుకాయ 55, గోకరకాయ 35, బీట్‌రూట్ 23, క్యాప్సికం 70, ఆలుగడ్డ 37, కీర 21, దోసకాయ 23, సొరకాయ 15, పొట్లకాయ 18, ఉల్లిగడ్డ 45, చామగడ్డ 35.

దసరా సమ్మేళనం 15న

చాంద్రాయణగుట్ట: పాతనగర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం దసరా సమ్మేళనం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు శ్రీరాములు, సమ్మేళనం కన్వీనర్ డి.ప్రభాకర్ తెలిపారు. గౌలిపుర హనుమాన్‌నగర్ పేట్లలోని ఎస్.కె.బి.బాంక్వెట్ హాల్‌లో కార్యక్రమం ఉంటుందన్నారు.

ఐఎస్ సదన్ ఇన్‌స్పెక్టర్‌గా నాగరాజు



ఐఎస్ సదన్: ఐఎస్ సదన్ ఇన్‌స్పెక్టర్‌గా నాగరాజు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఇన్‌స్పెక్టర్ మగ్గంటి వెంకటరమయ్య బదిలీపై వెళ్లారు.

వైభవంగా లక్ష్మీనారాయణ స్వామి కల్యాణం

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: గౌలిపురలోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కల్యాణం వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అంతకుముందు ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ చైర్మన్, ధర్మకర్త ఎం.వి.శేషాద్రి అయ్యంగార్, ప్రధాన పురోహితుడు సుందర్ అయ్యంగార్ పాల్గొన్నారు.

చిక్కడపల్లి ఏసీపీ, పోలీసులపై ఫిర్యాదు

నారాయణగూడ, న్యూస్‌టుడే: గోల్కొండ చౌరస్తాలోని ‘హెర్బల్ చర్చి సొసైటీ లీగల్ అడ్వైజర్ బ్రదర్ రాగి వీరనారి కుమారుడు, భార్యను తీవ్రంగా మానసికంగా వేధింపులకు గురి చేస్తున్న చిక్కడపల్లి ఏసీపీ, పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ భారత క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక చైర్మన్, ‘హెర్బల్ సొసైటీ సహవ్యవస్థాపకుడు బిషప్ బాస్కర్ మానవ హక్కుల కమిషన్ (ఎస్‌హెచ్‌ఆర్‌సీ)లో ఫిర్యాదు దాఖలు చేశారు.

దసరా వేడుకలకు ముస్తాబు


చార్మినార్ నుంచి భాగ్యలక్ష్మీ మాత పల్లకీ ఊరేగింపు


వెలుగుల్లో సుల్తాన్‌షాహీ జగదాంబ గుడి

గౌలిపుర, న్యూస్‌టుడే: దసరా వేడుకలకు పాతనగరం ముస్తాబైంది. ఈ నెల 3న ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం విజయదశమితో ముగియనున్నాయి. పండగ సందర్భంగా ఆలయాలను రంగురంగుల విద్యుద్దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించి, ఉత్సవాలకు ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాల్లో బతుకమ్మ పోటీలు, దాండియా నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

వివిధ ఆలయాల్లో.. గౌలిపుర రామచంద్ర ఆలయం, పూల్‌బాగ్ వేంకటేశ్వరస్వామి గుడి, రక్షపురం ఉమామహేశ్వర దేవాలయం, లలితాబాగ్ లలితాంబ దేవాలయం, ఉప్పుగూడ నర్సింహస్వామి ఆలయం, కందికల్ చిత్రగుప్త దేవాలయం, ఛత్రినాక లక్ష్మణేశ్వర స్వామి మందిరం, నాగులచింత ఆర్యమైదాన్, మీరాలంమండీ, గౌలిపుర కన్యకా పరమేశ్వరి ట్రస్టు భవన్ తదితర ప్రాంతాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. శమీపూజ, రావణ దహనం తదితర కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు.

గుమ్మడి కాయలు.. నాటుకోళ్ల విక్రయం

శివారు గ్రామాల నుంచి రైతులు పూలు, మామిడి ఆకులు తీసుకొచ్చి విక్రయించారు. పండగ సరకులు కొనుగోలు చేయడానికి జనం పెద్ద సంఖ్యలో తరలి రావడంతో లాల్‌దర్వాజా మోడ్, గౌలిపుర, లాల్‌దర్వాజా, జంగమ్మెట్, ఉప్పుగూడ, ఛత్రినాక తదితర ప్రాంతాల్లోని మార్కెట్లు రద్దీగా కనిపించాయి. గుమ్మడి కాయలు, నాటు కోళ్ల విక్రయాలు జోరుగా సాగాయి.

నేడు భారీ శోభాయాత్ర

నిజాం ప్రధాని కిషన్‌ప్రసాద్ పూర్వీకులు సుమారు 140 ఏళ్ల క్రితం సుల్తాన్‌షాహీలో నిర్మించిన జగదాంబ ఆలయంలో ఏటా దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిత్యం అన్నదానం, శతచండీహోమం, పంచహారతి, రంగోలి, బతుకమ్మ, దాండియా ఆటల పోటీలు నిర్వహించడం ఆనవాయితీ. దసరా రోజు ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఆలయం నుంచి గౌలిపుర రామచంద్ర దేవాలయం వరకు అమ్మవారి రథం భారీ ఊరేగింపు, శోభాయాత్ర నిర్వహించనున్నారు. బతుకమ్మలు, సీతారామ లక్ష్మణ, ఆంజనేయ వేషధారణలతో శోభాయాత్ర కొనసాగనుంది. రామచంద్ర దేవాలయం వద్ద బతుకమ్మ ఆటపాటల అనంతరం రాముని వేషధారి బాణంతో రావణ దహనం చేయడంతో ఉత్సవాలు ముగుస్తాయి. ఆలయకమిటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి గౌలిపుర రామచంద్ర దేవాలయం, బతుకమ్మ బావి వరకు సీతారామ లక్ష్మణులు, హనుమంతుడు వేషధారణల మధ్య అమ్మవారి రథం భారీ శోభాయాత్ర ఉంటుందని ఆలయ కమిటీ ఛైర్మన్ రాకేశ్ తివారి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

చాంద్రాయణగుట్ట-8008573324, కార్వాన్-8008573341, నాంపల్లి-8008573338, గోషామహల్-8008573334, యాకుత్‌పుర-8008573307, చార్మినార్-9100581018

– న్యూస్‌టుడే, అబిడ్స్, కార్వాన్, కేశవగిరి

? మాలకుంట రోడ్డులో చెత్త, వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. దుర్గంధంతో ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి. దోమలు వృద్ధి చెందుతున్నాయి. – శేఖర్, మాలకుంట

✓ చెత్త వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. – డా.వెంకటరమణ, ఏఎంహెచ్‌వో

? కార్వాన్ గణేశ్‌మహల్‌లోని హిందూ శ్మశానవాటిక వెళ్లే దారిలో ప్రధాన గేటు ఎదుట గుంతలు పడి రోడ్డు దెబ్బతింది. అంత్యక్రియల వేళ ఇబ్బందులు పడుతున్నాం. – సీమల అశోక్, అల్లసమాజ్, కార్వాన్

✓ రోడ్డుకు మరమ్మతులు చేయిస్తాం. – జె.శ్రీకాంత్‌రెడ్డి, ఏఈ, కార్వాన్

? చాంద్రాయణగుట్ట దారుస్సలాం బస్తీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. నిత్యం మ్యాన్‌హోళ్లు పొంగిపొర్లుతున్నాయి. – హమీద్, చాంద్రాయణగుట్ట

✓ వెంటనే పూడిక తీయిస్తాం. కొత్త పైపులైను ఏర్పాటు చేస్తాం. – డేవిడ్, ఏఈ, జీహెచ్‌ఎంసీ


చార్మినార్ ఠాణాలో ఆయుధాలకు పూజ చేసిన ఇన్‌స్పెక్టర్ కమతం చంద్రశేఖర్, ఎస్సైలు


కార్వాన్ హనుమాన్ స్ట్రీట్‌లో బతుకమ్మ వేడుకల్లో దుర్గారాణి, స్వాతి తదితరులు


లాల్‌దర్వాజా మహంకాళి ఆలయం ఎదుట..


ఆర్‌ఎస్‌ఎస్ మైదానంలో బతుకమ్మల నిమజ్జనం

ఆడి పాడి.. సందడి చేసి

పాతనగరంలో బతుకమ్మ వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. అతివలు ఆడిపాడి సందడి చేశారు. అనంతరం నిమజ్జనం చేశారు. – న్యూస్‌టుడే, బృందం

వైభవంగా మహాకుంభాభిషేక మహోత్సవం

కేశవగిరి, న్యూస్‌టుడే: చాంద్రాయణగుట్టపై కొలువుదీరిన చారిత్రక భ్రమరాంబదేవి సమేత చెన్నమల్లికార్జున స్వామి దేవస్థానంలో మహాకుంభాభిషేక మహోత్సవం వైభవంగా జరుగుతోంది. శాస్త్రోక్తంగా చండీ హోమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం స్వామి, అమ్మవార్లను ఆర్డీవో చంద్రకళ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు కోటి హరీష్‌కుమార్, పావని దంపతులు ఆర్డీవోను సత్కరించి చీర బహూకరించారు. ఆలయంలో చెన్నమల్లికార్జునస్వామి చెంత బ్రహ్మసూత్ర శివలింగం, నూతనంగా నిర్మించిన మండపంలో దక్షిణామూర్తి, కాళభైరవ నూతన విగ్రహాల ప్రతిష్ఠాపన శనివారం ఉదయం చేపడతామని అర్చకుడు తెలిపారు. చండీహోమం మహాపూర్ణాహుతి అనంతరం 1008 కలశాల పవిత్ర జలంతో మహా కుంభాభిషేకం చేపడతామన్నారు.


ఆర్డీవోకు సన్మానం చేస్తున్న అర్చకుడు


సిద్ధమైన 1008 కలశాలు

ఆయుధాల పూజ

పాతనగరంలోని ప్రభుత్వ కార్యాలయంలో వాహనాల, ఆయుధాల పూజ శుక్రవారం అధికారులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. – న్యూస్‌టుడే, బృందం


చార్మినార్ విద్యుత్తు శాఖ కార్యాలయంలో.. ఏడీఈలు అఫ్జల్‌బాబా, మధుసూదన్‌రెడ్డి

తపాలా పథకాలపై అవగాహన



చార్మినార్ వద్ద తపాలా ఉద్యోగుల ప్రదర్శన

చార్మినార్, న్యూస్‌టుడే: జాతీయ తపాలా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం చార్మినార్ వద్ద సౌత్ ఈస్ట్ డివిజన్ తపాలా కార్యాలయం ఆధ్వర్యంలో తపాలా పథకాలపై అవగాహన కల్పించారు. పురానీహవేలీలోని జూబ్లీ పోస్టాఫీస్ నుంచి మదీనా మీదుగా చార్మినార్ వరకు అవగాహన నడక నిర్వహించారు. ప్లకార్డులను ప్రదర్శించారు. సుకన్య సమృద్ధి యోజన, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్, పబ్లిక్ ప్రావిడెంటు ఫండ్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, కామన్ సర్వీసెస్ సెంటర్‌పై ప్రచారం చేశారు. సౌత్ ఈస్ట్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ జి.హైమావతి తదితరులు పాల్గొన్నారు.


ఉప్పుగూడ మహంకాళి


చాంద్రాయణగుట్టలో.. బంగారుమైసమ్మ


న్యూఇందిరానగర్‌లో జీన్‌మాత


మీరాలంమండీ మహంకాళి


గుడిమల్కాపూర్ జాంసింగ్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బహుమతి అందజేస్తున్న కిషన్‌రెడ్డి


గౌలిపుర భారతమాత ఆలయంలో.. ఛైర్మన్ కైలాశ్ తదితరులు

ఆర్‌ఎస్‌ఎస్ పథ సంచాలన్



స్వయం సేవకులకు పూలు చల్లి స్వాగతం పలుకుతున్న కార్పొరేటర్ శ్వేత

ఐఎస్ సదన్, న్యూస్‌టుడే: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ దిల్‌సుఖ్‌నగర్ బాగ్ ఆధ్వర్యంలో విజయదశమిని పురస్కరించుకొని పథ సంచాలన్ నిర్వహించారు. మంద నరసింహారెడ్డి గార్డెన్ నుంచి ప్రారంభమైన పథ సంచాలన్ గాంధీబొమ్మ, ఐఎస్ సదన్ చౌరస్తా మీదుగా చంపాపేటలోని వీధుల మీదుగా ర్యాలీ కొనసాగింది. కార్పొరేటర్ జంగం శ్వేత పూలు చల్లి స్వాగతం పలికారు.

మహిషాసురమర్దినిగా దుర్గామాత

పాతనగరంలో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వివిధ ఆలయాల్లో అమ్మవారిని మహిషాసుర మర్దినిగా అలంకరించారు. ఆలయాల్లో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానాలు చేశారు. – న్యూస్‌టుడే, బృందం


సీబీఎస్ వర్క్‌షాప్ ఎదుట నల్లపోచమ్మ గుడిలో డిపో-1 మేనేజర్ బి.కృష్ణారెడ్డి, సిబ్బంది


ఉస్మాన్‌గంజ్ మండపంలో.. ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ తదితరులు


చుడీబజార్‌లో కార్పొరేటర్ శంకర్‌యాదవ్



గోల్కొండ కోటలో వీహెచ్‌కు సన్మానం


కార్వాన్‌లో ఏసీపీ మునావర్‌అలీ


ఇమాంపురలో కార్పొరేటర్ దర్శన్


ఘాన్సీబజార్ గాయత్రి భవన్‌లో బెంగాలీ యంగ్ స్టార్ అసోసియేషన్ ప్రతినిధులు


నాంపల్లి పటేల్‌బాడలో ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు, భారాస నేత ఆనంద్‌కుమార్‌గౌడ్

సంస్కృతిని పరిరక్షించుకోవాలి

చాంద్రాయణగుట్ట న్యూస్‌టుడే: సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవడంతో పాటు భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆధ్యాత్మికవేత్త డాక్టర్ కాకునూరి సూర్యనారయణమూర్తి పేర్కొన్నారు. సుల్తాన్‌షాహీ జగదాంబ దేవాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రవచనాలు వినిపించారు. భక్తితో ఆరాధించినప్పుడే అమ్మవారి కరుణాకటాక్షలు లభిస్తాయన్నారు. దేవి నవరాత్రుల ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతకుముందు గుడిలో ప్రత్యేక పూజలు, 108 మంది మహిళలతో కుంకుమార్చన, అన్నదానం చేశారు. ఛైర్మన్ రాకేశ్ తివారి, ప్రతినిధులు శశాంక్ తివారి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

విగ్రహం ధ్వంసం.. నిందితుడి అరెస్టు

అబిడ్స్, న్యూస్‌టుడే: నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో దుర్గామాత విగ్రహాన్ని గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి పాక్షికంగా ధ్వంసం చేయడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. భాజపా, హిందూ సంఘాలకు చెందిన ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్, బేగంబజార్ సీఐ విజయ్‌కుమార్ చేరుకొని పరిస్థితి చక్కదిద్దారు. విగ్రహానికి మరమ్మతులు చేయించి పూజలు జరిపించారు. శుక్రవారం రాత్రి మధ్య మండలం డీసీపీ అక్షాంష్‌యాదవ్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నాగర్‌కర్నూలుకు చెందిన కృష్ణయ్యగౌడ్ మానసిక స్థితి సరిగ్గా లేదని.. గురువారం రాత్రి మైదానంలో దాండియా చూశాడు. అర్ధరాత్రి పూట మండపంలో మాత విగ్రహం వద్ద తినడానికి ఆహారం దొరుకుతుందని భావించి వెతుకుతుండగా విగ్రహం చేతి విరిగిపోయిందన్నారు. ఆ సమయంలో అక్కడ వాలంటీర్లు లేకపోవడంతో వస్తువులను చిందరవందరగా పారేసి వెళ్లిపోయినట్లు సీసీ టీవీ ఫుటేజీ ద్వారా తెలిసిందన్నారు.


డీఆర్‌డీవో టౌన్‌షిప్‌లో దుర్గామాత పూజలో ఎంఎస్‌ఎస్ డైరెక్టర్ జనరల్ యు.రాజబాబు, డీఆర్‌డీఎల్ డైరెక్టర్

పాదబాట.. వ్యర్థాల మూట



ఎల్బీ స్టేడియం పాదబాటపై వ్యర్థాల మూటలు ఉంచారు. పాదచారులు నడకకు ఇబ్బందులు పడుతున్నారు.



సూచిక.. కనిపించక

బషీర్‌బాగ్ చౌరస్తాలో మార్గాలను సూచించే బోర్డుకు అడ్డుగా చెట్లకొమ్మలు ఉన్నాయి. వాహనదారులకు కనిపించక ఇబ్బందులకు గురవుతున్నారు.

ట్రేడింగ్‌లో లాభాలని ఉద్యోగినికి టోకరా

నారాయణగూడ, న్యూస్‌టుడే: ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెడితే రోజువారీ లాభాలు ఇప్పిస్తామని నమ్మించి నగదు దోచేశారంటూ బాధితురాలు హైదరాబాద్ సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. నగరానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగినికి సామ్‌సంగ్ ఇంటర్నేషనల్ మేనేజర్ పేరిట ‘షేర్లు కొనుగోలు చేయడానికి అవకాశాన్ని కల్పిస్తున్నాం’ అనే వాట్సాప్ సందేశం వచ్చింది. అందులో మీరు పెట్టుబడి మొత్తంపై రోజుకు రూ.5 వేలు లాభాలు ఇప్పిస్తామని నమ్మించారు. అదంతా నిజమే అని నమ్మిన బాధితురాలు, ఆమె భర్త కలిసి స్టాక్ ట్రేడింగ్ కోసం నేరస్థుడు చెప్పిన ఖాతాకు విడతల వారీగా రూ.6.28 లక్షలు బదిలీ చేశారు. ఆ తర్వాత నేరస్థుడు స్పందించడం మానేశాడు. నష్టపోయానని గ్రహించిన బాధితురాలు పోలీసులను ఆశ్రయించారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం స్వాధీనం

దూద్‌బౌలి: పేట్లబుర్జు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి(జజ్జిఖానా) పాదబాటపై గురువారం సాయంత్రం గుర్తు తెలియని మహిళ(57) మృతదేహాన్ని హుస్సేనిఆలం పోలీసులు గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. అనారోగ్యంతో మృతి చెందినట్లు భావిస్తున్నారు. ఎస్సై ఎం.నర్సింహ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాజేంద్రనగర్

•రాజేంద్రనగర్ •షాద్‌నగర్ •చేవెళ్ల

మున్సిపల్ కార్మికులకు ఆర్థిక సాయం, దుస్తుల పంపిణీ



కోకాపేటలో కార్మికులకు సాయం అందజేస్తున్న విజయబాబు, శివారెడ్డి, దుర్గేష్‌యాదవ్ తదితరులు

నార్సింగి, న్యూస్‌టుడే: అందరు కలిసిమెలిసి సంతోషంగా జరుపుకొంటేనే పండగలకు నిజమైన ప్రయోజనం చేకూరుతుందని నార్సింగి మున్సిపల్ వైస్‌ఛైర్మన్ జి.విజయబాబు అన్నారు. దసరా పండగ సందర్భంగా కోకాపేటకు చెందిన కౌన్సిలర్లు శివారెడ్డి, దుర్గేష్‌యాదవ్‌లతో కలిసి గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికులు, ఎలక్ట్రిసిటీ, నీటి సరఫరా సిబ్బంది 30 మందికి రూ.3 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కార్మికులకు నూతన దుస్తులు అందజేశారు.

అగ్రవర్ణాల్లోని పేదల లెక్క తేల్చాలి: గుజ్జ సత్యం


కాచిగూడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో చేపట్టనున్న సమగ్ర కులగణనలోభాగంగా.. అగ్రవర్ణాల్లోని పేదల లెక్కను తేల్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. సుమారు 60 రోజుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలవారీగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో సర్వేకు జీవో జారీ చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. శుక్రవారం కాచిగూడలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డీఎస్సీ ఫలితాలలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కారణంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల కన్నా తక్కువ మార్కులు వచ్చినా పలువురికి ఉద్యోగాలు లభించాయన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు సక్రమంగా అమలు కావాలంటే అగ్రవర్ణాల్లోని పేదలెందరో ప్రస్తుత సర్వేలోనే లెక్క తేల్చాలని ఆయన కోరారు.

శంకర్ అడిగితే కాదనకుండా ఇచ్చా

కొందుర్గులో సమీకృత పాఠశాల ఏర్పాటుపై సీఎం రేవంత్‌రెడ్డి



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న సీఎం



సీఎంను జ్ఞాపిక, శాలువాతో సత్కరిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ నాయకులు

కొందుర్గు, షాద్‌నగర్, న్యూస్‌టుడే: సమీకృత పాఠశాలలు ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్నప్పుడే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తనను సంప్రదించి తమ నియోజకవర్గంలో వెనుకబడిన కొందుర్గు మండలానికి ఇవ్వాలని కోరారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మరోమాట ఆలోచించకుండా వెంటనే ఒప్పుకొన్నానన్నారు. అంతేకాకుండా కొందుర్గులో శంకుస్థాపనకు నేనే రావాలని పట్టుబట్టడంతో సొంత నియోజకవర్గమైన కొడంగల్‌ని కాదని ఇక్కడికి వచ్చినట్లు ఆయన వివరించారు.

కొందుర్గు మండల కేంద్రంలో రూ.125 కోట్ల నిధులతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత పాఠశాలకు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఇందుకోసం మధ్యాహ్నం 2.27 గంటలకు కొందుర్గుకు చేరుకున్న సీఎంకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నేతలతో పాటు, ప్రభుత్వ గురుకుల పాఠశాలల విద్యార్థులు స్వాగతం పలికి వేదికపైకి తీసుకువచ్చారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఆయన వేదికపైకి చేరుకున్నారు. అంతకు ముందు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



సభకు హాజరైన ప్రజలు, కార్యకర్తలు

ముందుగా ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు సమీకృత పాఠశాలల ఉద్దేశాన్ని వివరించారు. శాసనమండలి చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, పరిగి, చేవెళ్ల ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, రామమోహన్‌రెడ్డిలు పాల్గొన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు మాత్రమే మాట్లాడే అవకాశం దక్కింది. ఆ తరువాత ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మణికంఠ, శ్రుతి మాట్లాడారు. తమ కోసం సదుపాయాలతో కూడిన పాఠశాలను ఏర్పాటు చేస్తున్న ముఖ్యమంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

నియోజకవర్గ సమస్యలపై వినతులు

నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలపై ఎమ్మెల్యే సభావేదికగా ముఖ్యమంత్రికి విన్నవించారు. ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలను ఇప్పటికే సీఎం మంజూరు చేశారని, అయితే కొత్త మండలంగా ఏర్పడిన జిల్లేడు చౌదరిగూడ అభివృద్ధికి నిధులు కావాలని కోరారు. మండల కాంప్లెక్స్, పోలీస్‌స్టేషన్, ఆరోగ్యకేంద్రం, సబ్‌స్టేషన్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. అలాగే తండాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేలాయించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి సహకరించాలని కోరారు. చటాన్‌పల్లి పైవంతెన పూర్తిచేయాలని, వైద్య కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి తాగు, సాగునీటి ఇబ్బందులు నివారించాలని కోరారు. షాద్‌నగర్‌లో పాత జాతీయ రహదారి విస్తరణకు సంబంధించి 400 నిర్మాణాలకు కూల్చివేయాల్సి వస్తోందని, ఆ యజమానులకు రూ.25 కోట్లు పరిహారంగా ఇవ్వాలని విన్నవించారు. సమస్యలను సావధానంగా విన్న ముఖ్యమంత్రి తప్పనిసరిగా అన్నింటినీ పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.

వర్షంలోనే శ్రీకారం..

సీఎం రేవంత్‌రెడ్డి సభాస్థలికి రాగానే తొలుత ఆయనకు వర్షం స్వాగతం పలికింది. వానలోనే ఆయన భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వేదికపైగా వచ్చాక వర్షం తగ్గింది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భీష్వ కిష్టయ్య, యాదయ్యయాదవ్, చెన్నయ్య, తిరుపతిరెడ్డి, వెంకట్రాంరెడ్డి, విశాల, పురుషోత్తంరెడ్డి, కృష్ణారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



జయజయహే తెలంగాణ గీతం ఆలాపన సమయంలో సీఎం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు

పుర సిబ్బందికి దసరా కానుక



సిబ్బందికి దుస్తులు అందజేస్తున్న ఛైర్‌పర్సన్ లావణ్య యాదవ్

కొత్తూరు, న్యూస్‌టుడే: పురపాలక సంఘం కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి, పారిశుద్ధ్య కార్మికులకు కొత్తూరు ఛైర్‌పర్సన్ లావణ్య యాదవ్ శుక్రవారం దసరా కానుక అందజేశారు. పండగ నేపథ్యంలో 52 మందికి రెండు జతల చొప్పున దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ రవీందర్, కౌన్సిలర్ నరసింహగౌడ్, కృష్ణగౌడ్, శ్రవణ్‌కుమార్ యాదవ్, శ్రీను పాల్గొన్నారు.

సురంగల్‌లో మహిళలకు చీరల వితరణ



పేదలకు చీరలు అందజేస్తున్న వెంకట్‌రెడ్డి

మొయినాబాద్, న్యూస్‌టుడే: దసరా పండుగను పురస్కరించుకొని మొయినాబాద్ మండలం సురంగల్‌లో కాంగ్రెస్ నాయకుడు గడ్డం వెంకట్‌రెడ్డి సొంత ఖర్చుతో 350మంది మహిళలకు చీరలు అందజేశారు. పేదలను మానవతాదృక్పథంతో ప్రతి ఒక్కరూ ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో కొంగరి నర్సింహారెడ్డి, బేగరి రాజు, సురేందర్‌రెడ్డి, గౌతంరెడ్డి, విక్రంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



కొందుర్గు సభకు బయలుదేరిన కొత్తూరు నేతలు

కొత్తూరు, కేశంపేట, న్యూస్‌టుడే: కొందుర్గులో శుక్రవారం నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు కొత్తూరు, కేశంపేట మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. అంతకుముందు జాతీయ రహదారిపై పార్టీ జెండాలతో కొత్తూరులో ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, కేశంపేట మండల అధ్యక్షుడు వీరేశ్‌ల ఆధ్వర్యంలో కార్యకర్తలు వాహనాల్లో బయల్దేరారు.

ఈపాస్ యంత్రంతోనే ఎరువులు విక్రయించాలి



గూడూరులో ఎరువుల అమ్మకం రికార్డులు తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి

కొత్తూరు, న్యూస్‌టుడే: అధీకృత డీలర్లు ఈపాస్ యంత్రం ద్వారానే రైతులకు ఎరువులు విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహరావు సూచించారు. శుక్రవారం ఆయన స్థానిక గోపాల్‌తో కలిసి గూడూరు, సిద్దపూర్, కొత్తూరుల్లోని ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రౌండ్ బ్యాలెన్స్‌లో ఎరువులు సరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరంఖాజీగూడ తండాలో వరి పంటను సందర్శించి రైతులకు సూచనలు చేశారు. సన్న ధాన్యానికి మద్దతు ధరతో పాటు బోనస్‌గా రూ.500 ఈ సీజన్ నుంచే ప్రభుత్వం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

కుటుంబానికి రక్షణ కల్పించాలని వినతి



డీసీపీ రాజేష్‌కు వినతి పత్రం ఇస్తున్న చిలకమర్రి ప్రేమలత

శంషాబాద్, న్యూస్‌టుడే: మై హోం సంస్థ అక్రమాలపై ప్రశ్నించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడైన తన భర్త చిలకమర్రి నరహింహకు, కుటుంబ సభ్యులతైన తమకు ప్రాణహాని పొంచి ఉందని ఆయన భార్య చిలకమర్రి ప్రేమలత ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆమె డీసీపీ రాజేశ్‌ను కలిశారు. గత నెల 24న తన భర్తపై ముచ్చింతల్‌కు చెందిన కొందరు దాడి చేశారన్నారు. కర్రలు, రాళ్లతో దాడి చేసిన వారిని వదిలేసి జేబీఎం గార్డెన్ ప్రతినిధులను డబ్బులు అడిగాడంటూ ఆయనపై అక్రమ కేసు బనాయించి జైలుకు తరలించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని ఆమె డీసీపీకి విన్నవించారు.

పీ అండ్ టీ కాలనీలో పోలీసుల తనిఖీ

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: రాజేంద్రనగర్ పోలీస్‌స్టేసన్ పరిధిలోని బండ్లగూడజాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పీ అండ్‌టీ కాలనీలో పోలీసులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ కాలనీలో నైజీరియాకు చెందిన వారు పెద్ద సంఖ్యలో నివసిస్తున్న నేపథ్యంలో వీటిని చేపట్టినట్లు తెలిపారు. డ్రగ్స్ విక్రయించే వారిపై పోలీసులు దృష్టి సారించినట్లు సమాచారం. అదే సమయంలో వీసా గడువు ముగిసినా ఇక్కడే నివసిస్తున్న వారిని పోలీసులు గుర్తించారు. ఓ మహిళకు వీసాగడువు ముగిసినప్పటికీ ఇక్కడే ఉన్నట్లు తేలడంతో ఆమెను అదుపులోకి తీసుకొని హోంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ వివరాల ప్రకారం.. హసన్‌నగర్‌లో నివాసం ఉండే మహ్మద్ ఇబ్రహీం కుమారుడు మహ్మద్ హజార్(25) గుడిమల్కాపూర్‌లోని పూలమార్కెట్లో పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి విధులు ముగించుకొని ద్విచక్రవాహనంపై ఇంటికి బయల్దేరాడు. అత్తాపూర్ పిల్లర్‌నంబర్ 132 వద్దకు రాగానే అర్ధరాత్రి 12.15గంటలకు వెనుక నుంచి వేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం అతన్ని ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన హజార్ అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

రాజేంద్రనగర్

•రాజేంద్రనగర్ • షాద్‌నగర్ • చేవెళ్ల

జలమండలిలో నకిలీ విజిలెన్సు.. ట్యాంకరు డ్రైవర్ల నుంచి వసూళ్లు

ఈనాడు, హైదరాబాద్: జలమండలిలో నకిలీ విజిలెన్సు అధికారి అవతారమెత్తాడు ఓ యువకుడు. తాను విజిలెన్సు విభాగంలో పని చేస్తున్నానని, అక్రమంగా ట్యాంకర్లను తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఫోన్ చేసి ట్యాంకర్ డ్రైవర్లను బెదిరించాడు. కేసు కాకుండా ఉండాలంటే రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఎట్టకేలకు పోలీసులకు చిక్కి కటకటాలపాలయ్యాడు. జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ జూబ్లీహిల్స్ సెక్షన్ పరిధిలో శుక్రవారం ఈ సంఘటన జరిగింది. వంశీకృష్ణ అనే వ్యక్తి జలమండలికి సంబంధించి నీటి ట్యాంకర్ నడుపుతున్నాడు. తాజాగా ఆర్లా సాయికుమార్ అలియాస్ సాయిరామ్ అనే వ్యక్తి తాను జలమండలి విజిలెన్సు విభాగంలో పనిచేస్తున్నానని తనకు తాను ఫోన్‌లో పరిచయం చేసుకుంటూ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా ట్యాంకర్ పనిచేస్తోందని, కేసు నమోదు కాకుండా ఉండాలంటే డబ్బులు డిమాండ్ చేశాడు. భయపడిన వంశీకృష్ణ సదరు వ్యక్తికి తొలుత రూ.3 వేలు ఇచ్చాడు. ఈ సమాచారం జలమండలి విజిలెన్సు దృష్టికి రావడంతో అధికారులు విచారణ చేపట్టారు. అసలు ఆర్లా సాయికుమార్‌కు జలమండలితో సంబంధం లేదని... గత కొంత కాలంగా నకిలీ విజిలెన్సు అధికారిగా చలామణి అవుతున్నట్లు గుర్తించారు. బాధితుడు స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేయడంతో నిందితుడిపై కేసు నమోదు చేశారు.

శమీ పూజకు తరలిరండి

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: విజయదశమి పండుగ సందర్భంగా శనివారం నిర్వహించే శమీపూజకు షాద్‌నగర్, జానంపేట జంట నగరాల వాసులు తరలిరావాలని వీహెచ్‌పీ క్షేత్రప్రముఖ్ బండారి రమేష్ కోరారు. జంటనగరాల సుమారు ఉమ్మడిగా జానంపేట వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈ పూజామహోత్సవం చేపడుతున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం 4 గంటలకు షాద్‌నగర్‌లోని శివమారుతీ గీతామందిరం నుంచి శోభాయాత్ర ప్రారంభమవుతుందన్నారు. హిందూసంప్రదాయాలు, ధర్మాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

‘గోసంరక్షణ’పై సినిమా తీయాలి

కాచిగూడ, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా గోవధ నిషేధంతోపాటు గోసంరక్షణకు అనువు చేయాలని కోరుతూ సినిమా తీయాలని నిర్మాత అభిషేక్ అగర్వాల్ (కాశ్మీర్ ఫైల్స్ ఫేమ్)కు తెలంగాణ గోసంరక్షణ సంస్థలు విజ్ఞప్తి చేశాయి. గోవధ జరగకుండా అన్ని రాష్ట్రాల్లోనూ ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరాయి. కార్తికేయ-2 సినిమా నిర్మాతగా అత్యుత్తమ తెలుగు చలనచిత్రం కేటగిరీలో జాతీయ పురస్కారాన్ని అందుకున్న ఆయనను శుక్రవారం కాచిగూడకు చెందిన తెలంగాణ లౌవర్స్ ఫౌండేషన్ ఛైర్మన్ జస్వంత్‌పటేల్, ప్రాణిమిత్ర రమేష్ జాగిర్దార్ మెమోరియల్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి రితేష్ జాగిర్దార్, అఖిల భారత హిందూ మహాసభ జాతీయ కార్యదర్శి స్వామి కమలేష్ మహరాజ్, శశాంక్, సూర్యప్రకాష్ తదితరులు సన్మానించి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.

రహదారులపై కల్లాలు.. గాల్లో ప్రాణాలు



కేశంపేట, న్యూస్‌టుడే: రహదారులే కల్లాలుగా మారుతున్నాయి. వ్యవసాయ ఉత్పత్తులను రైతులు సమీపంలోని రహదారులపైనే ఆరబోస్తున్నారు. ఈ తీరు వాహనాల రాకపోకలకు అడ్డంకిగా మారడమే కాకుండా ప్రమాదాలకు కారణమవుతోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఉత్పత్తులను కుప్పలుగా ఉంచుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆయా సీజన్లలో వరి ధాన్యం, మొక్కజొన్న, జొన్న వంటి వివిధ వ్యవసాయ ఉత్పత్తులను రహదారులపైనే నూర్పిడి చేయడంతో పాటు ఆరబోయడం పరిపాటిగా మారింది. ఇలా ఆరబోస్తున్న ప్రదేశాల్లో వాహనాలు వెళ్లడం కష్టంగా ఉంటుంది. ఎదురుగా వాహనం వస్తే ఎటూ వెళ్లలేని పరిస్థితి. ప్రస్తుతం మొక్కజొన్న దిగుబడులు చేతికందుతున్నాయి. పంట పొలాల వద్ద ఆరబెట్టేందుకు సరైన వసతులు లేక పోవడంతో రైతులు రహదారులను వెతుకుతున్నారు. సంగెం, వేములనర్వ, కొత్తపేట, ఆమనగల్లు ప్రధాన రహదారుల్లో ఆరబోసిన మొక్కజొన్నలు, కంకులు కనిపిస్తున్నాయి. రాత్రి వేళల్లో కుప్పలు కనిపించక ఇప్పటికే కొందరు ప్రమాదం బారిన పడి ప్రాణాలు కోల్పోయారు. ఇక చిన్న చిన్న ప్రమాదాలకు లెక్కే లేకుండా పోయింది.



సంగెం రహదారిపై ఆరబోసిన మొక్కజొన్నలు

గతంలో జరిగిన ప్రమాదాలు..

☛ మహిళా కూలీలతో వెళ్తున్న ఆటో సంతాపూర్ సమీపంలో ప్రధాన రహదారిలో ధాన్యం నారబోసిన చోట ఉంచిన రాయికి తగిలి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా పలువురు గాయపడ్డారు. గతేడాది ఈ ఘటన చోటుచేసుకుంది.

☛ మంగలిగూడెం-కొత్తపేట రహదారిలో మొక్కజొన్నలు ఆరబోసిన ప్రదేశంలో నిలబెట్టిన ట్రాక్టర్ ట్రాలీ రాత్రివేళ కనిపించక ద్విచక్రవాహనం దానికి ఢీకొని కొత్తపల్లికి చెందిన యువకుడు భరత్‌కుమార్ దుర్మరణం చెందాడు. గతేడాది దసరా రోజున ఈ ప్రమాదం జరిగింది.

☛ రోడ్డుపై ఉంచిన ధాన్యం కుప్పలు రాత్రి వేళ కనిపించక ద్విచక్రవాహనం వాటిపై నుంచి వెళ్లడంతో పాపిరెడ్డిగూడకు చెందిన మహిళ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందింది.

ఇలా పరిష్కారం..

పంట నూర్పిడితో పాటు ఉత్పత్తులు ఆరబెట్టుకునేందుకు సౌకర్యంగా పొలాల వద్ద కల్లాల నిర్మాణం చేపట్టాలి. ఇందుకు సంబంధించి ఈజీఎస్‌లో రాయితీతో కూడిన పథకం గతేడాది అర్ధాంతరంగా నిలిచిపోయింది. ఫలితంగా నిర్మాణాలపై రైతులకు ఆసక్తి ఉన్నా వినియోగించుకోలేక పోయారు. ఆ పథకాన్ని పునరుద్ధరిస్తే బాగుంటుంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

రాజేంద్రనగర్: 8008573330
శంకర్‌పల్లి : 8008573266
షాద్‌నగర్: 8008573907
శంషాబాద్: 9963096353

కాటేదాన్, కేశంపేట, న్యూస్‌టుడే:



? కాటేదాన్‌లోని ఆప్కో కాలనీ మార్గంలో రహదారిపై మురుగు పారుతుండడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు.
– ఏర్వ కుమారస్వామి, ఆదర్శ కాలనీ

✓ సిబ్బందికి సూచించి ఆప్కో కాలనీ మార్గంలో సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం.
– రవికుమార్, రాజేంద్రనగర్ సర్కిల్ ఉప కమిషనర్

? వీధి దీపాలు సరిగా వెలగక గ్రామంలో చీకట్లు అలుముకుంటున్నాయి. పండగల వేళ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.
–వేణుగోపాల్, సంగెం

✓ సమస్య మా దృష్టికి వచ్చింది. గ్రామమంతటా వీధి దీపాలు వెలిగేలా పనులు చేపట్టాలంటూ సంబంధిత పంచాయతీ కార్యదర్శిని ఆదేశించాం. –కిష్టయ్య, ఎంపీవో, కేశంపేట

మహిషాసురమర్దినిగా జగదాంబ

నార్సింగి, బండ్లగూడజాగీర్, శంషాబాద్, షాద్‌నగర్ న్యూటౌన్, కొత్తూరు, న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా తొమ్మిదోరోజైన శుక్రవారం దుర్గమ్మ మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చారు. దేవాలయాలు, వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసిన మండపాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తూరు మండలం ఇనుములనర్వాలో దుర్గామాత మండపాన్ని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి సందర్శించారు.



శంషాబాద్ ఊటుపల్లిలోని శృంగేరి ఆలయంలో రాజరాజేశ్వరీ దేవిగా..



షాద్‌నగర్ కన్యకాపరమేశ్వరి ఆలయంలో మహిషాసురమర్ధినిగా



షాద్‌నగర్‌లోని శివమారుతీగీతా మందిరంలో..



బండ్లగూడజాగీర్‌లోని పద్మశ్రీహిల్స్‌లో



నార్సింగిలో లక్ష్మమ్మ ఆలయం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, అశోక్‌యాదవ్, విజయబాబు



ఇనుములనర్వాలో అన్నప్రసాద వితరణలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి




ఖానాపూర్‌లోని దుర్గా మండపంలో అమ్మవారి విగ్రహం వద్ద భక్తులు



ఎలికట్ట శ్రీభవానిమాత దేవాలయంలో పూజాకార్యక్రమం నిర్వహించిన భాజపా నాయకులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

దసరా వేడుకల్లో హరియాణా గవర్నర్

శంషాబాద్, న్యూస్‌టుడే: శంషాబాద్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో దసరా వేడుకల్లో భాగంగా శనివారం రాత్రి నిర్వహించిన రంగ్‌తాలి కార్యక్రమానికి హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అగర్వాల్ సమాజం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దాండియా ఆట పాటలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ.. దేవి శరన్నవరాత్రుల వేడుకలు భారత దేశానికే ప్రతీక అన్నారు. కార్యక్రమంలో మయూర్ అగర్వాల్, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా.ప్రేమ్‌రాజ్, మహిపాల్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అగర్వాల్ సమాజ సభ్యులతో బండారు దత్తాత్రేయ

అమ్మవారికి బోనాలతో నైవేద్యం



చేవెళ్ల, న్యూస్‌టుడే: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం చేవెళ్ల మండలంలోని పామెన గ్రామంలో దుర్గామాతకు మహిళలు బోనాలు చేసి నైవేద్యంగా సమర్పించారు. బోనాల వేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

ఆర్థరైటిస్‌ను ముందే గుర్తిస్తే నయం చేయొచ్చు



జలవిహార్ వద్ద డా.బీరప్ప, డాక్టర్లు, వైద్య విద్యార్థులు

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: ఆర్థరైటిస్‌ను ముందుగా గుర్తిస్తే నయం చేయవచ్చని, రోగిని సాధారణ స్థితికి తేవొచ్చని నిమ్స్ డైరెక్టర్ డా. బీరప్ప తెలిపారు. ప్రపంచ ఆర్థరైటిస్ దినం సందర్భంగా శుక్రవారం నెక్లెస్ రోడ్డులో ఇండియన్ రుమటాలజి అసోసియేషన్ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో అవగాహన నడక నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా రుమటాలజిస్టులు చాలా తక్కువ మంది ఉన్నారని, వ్యాధిని గుర్తించడంలో చాలా మంది ఆలస్యం చేయడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. వైద్యం చాలా ఖరీదుతో కూడినదని, ప్రభుత్వాలు ఈ వ్యాధి బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. జన్యుపరమైన లోపాల కారణంగా చాలా మందికి బాల్యంలో, యుక్త వయసులోనూ కీళ్లవాతం వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. వ్యాధి లక్షణాలను గుర్తించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. అనంతరం ఆర్థరైటిస్‌తో బాధపడుతున్న వారికి మందులు అందజేశారు. నిమ్స్ రుమటాలజీ విభాగం డీన్ లీజా రాజశేఖర్, ఫిజిషియన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఆపి) ఎలక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ నర్సింహులు, రుమటాలజీ అసోసియేషన్ అధ్యక్షుడు డా.వర ప్రసాద్, కార్యదర్శి డా. విజయ ప్రసన్న, వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన భారీ ప్రమాదం

గార్లదిన్నె, న్యూస్‌టుడే: గార్లదిన్నె మండలంలోని తిమ్మంపేట సమీపంలో 44వ జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో బస్సు డ్రైవరు అప్రమత్తతతో భారీ ప్రమాదం తప్పింది. పోలీసులు వివరాల మేరకు జహీరాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 52 మంది ప్రయాణికులతో బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరింది. ఈక్రమంలో హైదరాబాదు నుంచి బెంగళూరుకు బెల్లంపాకు లోడుతో వెళ్తున్న ట్యాంకరును డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో తిమ్మంపేట సమీపంలో బస్సు ముందు భాగాన్ని ఢీకొంది. ఈఘటనతో బస్సు బోల్తా పడింది. బస్సులో ప్రయాణిస్తున్న హైదరాబాదుకు చెందిన గోపికృష్ణ, అక్షిత్ బాబు, భూపతి, పూర్ణిమ, శ్యామల, అన్నెగౌడ్, వైఆర్‌రెడ్డి, మునిస్వామి, లాలుబాషా, శ్రీకాకుళం చెందిన విశ్వనాథరావు, కర్నూలుకు చెందిన గురుమూర్తి, బస్సు డ్రైవరు రాము, ట్యాంకరు డ్రైవరు వసంతరావు గాయపడ్డారు. వీరిని పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన ప్రయాణికులను పోలీసులు హైదరాబాదుకు చెందిన మరో బస్సులో సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చారు. ఘటనా స్థలాన్ని శింగనమల సీఐ కౌలుట్లయ్య, పరిశీలించి ట్యాంకరు డ్రైవరు వసంతరావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

దసరా వేళ బందీ అవుతున్న రాష్ట్రపక్షి



ఈనాడు, హైదరాబాద్ : స్వేచ్ఛగా తిరగాల్సిన రాష్ట్రపక్షి పాలపిట్ట పంజరాల్లో బందీ అవుతోంది. విజయదశమి రోజున దీనిని చూస్తే మంచి జరుగుతుందని, విజయాలు వరిస్తాయన్న నమ్మకాన్ని కొందరు సొమ్ము చేసుకుంటుండడంతో వాటి సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. రాజధాని పరిధిలోని మూడు జిల్లాల్లో సంచరిస్తున్న అతి ప్రాధాన్యమున్న 104 పక్షి జాతుల్లో పాలపిట్ట ఒకటి. ఈ జిల్లాల పరిధిలో గత ఏడాది 400 పాలపిట్టలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 300లకు పడిపోయినట్లు బర్డింగ్ పల్స్ సంస్థ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాలపిట్ట పక్షుల సంఖ్య తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తోందని స్టేట్ ఆఫ్ ఇండియా బర్డ్స్ నివేదిక వెల్లడించింది. ప్రస్తుతం ఇది ఐయూసీఎన్ రెడ్ లిస్టులో ఉందని, ఈ పక్షి జాతిని కాపాడుకోకపోతే ఈ సంఖ్య మరింతగా తగ్గే అవకాశం ఉందని పేర్కొంది. విజయదశమి రోజున రావణదహనం, జమ్మి బంగారం ఇచ్చిపుచ్చుకునే ప్రదేశాలు, ‘అలయ్ బలయ్’ ఇచ్చుకునే చోట పంజరాల్లో ప్రదర్శిస్తూ కొందరు జేబులు నింపుకొంటున్నారు. స్వేచ్ఛగా తిరగాల్సిన వీటిని పంజరాల్లో బంధించడంతో సరిగా ఆహారం, నీరు తీసుకోక డీహైడ్రేషన్‌తో చనిపోతున్నాయి.

బంధిస్తే జరిమానా, జైలుశిక్ష..


పాలపిట్టలు వన్యప్రాణుల విభాగంలోని అటవీ చట్టం పరిధిలోకి వస్తాయి. వీటిని బంధించడం శిక్షార్హమైన నేరం. పాలపిట్టను బంధించినా, హింసించినా నాన్‌బెయిలబుల్ కేసు నమోదు చేస్తారు. మూడేళ్ల వరకు జైలు శిక్ష, రూ.25 వేల జరిమానా విధించే అవకాశం ఉంది.











వాలీబాల్ పోటీలు ప్రారంభం

తలకొండపల్లి, న్యూస్‌టుడే: తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో విజయదశమిని పురస్కరించుకొని వాలీబాల్ టోర్నమెంట్ సీజన్-2ను నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య శుక్రవారం ప్రారంభించారు. పండగ వేళ క్రీడాకారులను ఉత్సాహపర్చడానికి పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోటీల్లో పాల్గొంటున్న ఎనిమిది క్రీడా స్ఫూర్తితో ఆడాలని కోరారు. నిర్వాహకులు మల్లేశ్, తాహెర్ నాయకులు పాల్గొన్నారు.

మహేశ్వరం

•మహేశ్వరం • ఇబ్రహీంపట్నం • కల్వకుర్తి

పూల ధరలకు రెక్కలు

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలతో పాటు గురువారం వరకు కొనసాగిన బతుకమ్మ వేడుకలతో వారం రోజులుగా పువ్వుల ధరలు ఆకాశాన్నంటాయి. గురువారం రోజు ధరలు మరింత ఎక్కువగా ఉండగా, శుక్రవారం కొద్దిగా తగ్గాయి. అబ్దుల్లాపూర్‌మెట్‌తో పాటు నగర శివారు ప్రాంతంలో గురువారం బంతిపూలను కిలో రూ.150కి విక్రయించారు. శుక్రవారం రూ.100 నుంచి 120కి విక్రయించడం కనిపించింది. చామంతి, మల్లె, కనకాంబ్రం పూల ధరలైలే ఆకాశాన్ని తాకాయి. మూర మల్లె రూ.50, కనకాంబరాలు మూర రూ.60 - 70 వరకు విక్రయించారు. దసరా పండగ ఉండటంతో మార్కెట్‌లు పూల ధరలు అధికంగా ఉన్నాయని, దసరా అనంతరం తగ్గి, తిరిగి దీపావళి పండగ వేళ పూల ధరలు పెరిగే అవకాశం ఉందని చిరు విక్రయదారులు పేర్కొంటున్నారు. ధరలు అధికంగా ఉంటే తమకు బేరాలు సైతం తగ్గుతాయని, తక్కువ ధర ఉంటేనే ఎక్కువ కొనుగోళ్లు జరుగుతాయని పలువురు చిరు వ్యాపారులు పేర్కొంటున్నారు.

జాతీయ రహదారిలో అండర్‌పాస్ నిర్మించాలి

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారం పరిధి శివాజీ చౌక్ వద్ద జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 65)లో అండర్‌పాస్ నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు అవస్థలు ఎదురవకుండా చూడాలని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డికి విన్నవించినట్లు స్థానికులు తెలిపారు. నగరంలోని నాంపల్లి ప్రాంతంలోని భాజపా కార్యాలయంలో శుక్రవారం వివిధ గ్రామాల నాయకులు, నీలకంఠ విద్యాపీఠ్ ప్రతినిధులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి అండర్‌పాస్ ఆవశ్యకతను ఆయనకు వివరించి వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు. బాటసింగారం, జాఫర్‌గూడ, సింగరేణి కాలనీ, మౌంట్ ఓపెరా, మజీద్‌పూర్, గుంతపల్లి, నెర్రపల్లి, రాయపోల్, పోల్కంపల్లి తదితర గ్రామాలకు రాకపోకలు సాగించే వారితో పాటు ఈ ప్రాంతంలోని విద్యాసంస్థలకు వచ్చే విద్యార్థులు బాటసింగారం శివాజీ చౌక్ మీదుగా రాకపోకలు సాగిస్తుంటారని వివరించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఇక్కడ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణంతో ఆయా గ్రామాలు, విద్యాసంస్థలకు రాకపోకలు సాగించే వారు ఇబ్బందిపడే అవకాశం ఉందని, అక్కడ అండర్ పాస్ నిర్మించి సజావుగా వాహనాలు తిరిగేందుకు వీలు కల్పించాలని కోరారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో మజీద్‌పూర్ మాజీ సర్పంచి సుధాకర్‌రెడ్డి, బాటసింగారం ఎంపీటీసీ సభ్యుడు విష్ణుగౌడ్, మాజీ సర్పంచి లతాశ్రీ, నాయకులు గౌరీశంకర్‌చారి, వెంకట్‌రెడ్డి, నీలకంఠ విద్యాపీఠ్ ప్రతినిధులు ఉన్నారు.



నాంపల్లిలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేసిన నీలకంఠ విద్యాపీఠ్ ప్రతినిధులు, నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు



ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు



లష్కర్‌గూడలో మహిళలకు కానుకల పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీటీసీ సీత సాయికుమార్ గౌడ్ తదితరులు



తలకొండపల్లి చంద్రధనలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

అబ్దుల్లాపూర్‌మెట్, మీర్‌పేట, న్యూస్‌టుడే: తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ సంబరాలు సద్దులు బతుకమ్మతో గురువారం రాత్రి ముగిశాయి. శుక్రవారం అంతటా ఆయుధ పూజలు ఘనంగా నిర్వహించారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లష్కర్‌గూడ గ్రామంలో బతుకమ్మ ఆడిన మహిళలకు కానుకలు పంపిణీ చేశారు. ● మీర్‌పేట కార్పొరేషన్‌లో కాలనీ అభివృద్ధి కమిటీలు, స్థానిక యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆయా కాలనీల్లో బతుకమ్మ పోటీలు నిర్వహించి ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేశారు.



మీర్‌పేట మంత్రాలచెరువు వద్ద బహుమతులు అందజేస్తున్న కార్పొరేటర్ అనిల్‌కుమార్‌యాదవ్



జోరుగా గుమ్మడికాయల విక్రయాలు

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆయుధ పూజలతో పాటు వాహన పూజలు ప్రారంభమవడంతో నగర శివారు అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతంలో గుమ్మడి కాయల విక్రయాల జోరుగా సాగుతున్నాయి. శనివారం విజయదశమి పూజలుండటంతో గుమ్మడి కాయలకు డిమాండ్ ఏర్పడింది. సాధారణ రోజుల్లో రూ.100 వరకు పలికే గుమ్మడి శుక్రవారం రూ.150 నుంచి రూ.200 పలికింది. పూజ సామగ్రి దుకాణాల్లో రూ.250 వరకు విక్రయించారు. నగరం నుంచి వచ్చే దారిలో పలు కూడళ్లలో గుమ్మడి కాయలను రోడ్డు వెంట ఏర్పాటు చేసిన తాత్కాలిక దుకాణాల్లో విక్రయించారు. అడుగడుగునా గుమ్మడి విక్రయ దుకాణాలు కనిపించినప్పటికీ ధర మాత్రం అధికంగానే ఉందని పలువురు కొనుగోలుదారులు పేర్కొన్నారు.



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



కందుకూరు, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణలో భాగంగా కందుకూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. లయన్స్ క్లబ్ కందుకూరు ఛైర్మన్ విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో నర్సరీ నుంచి సేకరించిన పలు రకాల మొక్కలను కార్యాలయ ప్రాంగణంలో నాటారు. లయన్స్ జిల్లా వైస్‌గవర్నర్ మహేంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ. . ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి చెట్లుగా ఎదిగే వరకు సంరక్షించాలని సూచించారు.

కందుకూరులో మొక్క నాటుతున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

నూతన ఉపాధ్యాయులకు సత్కారం

ఆరుట్ల (మంచాల): ఆరుట్లలో నూతన ఎస్జీటీ ఉపాధ్యాయులుగా నియామక పత్రం అందుకున్న రమేష్, కల్పన, మారేష్, దత్తాత్రేయ, మంజులను శుక్రవారం ఆరుట్ల గ్రామ పంచాయతీ వద్ద మాజీ ఎంపీటీసీ సభ్యుడు కావలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. రమేష్, కృష్ణ, సత్తయ్య, యాదయ్య పాల్గొన్నారు.

గొలుసు చోరీ కేసులో నిందితుడి అరెస్టు

ఇబ్రహీంపట్నం: మాడ్గుల పోలీస్‌స్టేషన్ పరిధిలో వృద్ధ మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు దొంగతనం చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు వివరాలను ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఈ నెల 7న మాడ్గుల పోలీస్‌స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లికి చెందిన జెల్లి లింగమ్మ (70) ఇర్విన్‌కు వెళ్లే రోడ్డులో ఎర్రమట్టి కోసం వెళుతోంది. నల్గొండ జిల్లా డిండి మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన సత్తయ్య(32) బొలెరో వాహనంలో కోళ్లు తీసుకువెళుతున్న సమయంలో లింగమ్మ మెడలో నుంచి తులం బంగారు గొలుసు దొంగిలించాడు. మాడ్గుల సీఐ జగదీష్, ఎస్ఐ నాగరాజు కానిస్టేబుళ్లు రాజశేఖర్‌రెడ్డి, సహదేవ్, రాజు, వినోద్ సీసీ కెమెరాల ద్వారా గుర్తించి నిందితుడిని పట్టుకున్నారు. తులం బంగారంతో పాటు సత్తయ్యకు చెందిన బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకుని శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. నిందితుడు సత్తయ్య బీటెక్ చదివి ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో అంగీకరించాడు.







మహేశ్వరం

•మహేశ్వరం • ఇబ్రహీంపట్నం • కల్వకుర్తి

ధాన్యం కొనుగోలుకు సిద్ధం కావాలి

కందుకూరు, న్యూస్‌టుడే: ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలుకు తగిన పరికరాలు సమకూర్చుకుని సిద్ధంగా ఉండాలని డీసీఓ (జిల్లా సహకార అధికారి) సుధాకర్ తెలిపారు. శుక్రవారం కందుకూరు పీఏసీఎస్ కార్యాలయాన్ని జిల్లా సూపరింటెండెంట్ నాగేశ్వర్‌రావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మాధవరెడ్డితో కలిసి డీసీఓ సందర్శించారు. సంఘంలో ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. చేసి రైతుల అవసరాలకు తగ్గట్టుగా ఎరువుల నిల్వలను అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యాలయానికి వచ్చిన వారిని పీఏసీఎస్ ఛైర్మన్ చంద్రశేఖర్ డైరెక్టర్లు సత్కరించారు. పొట్టి ఆనంద్, యాదగిరిరెడ్డి, మహేశ్, పర్వతాలు, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.



చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తు


తొర్రూర్‌లో హ్యాండ్‌బాల్ క్రీడాకారులతో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తదితరులు

తుర్కయంజాల్ పురపాలిక, న్యూస్‌టుడే: చదువుతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే అనుకున్న లక్ష్యాలు సాధించగలరని ఇబ్రహీంపట్నం శాసనసభ్యుడు మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూర్‌లో మూడు రోజులుగా జరుగుతున్న అంతర జిల్లా హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల ముగింపు వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హ్యాండ్‌బాల్‌లో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారుచేసేందుకు ప్రభుత్వం పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఛైర్మన్ శివసేనారెడ్డి చెప్పారు. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికచేయనున్నట్లు నిర్వాహకులు వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పనుల పూర్తికి రూ.15 లక్షలతో ప్రతిపాదన



యాచారం మండల పరిషత్ సమావేశ మందిరం నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. అయిదేళ్ల క్రితం రూ.15 లక్షల వ్యయంతో పనులు ప్రారంభించారు. కేటాయించిన సగం నిర్మాణానికే చాలడంతో గుత్తేదారు మూడేళ్ల క్రితమే పనులు అక్కడితో నిలిపివేశాడు. మిగిలిన సగం పనులు పూర్తి చేసేందుకు మరో రూ.15 లక్షలు అవసరమని అధికారులు అంచనా వేశారు. కొత్త పాలకవర్గం వచ్చే నాటికైనా నిర్మాణం పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, యాచారం

కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం


పోల్కంపల్లిలో సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న చిలుక మధుసూదన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రూ.3.73 లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడెం శ్రీనివాస్, వెంకటేష్‌గౌడ్, లక్ష్మయ్య, రవి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

తలకొండపల్లి, న్యూస్‌టుడే: తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లోని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 74 మందికి సహాయనిధి నుంచి చెక్కులు మంజూరైనట్లు ఆయన చెప్పారు. లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.

పల్లె దారితో వాహనాల జోరు

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: దసరా పండగకు హైదరాబాద్ నుంచి ఏపీతో పాటు తెలంగాణలోని వివిధ జిల్లాలకు నగర వాసులు బయలుదేరడంతో రెండు రోజులుగా ఎన్‌హెచ్ 65లో వాహనాల రద్దీ అధికంగా ఉంది. శుక్రవారం మధ్యాహ్నం నుంచి నగరం నుంచి విజయవాడ వైపు మార్గంలో వాహనాలు బారులు తీరి వేలాదిగా వెళ్లడం కనిపించింది. సాయంత్రం సమయానికి ఈ రద్దీ మరింత అధికమై వాహనం వెనుక వాహనం అన్నట్లుగా జాతీయ రహదారిలో వాహనాలు బారులు తీరాయి.









మహేశ్వరం

•మహేశ్వరం • ఇబ్రహీంపట్నం • కల్వకుర్తి

మేమున్నాం.. మీకు తోడుగా.. ఉ.10 నుంచి మధ్యాహ్నం 1 గంట మధ్య మాత్రమే

మహేశ్వరం	80085 73290
ఇబ్రహీంపట్నం	80085 73295
ఆమన్‌గల్, కడ్తాల్	98481 98888

న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల, కందుకూరు, మంచాల, బాలాపూర్

? ఇబ్రహీంపట్నం నుంచి నాగన్‌పల్లికి వెళ్లే రోడ్డు ముదిరాజ్ బస్తీ సమీపంలో గుంతలు పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మట్టిపోసి చదును చేయాలి. – రాములు, ఇబ్రహీంపట్నం

✓ రోడ్డుపై మట్టి పోయించి బాగుచేయిస్తాం. – రవీంద్రసాగర్, కమిషనర్, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ

? ఇబ్రహీంపట్నం బృందావన్ కాలనీలోకి విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉంది. – జగదీష్, ఇబ్రహీంపట్నం

✓ పరిశీలించి స్తంభాన్ని ఇంకో ప్రదేశానికి తరలిస్తాం. – శ్రీనివాస్‌రావు, ఏఈ ఇబ్రహీంపట్నం.

? ఆదిభట్ల పురపాలిక పరిధిలోని కొంగరకలాన్‌లో దోమల బెడద ఎక్కువగా ఉంది. సమస్య పరిష్కరించండి.

✓ ఫాగింగ్ నిర్వహించి దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం. – బాలకృష్ణ, కమిషనర్, ఆదిభట్ల పురపాలిక

? కందుకూరు ప్రాథమిక పాఠశాల సమీపంలో యాచారం వెళ్లే రోడ్డు పక్కన అక్కడి ప్రజలు చెత్త వేస్తుండటంతో ఆ ప్రాంతం అపరిశుభ్రంగా మారుతోంది. – శ్రీకాంత్ కందుకూరు

✓ చెత్తను తొలగించేలా చర్యలు చేపడతాం. – సరిత, ప్రత్యేకాధికారి, ఎంపీడీఓ, కందుకూరు

? జాపాల - మంచాల రహదారి పనులు నత్తనడకన సాగుతున్నాయి. –శ్రీనివాస్, మంచాల

✓ పనులు త్వరగా పూర్తి చేస్తాం. – మల్లారెడ్డి(ఏఈ) మంచాల

? నాదర్‌గుల్ వెంకటేశ్వర కాలనీలో వీధి దీపాలు వెలుగుతున్నాయి. – వినయ్‌కుమార్, నాదర్‌గుల్

✓ వెంటనే తగు చర్యలు తీసుకుంటాం. – జి.ఇంద్రసేన, కార్పొరేటర్, నాదర్‌గుల్

స్పందనకు వందనం

మురుగు సమస్యకు మోక్షం

ఆర్కేపురం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ నగర్‌లోని శివపురి కాలనీ రోడ్డు నం-1లో మ్యాన్‌హోల్ పొంగుతోందని గురువారం 'ఈనాడు'లో వెలువడిన కథనానికి జలమండలి మేనేజర్ సురేష్ స్పందించారు. వెంటనే మరమ్మతులు చేయించారు.

గౌతమ బుద్ధుడి మార్గాన్ని అనుసరిద్దాం


తలకొండపల్లిలో బుద్ధుని విగ్రహం వద్ద నాయకులు

తలకొండపల్లి, న్యూస్‌టుడే: తలకొండపల్లి మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో శుక్రవారం బౌద్ధ ధమ్మ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో బుద్ధుడికి నివాళి అర్పించారు. మూడు రోజుల పాటు ధమ్మ ప్రచారం నిర్వహిస్తున్నట్లు నాయకుడు కిరణ్‌పూలె తెలిపారు. గౌతమ బుద్ధుడి మార్గాన్ని అనుసరిద్దామని, బౌద్ధాన్ని రక్షిద్దామని ఆయన పిలుపునిచ్చారు.

దసరా పండుగ ప్రశాంతంగా జరపాలి: సీఐ

మంచాల, న్యూస్‌టుడే: దసరా పండగను గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మంచాల సీఐ మధు కోరారు. శనివారం మంచాల ఠాణాలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. దసరా వేడుకల్లో డీజేలకు అనుమతి లేదన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. యువత గంజాయి మత్తుకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు.



జయ జయహే మహిషాసురమర్దిని


నందివనపర్తిలో మహిషాసుర మర్దినిగా జ్ఞానసరస్వతి


మహేశ్వరంలో రాజరాజేశ్వరీదేవి


కొంగర రావిర్యాలలో ఎల్లమ్మదేవి

న్యూస్‌టుడే బృందం: మండల కేంద్రాలతోపాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం అమ్మవారిని మహిషాసుర మర్దినిగా అలంకరించి పూజలు చేశారు. ఇబ్రహీంపట్నంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపం వద్ద ఎమ్మెల్యే, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఛైర్మన్ కప్పరి స్రవంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూజలో పాల్గొన్నారు. మైసిగండి శివాలయంలో నిర్వహించిన హోమంలో తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు రాఘవేందర్, ఫౌండర్ ట్రస్టీ లక్ష్మీశిరోళీ, ఈవో స్నేహలత పాల్గొన్నారు. నాదర్‌గుల్‌లోని సాయిబాబా ఆలయంలో ప్రతిష్ఠించిన అమ్మవారికి నవరాత్రులు వివిధ రూపాల్లో అలంకరించి పూజలు చేశారు. యాచారం మండలం నందివనపర్తి జ్ఞానసరస్వతి ఆలయంలో చదువుల తల్లిని మహిషాసుర మర్దినిగా అలంకరించారు. వివిధ ఆలయాలు, కాలనీ అసోసియేషన్ల ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు.


ఇబ్రహీంపట్నంలో పూజలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి


మీర్‌పేట జనప్రియ మహానగర్ పోచమ్మ ఆలయంలో..


గ్రీన్‌హిల్స్ కాలనీ మండపంలో ఎమ్మెల్యే సబితారెడ్డి, అరవింద్ శర్మ


ఆమనగల్లు మండలం మంగలపల్లిలో దుర్గామాతకు పూజలు


దేవునిపడకల్‌లో దుర్గామాత పూజలో కాసు శ్రీనివాస్‌రెడ్డి


లోయపల్లిలో దుర్గమాత వద్ద నాయకులకు సన్మానం


మైసిగండి శివాలయంలో హోమం


ఆమనగల్లు మార్కేండేయస్వామి ఆలయంలో కుంకుమార్చన


నాదర్‌గుల్‌లో..


సింహ వాహనంపై కొత్తపేట వీరలక్ష్మి అమ్మవారు





వైభవంగా శరన్నవరాత్రోత్సవాలు


ప్రత్యంగిరాలయంలో దేవసేన, రజిత, చిత్రంలో మునిపల్లె శ్రీనివాస్ దంపతులు

ఆర్కేపురం, న్యూస్‌టుడే: ఆర్కేపురంలోని కుర్తాళం పీఠానికి చెందిన ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మవారిని తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన, సినీ నటి రజిత, ఆర్కేపురం కార్పొరేటర్ రాధారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్, సువర్ణలత దంపతులు వారికి అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. అనంతరం బాలపూజ, సువాసిని పూజ చేపట్టారు. శనివారం విజయదశమి సందర్భంగా ఉదయం 10.30కు మహా పూర్ణాహుతి, సాయంత్రం ఆరు గంటలకు శమీ పూజ ఉంటాయని తెలిపారు.

షూటింగ్ బరి.. పతకంపై గురి

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రం పరిధి జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీకి చెందిన కిక్కిర మణిశంకర్‌యాదవ్ డిగ్రీ చదువుతున్నాడు. మరోవైపు నాలుగేళ్లుగా కఠోర సాధనతో పిస్టోల్ షూటింగ్‌లో ప్రావీణ్యం సాధించాడు. అంతర్జాతీయ షూటర్, ఇన్‌స్పెక్టర్ అల్లూరి ప్రసన్నకుమార్ పర్యవేక్షణలో శిక్షణ పొంది మరింత రాటుతేలాడు. ఈ క్రమంలో జూన్‌లో సాట్స్ షూటింగ్ రేంజ్ గచ్చిబౌలిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 10 మీటర్ల పిస్టోల్ షూటింగ్‌లో 326.5 పాయింట్లు సాధించి రాణించాడు. దీంతో 15వ సౌత్ జోన్ నేషనల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 13 నుంచి తమిళనాడులో జరిగే షూటింగ్ పోటీల్లో రాష్ట్రం నుంచి పాల్గొనే అవకాశం దక్కడంతో జాతీయ పోటీల్లో విజయంపై గురిపెట్టాడు.

ఉప్పల చారిటబుల్ ట్రస్టు సేవలు చిరస్మరణీయం

తలకొండపల్లి, న్యూస్‌టుడే: తలకొండపల్లి మండలంలో ఉప్పల చారిటబుల్ ట్రస్టు నుంచి అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని మాజీ సర్పంచి లలిత, జోతయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ శేఖర్‌యాదవ్ అన్నారు. ట్రస్టు ఛైర్మన్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ 12 గ్రామాల్లో నీటి శుద్ధికేంద్రాలు, 1100 కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం, 500 మంది నిరుపేద పిల్లలను చదివిస్తున్నారని వివరించారు. వర్షాకాలంలో విషజ్వరాలు వ్యాపించకుండా ఉచిత వైద్యశిబిరాలను ట్రస్టు నుంచి ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

వాహన పూజలతో గండిమైసమ్మ ఆలయం వద్ద సందడి

అబ్దుల్లాపూర్‌మెట్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విజయదశమి పండగకు ప్రతి ఒక్కరూ ఆయుధ పూజలతో పాటు వాహన పూజలకు ప్రాధాన్యం ఇస్తారు. ఈ క్రమంలో విజయదశమికి ఒక రోజు ముందే వాణిజ్య సముదాయాలు, కర్మాగారాల్లో పెద్దఎత్తున ఆయుధ పూజల్లో నిర్వాహకులు, కార్మికులు పాల్గొని అమ్మవారిని కొలిచారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని ప్రాంతాల్లో శుక్రవారం ఆయుధ పూజలతో పాటు, ప్రముఖ గండిమైసమ్మ ఆలయం వద్ద వాహన పూజలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నారు. లారీలు, బస్సులతో పాటు కార్లు, ద్విచక్ర వాహనాలకు పూజలు చేయించటం కనిపించింది.

నూతన సీఐకి సత్కారం


సీఐ మధును సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మంచాల, న్యూస్‌టుడే: మంచాల సీఐగా బాధ్యతలు స్వీకరించిన మధును శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఎస్సై లాలయ్య, ఏఎస్సై సతీష్ నాయకులు బుగ్గ రాములు, మాదగొని జంగయ్య, రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





తాగునీటి కష్టాలకు తెర!

- గ్రామాల్లో సహాయకుల ఎంపిక
- తర్ఫీదు ఇచ్చి బాధ్యతల అప్పగింత



మహేశ్వరంలో మంచినీటి సహాయకులకు శిక్షణ..



స్టార్టర్, మోటార్ మరమ్మతుల గురించి వివరిస్తున్న మాస్టర్ ట్రైనీ

మహేశ్వరం, కందుకూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ప్రతి గ్రామానికీ ఒక బహుళ నైపుణ్యం కలిగిన సహాయకుడిని (పెద్ద పంచాయతీలకు ఇద్దరు) ఎంపిక చేసి వారికి నాలుగు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'నల్ జల్ మిత్ర' పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. శిక్షణ పొందిన సహాయకులు నెలలో మూడుసార్లు తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయడం, పైపులైన్లకు మరమ్మతులు చేపట్టడంతో పాటు గ్రామస్థుల సమక్షంలో నీటి పరీక్షలు చేయాలి. బోర్లు, మోటార్లు పాడైతే అదేరోజు మరమ్మతులు చేపట్టాలి. మహేశ్వరం, కందుకూరు, శంషాబాద్ మండలాల పరిధిలో మొత్తం 96 గ్రామాలకు చెందిన నైపుణ్య సహాయకులకు శిక్షణ ఇస్తున్నారు. సెప్టెంబరు 23 నుంచి అక్టోబరు 19 వరకు విడతల వారీగా మండల కేంద్రాల్లో శిక్షణ కొనసాగనుంది.

శిక్షణ ఇలా.. చేతి పంపులు, బోర్ల మరమ్మతులు, సింగిల్, త్రీఫేజ్ మోటార్ల నిర్వహణ, నల్లాల మరమ్మతులు, పైపులైన్ల లీకేజీ మరమ్మతులు, కొత్తవి అమర్చడం, నీటి నాణ్యత పరీక్షలు, నిరుపయోగంగా ఉన్న చేతి పంపులు గుర్తించడం, వాటిని బాగు చేసి ఉపయోగంలోకి తీసుకురావడంతో పాటు విడి భాగాలపై వీరికి పూర్తి అవగాహన కల్పిస్తున్నారు. బోరు మోటార్ల పనితీరుతో పాటు స్టార్టర్, ఫీజు పోతే మరమ్మతులు చేయడం, లీకేజీ పైపులను తొలగించడం, కొత్తవి ఏర్పాటు చేయడం, పగిలిన పైపులను అతికించడం, నీటి కిట్ల వినియోగంపై వీరికి శిక్షణ ఇస్తున్నారు.

త్వరితగతిన సమస్యల పరిష్కారం: జగన్మోహన్‌రెడ్డి, మిషన్ భగీరథ, డీఈ



గ్రామాల్లో చోటుచేసుకుంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించాలంటే ఇప్పటి వరకు మండల కేంద్రంలో అందుబాటులో ఉన్న ఇద్దరు వ్యక్తులు మాత్రమే రావాల్సి వచ్చేది. ఈ తరుణంలో చాలా రోజుల వరకు సమస్యకు పరిష్కారం లభించేది కాదు. దీనిని అధిగమించేలా ఏర్పాటు చేస్తున్న ఈ సహాయకులతో తాగునీటి సమస్యలు త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉంటుంది. ప్రజలకు సురక్షిత తాగునీటిని సరఫరా చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయం.

తుల్జాభవానీ ఆలయం ప్రారంభం



ఆమనగల్లు సాకిబండతండ ఆంజనేయస్వామి ఆలయంలో నాయకులు

ఆమనగల్లు, న్యూస్‌టుడే: ఆమనగల్లు పురపాలక సంఘం పరిధిలోని సాకిబండతండాలో శుక్రవారం తుల్జాభవానీ ఆలయాన్ని ప్రారంభించారు. జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, పురపాలక సంఘం ఛైర్మెన్ రాంపాల్‌నాయక్, వైస్ ఛైర్మన్ దుర్గయ్య ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. కౌన్సిలర్ చెన్నకేశవులు, నాయకులు నర్సింహా, రవిరాథోడ్, బాలు, శేఖర్, గోపాల్, వినోద్, మణిపాల్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

ఉప్పల్, న్యూస్‌టుడే: ఉప్పల్‌లోని శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు సందడిగా సాగుతున్నాయి. దసరా, బతుకమ్మను పురస్కరించుకొని గురువారం జయంతి నారాయణ శిష్య బృందం కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. కళాకారులు సాత్విక, నైవేద్య, తేజస్వి, ధన్విత, శ్రీనిధి, నిఖిల చాందిని, సృజన, భవ్య, స్వాతి, ఆరాధ్య, తదితరులు గణపతి స్తుతి, మండూక శబ్దం, అంశాలపై చక్కటి నృత్యాలను ప్రదర్శించారు.

ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు: కలెక్టర్



శశాంక

ఆదిభట్ల, న్యూస్‌టుడే: రంగారెడ్డి జిల్లా ప్రజలకు కలెక్టర్ శశాంక విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకొనే విజయ దశమి వేడుకను ఇంటిల్లిపాదీ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

మత్తుకు అలవాటైతే జీవితం చిత్తు



మాట్లాడుతున్న ఏసీపీ రాజు, చిత్రంలో సీఐ శంకర్‌కుమార్, వెంకట్‌రెడ్డి తదితరులు

యాచారం, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు హెచ్చరించారు. యాచారం మండలం నందివనపర్తి జ్ఞానసరస్వతి ఆలయం వద్ద శుక్రవారం రాత్రి డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ పాల్గొని మాట్లాడారు. ఆలయ వ్యవస్థాపకుడు సదా వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువతరాన్ని దారి మళ్లించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైందని పేర్కొన్నారు. గంజాయి వినియోగం ఈ ప్రాంతంలో అధికంగా ఉందని దాన్ని పూర్తిగా అరికట్టడానికి యువత సహకరించాలని కోరారు. సీఐ శంకర్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహేశ్వరం

• మహేశ్వరం • ఇబ్రహీంపట్నం • కల్వకుర్తి



పెన్సిల్ గీతల్లో కనకదుర్గమ్మ



యాచారం మండలం మేడిపల్లి నక్కర్త గ్రామానికి చెందిన **గౌర అభిలాష్** సీవీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. నాన్న వెంకటయ్య రైతు. తండ్రి చిన్న చిన్న బొమ్మలు గీయడం గమనించి దానినే హాబీగా ఎంచుకున్నాడు. ఇప్పటికి ఇరవైకి పైగా చిత్రాలు గీసి శెభాష్ అనిపించుకున్న ఇతడు దసరా సందర్భంగా కనకదుర్గమ్మ బొమ్మను గీసి శుక్రవారం ప్రదర్శించాడు. పొద్దంతా పొలం పనులు చేసి మూడు రాత్రులు శ్రమించి రంగుల పెన్సిళ్లతో బొమ్మ గీసినట్లు చెప్పాడు. **– న్యూస్‌టుడే, యాచారం**

దసరా వేడుకల్లో దత్తన్న



శంషాబాద్, న్యూస్‌టుడే: శంషాబాద్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో దసరా వేడుకల్లో భాగంగా శనివారం రాత్రి నిర్వహించిన రంగ్‌తాలి కార్యక్రమానికి హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరయ్యారు. అగర్వాల్ సమాజం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దాండియా ఆట పాటలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ.. దేవి శరన్నవరాత్రుల వేడుకలు భారత దేశానికే ప్రతీక అన్నారు.

నిత్య హోమం..
కుర్తాళం పీఠం ప్రత్యేకం

ఆర్కేపురం, న్యూస్‌టుడే: మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురంలోని కుర్తాళం పీఠంలో ఆదిపరాశక్తి ప్రత్యంగిరా పరమేశ్వరీమాత శరన్నవ రాత్రోత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి 18 ఏళ్ల క్రితం ఇక్కడ అమ్మవారిని ప్రతిష్ఠించారు. నాటి నుంచి దేదీప్యమానంగా ప్రత్యంగిరా అమ్మవారు పూజలందుకుంటున్నారు. ఇక్కడ భక్తులే నేరుగా హోమాలు చేసుకోవచ్చు.



ఆర్కేపురంలోని కుర్తాళం పీఠంలో హోమం నిర్వహిస్తున్న అర్చకులు

వారాహి ప్రత్యంగిరా దేవి దయతో..

ప్రత్యంగిరా అమ్మవారిపై భక్తులకు అపార నమ్మకం. ఇక్కడి అమ్మవారిని కొలిస్తే సర్వరోగాలు, సమస్త పీడలు తల్లి ఆశీర్వాదంతో తొలగిపోతాయని విశ్వాసం. కొంగుబంగారంగా విలసిల్లే అమ్మవారి దయతో భక్తులకు ఐశ్వర్యం కలుగుతుందని ప్రగాఢంగా నమ్ముతారు. శత్రుసంహారిణిగా అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచిన వారికి ఆ తల్లి ఆశీస్సులు అందిస్తుందని భక్తుల నమ్మకం.

ప్రత్యేకతలెన్నో..:



ప్రత్యంగిరా అమ్మవారు

ప్రత్యంగిరా ఆలయంలో జరిగే అమ్మవారి శరన్నవ రాత్రులు, బ్రహ్మోత్సవాలకు పలు రాష్ట్రాల నుంచి భక్తులు విచ్చేస్తారు. ఉత్సవాల్లో పాల్గొని మొక్కులు తీర్చుకొని అమ్మవారి ఆశీస్సులు పొందుతారు. అమ్మ వారి దర్శన భాగ్యం శుభకరమని భావించి ఏటికేడాది వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఆలయం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది.

రోజూ విశేష హోమాలు..

ఈ ఆలయంలో జరిగే హోమాలు ఎంతో ప్రతీతి. ఎండు మిరపకాయలు, మిరియాలు, తిప్పతీగ, ఉప్పు, ఆవాలు, నువ్వులు, నెయ్యి తదితర విశేష పదార్థాలతో లక్ష్మీగణపతి, కాలభైరవ, భగళాముఖి, వారాహి ప్రత్యంగిరా హోమాలు ప్రతినిత్యం జరుగుతాయి. అమావాస్య, పౌర్ణమి రోజుల్లో హోమాలకు ఎంతో విశిష్టత ఉండటంతో విదేశీయులు, సినిమా, రాజకీయ, వ్యాపార తదితర రంగాల ప్రముఖులు హాజరవుతుంటారు.

కొలువైన దేవతామూర్తులు

ఇక్కడి మందిరంలో వారాహిదేవి, రాధాకృష్ణులు, నాగేంద్రుడు, దశమహా విద్యా దేవతలు, గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, ఆంజనేయుడు, దత్తాత్రేయుడు, సాయిబాబా, అయ్యప్పస్వామి, కాలభైరవుడు, సరస్వతీదేవి తదితర దేవతామూర్తులను దర్శించుకోవచ్చు.

ఆలయం ఎక్కడ..


విక్టోరియా మెమోరియల్ మెట్రో స్టేషన్‌కి దగ్గరలోని టెలిఫోన్ కాలనీ కమాన్ లోపలికి ప్రవేశించి రెండు కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తే ఆలయానికి చేరుకోవచ్చు.

చుక్కాపూర్ కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నిక

తలకొండపల్లి, న్యూస్‌టుడే: తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామ కాంగ్రెస్ కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏ.రాజలింగం, ఉపాధ్యక్షులుగా రాజేశ్వర్‌రెడ్డి, రఘు, ప్రధానకార్యదర్శిగా నర్సింహ, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఖాజాపాషాతో పాటు సభ్యులను ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ నాయకులు యాదయ్య, శంకర్‌జీ, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, పర్వతాలు తెలిపారు.

దశకంఠుడి దహనం..
ఎంతో విశిష్టం

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: దసరా ఉత్సవాల్లో భాగంగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గండిచెరువు గ్రామంలోని వేడుకలకు ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడ ఎంతో విశిష్టమైన శ్రీగోదాసమేత రంగనాథస్వామి ఆలయం కొలువై ఉండటంతో పాటు.. ఏటా దసరా ఉత్సవాలు కనులపండువగా జరుగుతాయి. విశేషంగా చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా దశకంఠుడి దహన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. గ్రామ సర్పంచిగా ఉండే వారి ఆధ్వర్యంలో ఈ వేడుకలు కొనసాగుతా యి. భారీ దశకంఠుడి ప్రతిమ దహనాన్ని కోలాహలంగా నిర్వహించి మంచి ముందు చెడు దహించుకుపోవాలనే సందేశం చాటుతారు. పెద్ద ఎత్తున జరిగే ఈ కార్యక్రమానికి గ్రామస్థులంతా తరలివస్తారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో దశకంఠుడి దహనం జరిగే ఏకైక గ్రామంగానూ పేరు ఉంది. వేడుకల్లో ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.



గండిచెరువు గ్రామంలో దసరా ఉత్సవాల్లో దహనానికి ఏర్పాటు చేసే దశకంఠుడి ప్రతిమ

సందేశం పంచేలా..: చెడు ఎప్పటికైనా ఓటమి చెందాల్సిందేనని, మంచికి విజయం నిశ్చయమని చెప్పే లా దశకంఠుడి దహనం నిర్వహిస్తామని గ్రామస్థులు పేర్కొంటారు. రెండు దశాబ్దాలుగా భారీ రాక్షస దహనం ప్రత్యేకంగా నిలుస్తోందని చెబుతారు. ముఖ్యంగా చిన్నారులకు చెడు అనేది పెద్ద రాక్షసత్వమని తెలిసేలా, మంచి ముందు అది దహించుకు పోతుందనే సందేశాన్ని అందిం చేలా నిర్వహించడం గమనార్హం.

చారిత్రక ఆలయం.. దసరా వైభవం

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: నాలుగు శతాబ్దాలకుపైగా ఘన చరిత్ర కలిగిన ఆలయం.. కోదండరామచంద్రస్వామి కొలువైన ఈ ఆలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఎంత ఘనంగా జరుగుతాయో.. అంతే విశేషంగా దసరా సమయంలో శ్రీదేవీ శరన్నవరాత్రి పూజలు నిర్వహిస్తారు. చరిత్రాత్మక ఆలయం కావడంతో భక్తులు భారీ సంఖ్యలో వచ్చి దేవతామూర్తుల ఆశీర్వాదం పొందుతుంటారు.



అమ్మవారికి విశేష పూజలు

ఆధ్యాత్మికతకు నెలవు : అబ్దుల్లాపూర్‌మెట్ సమీపంలోని కవాడిపల్లి గ్రామంలో కోదండ రామచంద్రస్వామి ఆలయం భక్తుల కొంగుబంగారంగా పేరుగాంచింది. శ్రీరామ నవమి ఉత్సవాల వేళ ఇక్కడ జరిగే కల్యాణం తిలకించేందుకు నగరంతో పాటు పలు ప్రాంతాల నుంచి వేలాది మంది వస్తుంటారు. కొండపై కొలువైన స్వామి కొవెల ప్రాంగణం ప్రశాంతతకు, ఆధ్యాత్మిక వాతావరణానికి నిలయంగా భాసిల్లుతోంది. ప్రాంగణంలో అష్టలక్ష్మీ అమ్మవారి ఆలయం సైతం ఉండటంతో శరన్నవరాత్రి వేళ జరిగే పూజలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అమ్మవారిని ఒక్కోరోజు ఒక్కో రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. చుట్టు పక్కల ప్రాంతాలతో పాటు నగరం నుంచి కూడా భక్తులు వస్తారు.



కవాడిపల్లిలో కోదండరామచంద్రస్వామి ఆలయం

విభిన్న వేదికలు.. వినూత్న వేడుకలు

ఆకట్టుకునేలా దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు

దసరా సంబరాలకు నగరం సిద్ధమైంది... వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలవాలని పలు ఈవెంట్‌ సంస్థలు, ఉత్సవ సమితులు వినూత్న కార్యక్రమాలకు రూపకల్పన చేశాయి. హోటళ్లు, ఫంక్షన్‌హాళ్లు, ఖాళీ మైదానాలను వేదికలుగా సిద్ధం చేస్తున్నారు. రావణదహనం, పాలపిట్ట, జమ్మి బంగారాన్ని ఇచ్చి పుచ్చుకుంటూ అలయ్‌.. బలయ్‌, దాండియా తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ఈసారి కూడా హైదరాబాద్‌ బెంగాలీ సమితి (హెచ్‌బీఎస్‌) వినూత్న కార్యక్రమాలతో వేడుకలు నిర్వహిస్తున్నట్టు ప్రకటించింది.

నగరమంతా దాండియా

నగరంలో అనేక చోట్ల దాండియా వేడుకలు ప్రారంభమయ్యాయి. ఢోలా రే ఢోలా, నవరాత్రి ఉత్సవ్‌, దాండియా నైట్స్‌, దాండియా మహోత్సవ్‌, డిస్కో దాండియా, సెలెబ్రిటీ దాండియా, నవకర్‌ నవరాత్రి ఉత్సవ్‌, రంగ్‌ధాలీ దాండియా నైట్స్‌, దాండియా మస్తీ, గార్డెన్‌ ఆఫ్‌ గార్బా, రంగ్‌ రాత్రి తదితర పేర్లతో ఈవెంట్లు నిర్వహిస్తున్నారు. హెచ్‌ఐసీసీ, బేగంపేట్‌ హాకీ స్టేడియం, ఉప్పల్‌ మున్సిపల్‌ స్టేడియం, చిరాన్‌ఫోర్ట్‌తో పాటు ప్రముఖ హోటళ్లు దాండియా వేడుకలకు వేదికలయ్యాయి. భారీ స్థాయిలో పండగ వేడుకల్ని నిర్వహిస్తున్న చోట అన్నప్రసాదాలు ఏర్పాటు చేస్తున్నారు. రకరకాల వంటకాలు ఉంటున్నాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో షాపింగ్‌ చేసుకోవచ్చు. ఊర్లో జాతరలో దుకాణాల మాదిరి రకరకాల ఫుడ్‌ స్టాల్స్‌ ఉంటున్నాయి.



హెచ్‌బీఎస్‌ ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌ స్టేడియంలో..

నగరంలోనే పురాతనమైన, అతిపెద్ద బెంగాలీ సాంస్కృతిక సంస్థ హెచ్‌బీఎస్‌ ఎన్టీఆర్‌ స్టేడియం వద్ద ఆరు రోజుల దుర్గాపూజ వేడుకలను ప్రారంభించింది. అక్టోబర్‌ 8న పంచమి నాడు ప్రారంభమైన ఈ వేడుకలు అక్టోబర్‌ 13న దశమితో ముగుస్తాయి. సంస్కృతి ఉట్టిపడేలా 83వ దుర్గాపూజను నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. పురాతన గ్రంథాల్లో పేర్కొన్న ఆచారాలను పాటిస్తూ నిత్యం పూజలు చేస్తారు. ఐటీ ఉద్యోగులు, వ్యాపారులు, డీఆర్‌డీవో, రక్షణ రంగం, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే వారు అనేక మంది ఈ సమితిలో సభ్యులుగా ఉన్నారు. వీరంతా ఆరు రోజుల కార్యక్రమాల్లో తప్పనిసరిగా పాల్గొంటారు. అత్యంత పవిత్రమైన అష్టమి రోజున పుష్పాంజలితో పూజ ప్రారంభమవుతుంది. తర్వాత సంధి పూజ చేస్తారు.



● అబిడ్స్‌లోని మురళీధర్‌బాగ్‌ మహాలక్ష్మి ఆలయం అతి పురాతనమైంది. ఇక్కడ జరిగే వేడుకలకు వేలాదిగా తరలి వస్తుంటారు. నాంపల్లి ఎగ్జిబిషన్‌ మైదానంలో రాజస్థానీ ప్రగతి సమాజ్‌ ఆధ్వర్యంలో రామాయణ్‌ మేళా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. విజయదశమి రోజున రకరకాల వేషధారణలతో ప్రదర్శనలు కట్టిపడేస్తాయి. రావణదహనం, శ్రీరాముడి పట్టాభిషేకం వంటి ఘట్టాలు వీక్షకులకు మంచి అనుభూతిని కలిగిస్తాయి. ఈ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరవుతారు. సుమారు 20వేల మంది ఇందులో పాల్గొంటారు.

ఈనాడు, హైదరాబాద్‌

గుడిమల్కాపూర్‌లో పూల దొంగలు

మెహిదీపట్నం: గుడిమల్కాపూర్‌ పూలమార్కెట్‌లో ప్రజలు కొనుగోలు చేసిన పూలసంచులు శుక్రవారం క్షణాల్లో మాయమయ్యాయి. మార్కెట్‌ ఆవరణలోనే కాకుండా బయట, మార్కెట్‌ వెనక పార్కు చేసిన ఆటోలు, ఇతర వాహనాల్లోని పూల సంచులు చోరీకి గురయ్యాయి. జోగిపేట్‌పల్లికి చెందిన రాంబాబు 50 కిలోల బంతిపూలు కొనుగోలు చేసి ఆటోలో పెట్టి.. చేమంతి పూలు తీసుకొచ్చేసరికి ఆటోలోని బంతిపూలు కనిపించలేదు. ఓ వ్యక్తి ఆటోలోంచి చోరీ చేస్తున్న దృశ్యం సీసీ కెమెరాలో కనిపించింది. కామారెడ్డికి చెందిన పరశురాం మార్కెట్‌లో పూలను బైక్‌పై పెట్టి పక్కకు తిరిగి చూడగానే సంచి కనిపించలేదు. ఆత్మకూరుకు చెందిన చిరు వ్యాపారి కొనుగోలు చేసిన బంతి, చేమంతి మాయమయ్యాయి. నాలుగు రోజులుగా దాదాపు 50-60 మందికి చెందిన పూలు ఎత్తుకెళ్లారని విక్రేతలు తెలిపారు. దాదాపు టన్ను పైగా బంతిపూలు అపహరణకు గురయ్యాయి.

దసరా వేళ బందీ అవుతున్న రాష్ట్రపక్షి



ఈనాడు, హైదరాబాద్‌: స్వేచ్ఛగా తిరగాల్సిన రాష్ట్రపక్షి పాలపిట్ట పంజరాల్లో బందీ అవుతోంది. విజయదశమి రోజున దీనిని చూస్తే మంచి జరుగుతుందని, విజయాలు వరిస్తాయన్న నమ్మకాన్ని కొందరు సొమ్ము చేసుకుంటుండడంతో వాటి సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. రాజధాని పరిధిలోని మూడు జిల్లాల్లో సంచరిస్తున్న అతి ప్రాధాన్యమున్న 104 పక్షి జాతుల్లో పాలపిట్ట ఒకటి. ఈ జిల్లాల పరిధిలో గత ఏడాది 400 పాలపిట్టలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 300లకు పడిపోయినట్లు బర్డింగ్‌పల్స్‌ సంస్థ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాలపిట్ట పక్షుల సంఖ్య తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తోందని స్టేట్‌ ఆఫ్‌ ఇండియా బర్డ్స్‌ నివేదిక వెల్లడించింది. ప్రస్తుతం ఇది ఐయూసీఎన్‌ రెడ్‌ లిస్టులో ఉందని, ఈ పక్షి జాతిని కాపాడుకోకపోతే ఈ సంఖ్య మరింతగా తగ్గే అవకాశం ఉందని పేర్కొంది. విజయదశమి రోజున రావణదహనం, జమ్మి బంగారం ఇచ్చిపుచ్చుకునే ప్రదేశాల్లో, 'అలయ్‌ బలయ్‌' ఇచ్చుకునే చోట పంజరాల్లో ప్రదర్శిస్తూ కొందరు జేబులు నింపుకొంటున్నారు. స్వేచ్ఛగా తిరగాల్సిన వీటిని పంజరాల్లో బంధించడంతో సరిగా ఆహారం, నీరు తీసుకోక డిప్రెషన్‌తో చనిపోతున్నాయి.

బంధిస్తే జరిమానా, జైలుశిక్ష..

పాలపిట్టలు వన్యప్రాణుల విభాగంలోని అటవీ చట్టం పరిధిలోకి వస్తాయి. వీటిని బంధించడం శిక్షార్హమైన నేరం. పాలపిట్టను బంధించినా, హింసించినా నాన్‌బెయిలబుల్‌ కేసు నమోదు చేస్తారు. మూడేళ్ల వరకు జైలు శిక్ష, రూ.25 వేల జరిమానా విధించే అవకాశం ఉంది.





ఉన్నది ఉన్నట్లు.. సహజత్వం ఉట్టిపడుతూ..

నగర సుందరీకరణలో భాగంగా ఎల్‌బీనగర్‌ కామినేని వంతెనకు కళాకారులు పక్షుల బొమ్మలు గీస్తున్నారు. తమవద్ద ఉన్న చిత్రాల ఆధారంగా ఉన్నది ఉన్నట్లు చిత్రీకరిస్తుండడంతో సహజత్వం ఉట్టిపడుతూ ఆకట్టుకుంటున్నాయి.

అగ్రవర్ణాల్లోని పేదల లెక్క తేల్చాలి



గుజ్జ సత్యం

కాచిగూడ: రాష్ట్రంలో చేపట్టనున్న సమగ్ర కులగణనలో భాగంగా.. అగ్రవర్ణాల్లోని పేదల లెక్కలు తేల్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్‌ చేశారు. సుమారు 60 రోజుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలవారీగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సర్వేకు జీవో జారీ చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. శుక్రవారం కాచిగూడలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డీఎస్సీ ఫలితాలలో ఈడబ్ల్యూఎస్‌ రిజర్వేషన్ల కారణంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల కన్నా తక్కువ మార్కులు వచ్చినా పలువురికి ఉద్యోగాలు లభించాయన్నారు. ఈడబ్ల్యూఎస్‌ రిజర్వేషన్లు సక్రమంగా అమలు కావాలంటే అగ్రవర్ణాల్లోని పేదలెందరో ప్రస్తుత సర్వేలోనే లెక్క తేల్చాలని ఆయన కోరారు.

పోలీసు అనుమతులిక సులభం



వివరాలు వెల్లడిస్తున్న సీపీ అవినాశ్‌ మహంతి. చిత్రంలో జాయింట్‌ సీపీ జోయల్‌ డేవిస్‌, అదనపు డీసీపీ రవిచందన్‌రెడ్డి

రాయదుర్గం, న్యూస్‌టుడే: వివిధ వేడుకల (ఈవెంట్స్‌) నిర్వహణ, గృహనిర్మాణం కోసం సెల్లార్‌ తవ్వకాలు తదితరాలకు నియంత్రిత పేలుళ్లు, సంగీత వేడుకలు, భారీ ఉత్సవాలు.. మారథాన్‌లు ఇలా ఏలాంటి వేడుకల నిర్వహణకైనా ఇక సైబరాబాద్‌ పోలీసుల నుంచి అనుమతులు తీసుకోవాలంటే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లోనే అనుమతి పత్రాలూ పొందే సౌలభ్యం అందుబాటులోకి వచ్చింది. సైబరాబాద్‌ పోలీస్‌ పర్మిషన్‌ మేనేజ్‌మెంట్‌ సిస్టమ్‌ (సీపీపీఎంఎస్‌) పేరుతో ఆన్‌లైన్‌ పోర్టల్‌ సేవలను జాయింట్‌ సీపీ జోయల్‌ డేవిస్‌తో కలిసి సీపీ అవినాశ్‌ మహంతి శుక్రవారం ప్రారంభించారు. కమిషనర్‌ మాట్లాడుతూ.. అనుమతుల కోసం జోన్‌, ఏసీపీ కార్యాలయాలు, ఠాణాలకు వెళ్లే వీల్లేకుండా సీపీపీఎంఎస్‌ ద్వారా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నిర్ణీత కాలంలో విచారణ ప్రక్రియ పూర్తి చేసి ఆన్‌లైన్‌లోనే అనుమతులు మంజూరు చేస్తామన్నారు. ఆన్‌లైన్‌లోనే అనుమతి పత్రాలను డౌన్‌లోడ్‌ చేసుకోవచ్చని చెప్పారు. మొదటి దశలో గృహనిర్మాణాలు, వివిధ తవ్వకాలకు నియంత్రిత పేలుళ్లు, కమర్షియల్‌, టికెట్‌ల ద్వారా నిర్వహించే ఈవెంట్‌లకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. మూడు నెలల్లో లౌడ్‌ స్పీకర్లు, మారథాన్‌, రన్‌, వాక్‌, సంగీత విభావరులు తదితర అన్ని పోలీస్‌ అనుమతుల కార్యక్రమాలకు ఆన్‌లైన్‌లోకి తీసుకొస్తామన్నారు. ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు ఫారం, రుసుం వివరాలూ ఉంటాయని తెలిపారు. దరఖాస్తు చేసుకున్నాక సంబంధిత అధికారుల వద్దకు అది చేరుకుంటుందని, అధికారి పరిశీలన, విచారణ చేపట్టి అనుమతి మంజూరు చేస్తారన్నారు. రాష్ట్రంలోనే తొలిసారి ఈ సౌలభ్యాన్ని అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. ఈ విధానంతో అనుమతులు మరింత సమర్థవంతంగా, వేగంగా, పారదర్శకంగా సాగుతాయని చెప్పారు. ఇందులో లోటుపాట్లు ఏమైనా ఉంటే దశలవారీగా పరిష్కరిస్తామన్నారు.

రూ.కోట్ల విలువైన జలమండలి భూమిపై కన్ను

ఆక్రమించే ప్రయత్నం.. అడ్డుకున్న అధికారులు

ఈనాడు, హైదరాబాద్‌: నగరంలో రూ.కోట్ల విలువైన భూమిని ఓ వ్యక్తి ఆక్రమించే ప్రయత్నం చేయడంతో శుక్రవారం జలమండలి అధికారులు, పోలీసులు అడ్డుకున్నారు. జలమండలి ఓఅండ్‌ఎం డివిజన్‌ నంబర్‌ 7లోని మహేంద్రహిల్స్‌ పరిధి సర్వే నం. 844/1లో బోర్డుకు అత్యంత విలువైన 8,072 చదరపు మీటర్ల భూమి ఉంది. తాజాగా ఈ స్థలాన్ని కాపాడుకునే ఉద్దేశంతో జలమండలి అధికారులు ఫెన్సింగ్‌కు సిద్ధమయ్యారు. స్థానిక వ్యక్తి అక్కడకు చేరుకొని ఆ భూమి తనదని, కంచె ఎలా కడతారని గొడవకు దిగాడు. అప్రమత్తమైన జలమండలి విజిలెన్సు బృందంపాటు మేనేజర్‌ ఇతర అధికారులు స్థలం వద్దకు వెళ్లి ఆరా తీశారు. అయినా సదరు వ్యక్తి ఆ భూమి మొత్తం తనదేనని వారితోనూ ఘర్షణకు దిగాడు. దీంతో అధికారులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు పరిశీలించి మారేడుపల్లి ఎమ్మార్వోతో మాట్లాడారు. ఆయన స్థలం వద్దకు వచ్చి రికార్డులను సరిచూశారు. ఆ స్థలం జలమండలిదిగా తేల్చి పోలీసులకు రికార్డులు అందించారు. దీంతో ఆ వ్యక్తిపై కేసు నమోదు చేశారు. జలమండలికి సంబంధించిన భూములు, స్థలాలను ఎవరైనా ఆక్రమించాలని చూస్తే...అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

ప్రజావాణికి 295 అర్జీలు



ప్రజల నుంచి వినతిపత్రాలు తీసుకుంటున్న డా.చిన్నారెడ్డి

సోమాజిగూడ: మహాత్మా జ్యోతిబాపులే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణికి 295 అర్జీలు అందాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకొని వినతి పత్రాలు స్వీకరించారు. అందిన అర్జీల్లో గృహనిర్మాణ శాఖ-90, మైనారిటీ సంక్షేమం-32, విద్యుత్‌-18, హోంశాఖ-10, ఇతర శాఖలకు 145 ఉన్నట్లు అధికారులు తెలిపారు.

బాణసంచా దుకాణాలకు తాత్కాలిక లైసెన్స్‌!

26 వరకూ డీసీపీ కార్యాలయంలో దరఖాస్తు

ఈనాడు, హైదరాబాద్‌: నగర పరిధిలో పక్కా అనుమతులు తీసుకున్నాకే బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేయాలని నగర సీపీ సీవీ ఆనంద్‌ శుక్రవారం తెలిపారు. ఈ నెల 31న దీపావళి సందర్భంగా నగరవ్యాప్తంగా బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో వ్యాపారులు, నిర్వాహకులు తమ పరిధిలోని డీసీపీ కార్యాలయంలో ఈ నెల 11 నుంచి 26వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

జలమండలిలో నకిలీ విజిలెన్సు

ట్యాంకర్‌ డ్రైవర్ల నుంచి వసూళ్లు



సాయికుమార్‌

ఈనాడు, హైదరాబాద్‌: జలమండలిలో నకిలీ విజిలెన్సు అధికారి అవతారమెత్తాడు ఓ యువకుడు. తాను విజిలెన్సు విభాగంలో పనిచేస్తున్నానని, అక్రమంగా ట్యాంకర్లను తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఫోన్‌ చేసి ఓ ట్యాంకర్‌ డ్రైవర్‌ను బెదిరించాడు. కేసు కాకుండా ఉండాలంటే రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్‌ చేశాడు. ఎట్టకేలకు పోలీసులకు చిక్కి కటకటాలపాలయ్యాడు. జలమండలి ఓఅండ్‌ఎం డివిజన్‌ జూబ్లీహిల్స్‌ సెక్షన్‌ పరిధిలో శుక్రవారం ఈ సంఘటన జరిగింది. వంశీకృష్ణ అనే వ్యక్తి జలమండలి ట్యాంకర్‌ నడుపుతున్నాడు. తాజాగా అర్రా సాయికుమార్‌ అలియాస్‌ సాయిరామ్‌ అనే వ్యక్తి తాను జలమండలి విజిలెన్సు విభాగంలో పనిచేస్తున్నానని, నిబంధనలకు విరుద్ధంగా ట్యాంకర్‌ పనిచేస్తోందని డబ్బులు డిమాండ్‌ చేశాడు. భయపడిన వంశీకృష్ణ తొలుత రూ.3 వేలు ఇచ్చాడు. జలమండలి విజిలెన్సు అధికారులు విచారణ చేపట్టగా . సాయికుమార్‌కు జలమండలితో సంబంధం లేదని తేలింది. ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేశారు.

డబ్బుల మాయలో పడి అయోమయం కావొద్దు



మాట్లాడుతున్న మల్టీ జోన్‌ 2 ఐజీ సత్యనారాయణ

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: సైబర్‌ నేరాల కట్టడికి ప్రత్యేక బృందాలు నియమించామని హైదరాబాద్‌ మల్టీ జోన్‌ 2 ఐజీ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన అమీన్‌పూర్‌ ఠాణాను సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. గ్రామీణ యువకులు, చిన్నారులు ఇళ్లల్లో డబ్బులు దొంగతనం చేసి ఆన్‌లైన్‌ గేమ్స్‌, జూదం ఆడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. సంగారెడ్డి జిల్లా సైబర్‌ నేరాల్లో నగదు రికవరీలో రాష్ట్రంలో మూడోస్థానంలో ఉందన్నారు. అత్యధిక కేసులు అమీన్‌పూర్‌లో నమోదు అవుతున్నాయని చెప్పారు. మూడేళ్లలో 456 సైబర్‌ కేసులు నమోదయ్యాయని తెలిపారు. చాలామంది కేసులు పెట్టడానికి ముందుకు రావడం లేదని, దీనిపై అవగాహన సదస్సులు పెద్దఎత్తున పెట్టనున్నామని తెలిపారు.

సుదీర్ఘ తనిఖీ: అమీన్‌పూర్‌ ఠాణాలో రికార్డులను ఐజీ సుదీర్ఘంగా పరిశీలించారు. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు అన్ని రకాల పత్రాలు తనిఖీ చేశారు. భూముల లావాదేవీల వ్యవహారాలపై ఎక్కువగా దృష్టి సారించారు.

సైబర్‌ మోసాలకు అడ్డుకట్ట



సలేహాను సత్కరిస్తున్న సీవీ ఆనంద్‌

నారాయణగూడ: సైబర్‌ పోలీసులు, బ్యాంకు అధికారులు సకాలంలో స్పందించి రెండు మోసాలకు అడ్డుకట్ట వేశారు. వేర్వేరు కేసుల్లో బాధితులకు సంబంధించిన రూ.19.50 లక్షలు కాపాడారు. డీసీపీ(సైబర్‌ క్రైమ్స్‌) ధారా కవిత, ఏసీపీ శివమారుతిలతో కలిసి సీపీ సీవీ ఆనంద్‌... బ్యాంకు అధికారిణి సలేహా, కానిస్టేబుల్‌ ఫిరోజ్‌లను శుక్రవారం సత్కరించారు.

● వారాసిగూడకు చెందిన శ్రీనివాస్‌ తన ఖాతాలోంచి రూ.9 లక్షలు బదిలీ చేయడానికి ఐసీఐసీఐ బ్యాంకుకు వెళ్లారు. డిప్యూటీ మేనేజర్‌ సలేహాకు అనుమానంవచ్చి సీసీఎస్‌ కానిస్టేబుల్‌ ఫిరోజ్‌ను సంప్రదించారు.ఆయన బాధితుడితో మాట్లాడి, డబ్బులు పంపించకుండా ఆపగలిగారు. ● అడిక్‌మెట్‌కు చెందిన నవీన్‌కుమార్‌ సైబర్‌ నేరగాళ్లకు రూ.11.50 లక్షలు బదిలీ చేయడానికి ఐసీఐసీఐ బ్యాంకుకు వెళ్లారు. డిప్యూటీ మేనేజర్‌ సలేహా, హెడ్‌ కానిస్టేబుల్‌ ఫిరోజ్‌లు గమనించి బాధితుడికి కౌన్సెలింగ్‌ ఇచ్చారు.

'గోసంరక్షణ'పై సినిమా తీయాలి

కాచిగూడ: దేశవ్యాప్తంగా గోవధ నిషేధంతోపాటు గోసంరక్షణను అమలుచేయాలని కోరుతూ సినిమా తీయాలని నిర్మాత అభిషేక్‌ అగర్వాల్‌(కాశ్మీర్‌ ఫైల్స్‌ ఫేమ్‌)కు తెలంగాణ గోసంరక్షణ సంస్థలు విజ్ఞప్తి చేశాయి. గోవధ జరగకుండా అన్ని రాష్ట్రాల్లోనూ ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరాయి. కార్తికేయ-2 సినిమా నిర్మాతగా అత్యుత్తమ తెలుగు చలనచిత్రం కేటగిరీలో జాతీయ పురస్కారాన్ని అందుకున్న ఆయన్ను శుక్రవారం కాచిగూడకు చెందిన తెలంగాణ లౌఫర్‌కౌ ఫౌండేషన్‌ ఛైర్మన్‌ జస్మత్‌పటేల్‌, ప్రాణిమిత్ర రమేష్‌ జాగిర్దార్‌ మెమోరియల్‌ ఫౌండేషన్‌ వ్యవస్థాపక కార్యదర్శి రితీష్‌ జాగిర్దార్‌, అఖిల భారత హిందూ మహాసభ జాతీయ కార్యదర్శి స్వామి కమలేష్‌ మహారాజ్‌, శశికళ, సూర్యప్రకాష్‌ తదితరులు సన్మానించి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.

అనాథలు కాదు.. కార్య సాధకులు



అనాథల కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న సరూర్‌నగర్‌ విక్టోరియా మెమోరియల్‌ హోమ్‌లోని విద్యార్థులు వీరంతా. సంక్రాంతైనా.. దసరా అయినా.. అన్నీ ఇక్కడే వీరికి. సొంతూళ్లు అంటే ఏవో తెలీదు. హాకీ సాధనలో భాగంగా భుజాలపై టైర్లు మోస్తూ క్రీడల్లో కఠోర సాధన చేస్తూ కనిపించారు. వీరికి ఎవరూ లేరనే ఆలోచన రాకుండా వారితో పాటు ఉంటూ క్రీడల్లో ప్రోత్సహిస్తున్నాడు వ్యాయామ ఉపాధ్యాయుడు రవి.

ఆర్థరైటిస్‌ను ముందే గుర్తిస్తే నయం చేయొచ్చు



జలవిహార్‌ వద్ద డా.బీరప్ప, వైద్యులు, వైద్య విద్యార్థులు

ఖైరతాబాద్‌, న్యూస్‌టుడే: ఆర్థరైటిస్‌ను ముందుగా గుర్తిస్తే నయం చేయవచ్చని, రోగిని సాధారణ స్థితికి తేవొచ్చని నిమ్స్‌ డైరెక్టర్‌ డా.బీరప్ప తెలిపారు. ప్రపంచ ఆర్థరైటిస్‌ దినం సందర్భంగా శుక్రవారం నెక్లెస్‌ రోడ్డులో ఇండియన్‌ రుమటాలజీ అసోసియేషన్‌ హైదరాబాద్‌ చాప్టర్‌ ఆధ్వర్యంలో అవగాహన నడక నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా రుమటాలజిస్టులు చాలా తక్కువ మంది ఉన్నారని, వ్యాధిని గుర్తించడంలో చాలా మంది ఆలస్యం చేయడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. జన్యుపరమైన లోపాల కారణంగా చాలా మందికి బాల్యంలో, యుక్త వయసులోనూ కీళ్ల వాతం వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. వ్యాధి లక్షణాలను గుర్తించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. అనంతరం ఆర్థరైటిస్‌తో బాధపడుతున్న వారికి మందులు అందజేశారు. నిమ్స్‌ రుమటాలజీ విభాగం డీన్‌ లీజా రాజశేఖర్‌, డాక్టర్‌ నర్సింహులు, డా.వరప్రసాద్‌ పాల్గొన్నారు.

ఆస్తిలో వాటా కోసమే.. శిశువు అపహరణ

సంగారెడ్డి అర్బన్‌, న్యూస్‌టుడే: సంగారెడ్డి జిల్లా ఆసుపత్రిలో శిశువును అపహరించిన కేసులో పోలీసులు నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్యగౌడ్‌ తెలిపిన వివరాలు.. సంగారెడ్డిలోని నాల్‌సాబ్‌గడ్డకు చెందిన రుక్సానాబేగం బార్కస్‌కు చెందిన మహ్మద్‌ సమీర్‌ను రెండో పెళ్లి చేసుకుంది. పిల్లలు పుట్టే అవకాశం లేదని, తన భర్త ఆస్తిలో వాటా దక్కదేమోనని ఆందోళన చెందింది. ఈ నెల 9న రుక్సానాబేగం, తల్లి సయిదాబేగం, చెల్లెళ్లు ముస్కాన్‌బేగం, జువేరియా ఫాతిమాలు కలిసి సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి శిశువును అపహరించారు. పట్టణ సీఐ భాస్కర్‌ బృందం సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా నలుగురిని గురువారం అరెస్టు చేశారు. అపహరణకు గురైన శిశువును తల్లిచెంతకు చేర్చారు.

చికెన్‌ ధరలు			
ఫాంరేటు	114-00	డ్రెస్డ్‌	197-00
రిటైల్‌	136-00	స్కిన్‌లెస్‌	224-00

బ్రిటిష్‌ సివిల్‌ సర్వీసెస్‌ విధాన అధికారిగా విజయలక్ష్మి గురులింగం



విజయలక్ష్మి గురులింగం

ఈనాడు,హైదరాబాద్‌: బ్రిటిష్‌ సివిల్‌ సర్వీసెస్‌ విధాన అధికారిగా నియమితులైన విజయలక్ష్మి గురులింగంనకు హైదరాబాద్‌ కేంద్రీయ విశ్వవిద్యాలయం అభినందనలు తెలిపింది. భారత్‌లో యూపీఎస్సీ తరహాలో బ్రిటిష్‌లో సివిల్‌ సర్వీస్‌ విభాగం విధులు నిర్వహిస్తోంది. ఈ విభాగంలో విజయలక్ష్మి గురులింగం అధికారిగా విధులు చేపట్టనున్నారు. విధానపరమైన నిర్ణయాల్లో భాగస్వామిగా వ్యవహరించనున్నారు. తమ పూర్వ విద్యార్థిని విజయలక్ష్మి మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని విశ్వవిద్యాలయం అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. కోయంబత్తూరుకు చెందిన విజయలక్ష్మి గురులింగం డిగ్రీ తర్వాత హైదరాబాద్‌ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని కాలేజ్‌ ఫర్‌ ఇంటిగ్రేటెడ్‌ స్టడీస్‌ విభాగంలో రెండేళ్ల క్రితం పీజీ పూర్తి చేశారు. అనంతరం లండన్‌ స్కూల్‌ ఆఫ్‌ ఎకనమిక్స్‌, పొలిటికల్‌ సైన్స్‌ విశ్వవిద్యాలయం నుంచి ఎమ్మెస్సీ(ఐఎస్‌పీ) పట్టా పొందారు. గతేడాది వేసవిలో లక్సెంబర్గ్‌లోని యూరోపియన్‌ ఇన్వెస్ట్‌మెంట్‌ బ్యాంక్‌ నిర్వహిస్తున్న స్థిరమైన ఆర్థికాభివృద్ధి అంశంపై శిక్షణ పొందేందుకు లండన్‌ స్కూల్‌ ఆఫ్‌ ఎకనమిక్స్‌ ఎంపిక చేసింది. ఆమె పలు విశ్వవిద్యాలయాల నుంచి ఉపకార వేతనాలే పొందారు.

విశ్వవిద్యాలయం విలువైన జీవిత పాఠాలు నేర్పింది : కేంద్రీయ వర్సిటీ విలువైన జీవిత పాఠాలను నేర్పిందని విజయలక్ష్మి అన్నారు. హెచ్‌సీయూలో చేరకముందు తన ప్రయాణం అనిశ్చితిగా ఉండేదని, ఇక్కడికి వచ్చాక ఆచార్యులందరూ ప్రోత్సహించారని, ముఖ్యంగా ఆచార్యులు సంజయ్‌ సుబోధ్‌, బి.వి.శర్మలు ఎన్నో విలువైన సూచనలు ఇచ్చారని, జాతీయ..అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు, సంస్థలతో హెచ్‌సీయూ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం.. వాటిలో అవకాశాలు లభించడంతో తన దృక్పథాన్ని మార్చేశాయని వివరించారు.

ఆర్థరైటీస్‌ పంజా



ఈ లక్షణాలు ఉంటే..

- ఆరు వారాల కంటే ఎక్కువ కాలం పాటు నిరంతర కీళ్ల నొప్పులు, వాపు.
- దీర్ఘకాలిక జ్వరం.
- ఎండ తగిలితే చర్మం మీద దద్దుర్లు రావడం.
- కీళ్ల నొప్పులు, నోటి పూత పదేపదే వేధించడం.
- బాగా బరువు తగ్గిపోవడం, ఆకలి లేకపోవడం.
- కళ్లు పొడిబారిపోవడం, నోరు, చర్మం పొడిగా మారడం.
- ఉదయం పూట 45 నిమిషాలు కంటే ఎక్కువ సేపు తీవ్రమైన వెన్ను లేదా మెడనొప్పి.
- కీళ్ల నొప్పులతో పాటు రక్తంలో యూరిక్‌ యాసిడ్‌ స్థాయిలు పెరగడం.
- తీవ్రమైన కండరాల బలహీనత, నొప్పులు.
- చిన్న పిల్లల్లో కీళ్ల నొప్పులు వేధించడం.

నేడు ప్రపంచ ఆర్థరైటిస్‌ నివారణ దినం

- పిల్లల నుంచి పెద్దల వరకు బాధితులే
- ముందే గుర్తించి చికిత్స చేయించుకుంటే మేలు

దుష్టమైన ఆర్థరైటిస్‌ వ్యాధి పంజా విసురుతోంది. వయసుతో సంబంధం లేకుండా పిల్లలు, పెద్దల్లో ఈ సమస్య కనిపిస్తోందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముందే గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా ఉపశమనం పొందవచ్చనని సూచిస్తున్నారు. నగరంలో ఆర్థరైటిస్‌ బాధితుల సంఖ్య పెరుగుతోందని వైద్యులు పేర్కొంటున్నారు. ఈ నెల 12న ప్రపంచ అర్థరైటీస్‌ నివారణ దినం సందర్భంగా ప్రత్యేక కథనం..

ఆర్థరైటిస్‌ను పలు రకాలుగా విభజించారు. వృద్ధుల్లో ఎక్కువగా ఆస్టియో ఆర్థరైటిస్‌ సమస్య కనిపిస్తే.. మహిళలు, యువతుల్లో లూపస్‌గా ఆర్థరైటిస్‌ వేధిస్తుంది. దీనివల్ల ముఖంపై సీతాకోక చిలుక ఆకారంలో ఎర్రటి మచ్చలు ఏర్పడతాయి. ఇంకొందరు గౌట్‌తో బాధపడుతున్నారు. దీనివల్ల చేతులు, కాళ్ల వేళ్లు బాగాల్లో వాపు, నొప్పితో తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. ఆస్టియో ఆర్థరైటిస్‌ కారణంగా ఎముకలు పెలుసుబారి తీవ్రమైన కీళ్ల నొప్పులు వేధిస్తాయి.

ఇదో ఆటో ఇమ్యూన్‌ సమస్య. మనలోని వ్యాధి నిరోధక శక్తి తిరిగి శరీరంపై దాడి చేసినప్పుడు ఈ సమస్యకు కారణమవుతుంది.పిల్లల్లో సైతం జువైనల్‌ ఆర్థరైటిస్‌కు దారి తీస్తుంది. వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవడం ద్వారా దీర్ఘకాలిక ఇబ్బందులు లేకుండా బయట పడవచ్చు. ఆర్థరైటిస్‌ నుంచి బయట పడాలంటే వీలైనంత త్వరగా వ్యాధిని నిర్ధారించాలి.

ఈనాడు, హైదరాబాద్‌

అందుబాటులోకి ఆధునిక చికిత్సా విధానాలు..



అర్థరైటీస్‌కు ప్రస్తుతం ఆధునిక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. సంప్రదాయ గోలీలు నుంచి అధునాతన బయోలాజికల్‌ ఇంజక్షన్లు, కార్టిసెల్‌ థెరపీ కూడా ఉంది. అర్థరైటీస్‌ చికిత్సల్లో స్టెరాయిడ్ల వాడకంపై ఆందోళనలు అవసరం లేదు. వైద్యుల పర్యవేక్షణలో కొద్ది మోతాదులో స్వల్ప కాలానికి స్టెరాయిడ్లు ఉపయోగించవచ్చు. లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా రుమటాలజిస్టులను సంప్రదించాలి. పరీక్షల ద్వారా ఏ రకమైన అర్థరైటీస్‌ ఉందో నిర్ధారణ అవుతుంది.

-డాక్టర్‌ వి.శరత్‌చంద్రమౌళి, రుమటాలజీ, క్లినికల్‌ ఇమ్యునాలజీ విభాగాధిపతి, కిమ్స్‌

నగరంలో ఆదివారం

◆ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఉదయం10గం.లకు దత్తన్న అలయ్‌బలయ్◆ రవీంద్రభారతిలో సాయంత్రం 5గం.లకు రచయిత శీలా వీర్రాజు జీవితం, రచనలపై రచయిత నాళేశ్వరం శంకరం 'నా దృష్టిలో..' ప్రసంగం.



ఆర్కేపురం: మహిషాసురమర్దినిగా కుర్తాళం పీఠం ప్రత్యంగిరా అమ్మవారు



దుర్గాదేవికి హారతి ఇస్తున్న విజయలక్ష్మి

నగర ప్రజలకు దసరా శుభాకాంక్షలు: మేయర్

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం దుర్గా పూజలో పాల్గొన్నారు.



బేగంపేట చేరనున్న అయోధ్య రాముడి ధనస్సు, విల్లు

బేగంపేట, న్యూస్‌టుడే: 13 కిలోల వెండి, ఒక కిలో బంగారంతో అయోధ్య రాముడి కోసం చల్లా శ్రీనివాస్ శాస్త్రి అనే భక్తుడు తయారు చేయించిన ధనస్సు, విల్లు శనివారం బేగంపేటకు చేరనున్నాయి. దేశంలోని అన్ని ఆలయాలను చుట్టి వస్తున్న వీటిని భక్తుల సందర్శనార్థం బేగంపేట భూలక్ష్మి ఆలయంలో ఉంచనున్నట్లు దేవాలయ నిర్వాహకులు విశాల్‌సూదం తెలిపారు. తిరుమల బ్యాంక్ వ్యవస్థాపకులు నంగునూరి చంద్రశేఖర్ సహకారంతో రాముడి ధనస్సు, విల్లును భూలక్ష్మి ఆలయానికి తీసుకువస్తున్నట్లు చెప్పారు.

ఆన్‌లైన్ ఆట.. నేరాల బాట

● బానిసలవుతున్న యువత

ఆన్‌లైన్ గేమింగ్ సరదాగా మొదలై.. వ్యసనంగా మారుతోంది. గెలుపోటముల మధ్య ఇరికించి అప్పులపాలు చేస్తోంది. వీటిని తీర్చేందుకు నేరాలబాట పట్టిస్తోంది. విద్యార్థుల నుంచి ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు చేస్తున్న వారూ బాధితుల జాబితాలో చేరుతున్నారు.

ఎన్నో ఉదంతాలు.. ● అంబర్‌పేట్‌కు చెందిన 11 ఏళ్ల బాలుడు తల్లి ఫోన్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నాడు. అక్కడ టాస్క్‌లు పూర్తి చేసేందుకు.. కొత్త ఆయుధాలు కొనేందుకు తల్లి బ్యాంకు ఖాతాలో డబ్బు ఖర్చు చేశాడు. నగదు విత్‌డ్రా చేసేందుకు బ్యాంకుకెళ్లిన తల్లికి ఖాతాలో రూ.27 లక్షలు మాయమైనట్లు గుర్తించి సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగు చూసింది. ● గుడిమల్కాపూర్‌లో ఉంటున్న ఇంజినీరింగ్ విద్యార్థి రూ.60 వేలు రుణం తీసుకొని వాటిని తీర్చలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ● 2022లో నగరంలో ఆన్‌లైన్ గేమింగ్‌లో రూ.60 వేలు పోగొట్టుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ● 2023 నాటికి అది రూ.1.60 కోట్లకు చేరింది. ● ఈ ఏడాది 9 నెలల్లో రూ.2.5 కోట్ల మేర ఆన్‌లైన్ గేమింగ్‌తో నష్టపోయినట్లు ఫిర్యాదులు అందాయి.



ఊహల్లో చేరి.. పాత్రలతో విహరించి

అధిక శాతం మంది విద్యార్థులు, యువత రోల్ ప్లేయింగ్ గేమ్స్(ఆర్‌పీజీ)కు ఆకర్షితులవుతున్నారు. ఇక్కడ కనిపించే కొత్త ప్రపంచం..వినూత్న పాత్రలు ఊహా ప్రపంచంలోకి తీసుకెళతాయి. మొదట్లో ఆటవిడుపుగా ప్రారంభమై.. క్రమంగా ఆ పాత్రలన్నింటిలోకి చేరి తామే అక్కడ యుద్ధం చేయాలి. కొత్త దుస్తులు ధరించాలి. ఆధునిక ఆయుధాలతో శత్రువులపై పైచేయి సాధించాలనేంతగా అలవాటుపడతారు. ఆటకు బానిసలైన వారు తల్లిదండ్రులకు తెలియకుండా వారి బ్యాంకు ఖాతాలు, ఏటీఎం కార్డులు, యూపీఐ మార్గాల నుంచి డబ్బు చెల్లిస్తున్నారు.

ఒక్కసారి దిగాక అంతే ఇక..

● నాంపల్లిలోని ప్రముఖ బ్యాంకు ఉద్యోగి. వ్యక్తిగత, విద్యా రుణాలు ఇచ్చే పోస్టులో ఉన్నారు. ఖాతాదారులు జమచేసిన రూ.1.50 కోట్లను తన వ్యక్తిగత ఖాతాలోకి మళ్లించుకున్నారు. దర్యాప్తులో ఆన్‌లైన్ గేమింగ్‌కు బానిసైన ఆ ఉద్యోగి అప్పులు తీర్చేందుకు మోసానికి పాల్పడినట్లు వెల్లడైంది.

● బెంగళూరుకు చెందిన యువకుడు ఆటకు బానిసయ్యాడు. అవసరమైన డబ్బు కోసం సామాజిక మాధ్యమాల నుంచి మహిళల ఫొటోలు సేకరించి వాటితో డేటింగ్ యాప్‌లో నకిలీ ప్రొఫైల్స్ సృష్టించి విదేశాల్లోని యువతను ఆకట్టుకునేవాడు. వారి వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు సేకరించి వాటిని బయటపెడతానంటూ బెదిరించి డబ్బు వసూలు చేసేవాడు.

● సికింద్రాబాద్‌లో ఓ వ్యాపారి ఇంట్లో వజ్రాలహారం మాయమవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పదో తరగతి చదువుతున్న వ్యాపారి కుమారుడే ఆ నగను కాజేసి మరొకరి ద్వారా విక్రయించినట్లు బయటపడింది.

ఈనాడు, హైదరాబాద్

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

దుర్గా మాతను వేడుకున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ



అమ్మవారి విగ్రహానికి నమస్కరిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

రాంనగర్: ముషీరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో.. హైదరాబాద్ బెంగాలీ సమితి(హెచ్‌బీఎస్) ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కనులపండువగా కొనసాగుతున్నాయి. శుక్రవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ హాజరై.. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న హెచ్‌బీఎస్ సభ్యులనూ అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌బీఎస్ అధ్యక్షుడు మౌసుమీ చౌదరి, ప్రధాన కార్యదర్శి జోయ్ కుమార్‌దత్తా, బిస్వజిత్ ముఖర్జీ పాల్గొన్నారు.

'ఇండియా కా సెలబ్రేషన్' విజేత రాజేంద్రనగర్ వాసి



జంగయ్య కుటుంబాన్ని అభినందిస్తున్న ఎల్‌జీ కంపెనీ ప్రతినిధి శశికరణ్‌రావు

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: రాజేంద్రనగర్‌కు చెందిన ఓ వ్యక్తి రూ.5లక్షల బహుమతిని గెలుచుకున్నాడు. 'ఇండియా కా సెలబ్రేషన్' పేరుతో ఎల్‌జీ కంపెనీ దేశవ్యాప్తంగా తమ కంపెనీ ప్రోడక్ట్ కొన్నవారికి రూ.51 కోట్ల బహుమతులను అందజేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఎల్‌జీ కంపెనీ వస్తువులు కొన్నవారికి లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి వివిధ రకాల బహుమతులు అందజేస్తోంది. రాజేంద్రనగర్‌కు చెందిన జంగయ్య డెయిరీఫాం చౌరస్తాలోని ఓ ఎలక్ట్రానిక్ షోరూంలో ఎల్‌జీ కంపెనీ వస్తువు కొనుగోలు చేశాడు. శుక్రవారం తీసిన లక్కీ డ్రాలో జంగయ్య రూ.5లక్షల విలువచేసే బహుమతి గెలుచుకున్నాడు. శుక్రవారం జంగయ్యకు ఆ బహుమతిని ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా తెలంగాణ ఆర్‌బీహెచ్ కె.శశికిరణ్‌రావు అందజేశారు.

ధైర్యం ప్రాణాలు నిలబెడుతుంది: క్రికెటర్ సిరాజ్

ఈనాడు, హైదరాబాద్: ఎప్పుడూ క్రికెట్ మైదానంలో గడిపే భారత క్రికెటర్ మహ్మద్ సిరాజ్ శుక్రవారం బంజారాహిల్స్‌లోని రెయిన్‌బో చిన్న పిల్లల ఆసుపత్రిని సందర్శించారు. అక్కడ క్యాన్సర్, ఇతర వ్యాధులకు చికిత్స తీసుకుంటున్న చిన్నారులతో కాసేపు గడిపి ధైర్యాన్ని నింపారు. వివిధ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'క్రికెట్ మ్యాచ్‌లో క్యాచ్ విడిచి పెడితే కొన్నిసార్లు మూల్యం చెల్లించుకోవాలి.. అదే విధంగా జీవితంలో నమ్మకం కోల్పోతే ప్రాణాంతక వ్యాధులపై పోరాటం సాగించలేం. ఓడినా మ్యాచ్ కోసం మళ్లీ ఎలా కష్టపడతామో.. .జీవితంపై ఆశ వదులుకోకుండా పోరాటం సాగిస్తే గెలుపు సాధించవచ్చు' అని అన్నారు. ధైర్యమే ప్రాణాలు కాపాడుతుందని చిన్నారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఐసీయూ డైరెక్టర్ డా.దినేష్ కుమార్ చిర్ల, చిన్న పిల్లల వైద్యుడు ఫైసల్, పీడియాట్రిక్ హెమటాలజిస్టు, అంకాలజిస్టు శిరీషా రాణి, చైల్డ్ అండ్ అడాల్‌సెంట్ న్యూరాలజిస్టు లోకేష్ లింగప్ప, మెడికల్ డైరెక్టర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులతో క్రికెటర్ మహ్మద్ సిరాజ్



రతన్ టాటాకు నివాళి

ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటాగ్రూప్ ఛైర్మన్ రతన్ టాటాకు బోరబండలో నివాళి అర్పిస్తున్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజహరుద్దీన్. కార్పొరేటర్ ఎం.డి.బాబాఫసియుద్దీన్, యువజన కాంగ్రెస్ క్రీడావిభాగం ఛైర్మన్ ఎం.డి. అసదుద్దీన్ తదితరులు

– న్యూస్‌టుడే, బోరబండ

కాచుకో రావణా..

● విజయదశమికి ప్రతిమలు సిద్ధం



ప్రతిమను తయారుచేస్తున్న కార్మికుడు

కేశవగిరి, న్యూస్‌టుడే: దసరా వేడుకల్లో కీలకమైన భారీ రావణుడి ప్రతిమలు సిద్ధమవుతున్నాయి. సంప్రదాయ పద్ధతిలో రావణుడి ప్రతిమల దహనం ఓ కీలక ఘట్టం. తరువాత ఒకరినొకరు ఆలింగనం చేసుకుని, శమీ పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలుపుకొంటారు. పాతబస్తీతోపాటు బండ్లగూడ, మీర్‌చౌక్, చార్మినార్, చంపాపేట్, బడంగ్‌పేట్ ప్రాంతాల్లో మేదర్ కళాకారులు ఈ ప్రతిమలను రూపొందిస్తారు. వెదురు కట్టెలతో వీటిని తయారు చేస్తారు. ఉత్సవ నిర్వాహకుల ఆసక్తి మేరకు రావణుడి శరీర విడిభాగాలు తయారు చేసే సమయంలోనే అందులో వారిచ్చే టపాసులు పొందుపరుస్తారు. విడి భాగాలను తీసుకువచ్చి ఉత్సవం జరిగే రోజున మైదానంలో పెద్ద క్రేన్ల సాయంతో భారీ ఆకారంగా జోడిస్తారు. ఎత్తు, ఆకారాన్ని బట్టి ఒక్కో ప్రతిమ తయారు చేసేందుకు వారం నుంచి పది రోజులు పడుతుందని 65 ఏళ్లుగా ఈ రంగంలో ఉన్న కళాకారులు ప్యారసాని యాదగిరి, అనసూజ దంపతులు తెలిపారు. ధర రూ.12-40 వేల వరకు ఉంటుందన్నారు. నాగారం, మూసాపేట, కొత్తపేట్, చాంద్రాయణగుట్ట, గుల్జార్‌హౌస్ తదితర ప్రాంతాల నుంచి ఆర్డర్లు వస్తాయన్నారు. ఏటా దసరాకు సుమారు 25 ప్రతిమలు తయారు చేస్తామని చెప్పారు.

టపాసుల పేలుళ్ల మధ్య.. దసరా పండుగ రోజున నిర్వాహకులు భారీ రావణాసురుడి ప్రతిమలను టపాసుల పేలుళ్లతో దహనం చేస్తారు. ముందుగా భారీ ప్రతిమ లోపల గడ్డిని నింపుతారు. మెడలో సీమ టపాసుల హారాన్ని ఏర్పాటు చేస్తారు. కింది భాగంలో పేర్చిన గడ్డికి నిప్పు పెట్టినప్పుడు మొత్తం ప్రతిమ పేలుళ్ల మధ్య పూర్తిగా దహనం అవుతుంది.

వ్యక్తిగత రుణం ఇప్పించి.. రూ.20లక్షలు టోకరా

నారాయణగూడ, న్యూస్‌టుడే: పర్సనల్ లోన్ ఇప్పించి మరీ నగదు దోచేశారంటూ బాధితురాలు హైదరాబాద్ సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కాచిగూడ భద్రుకా కళాశాల వద్ద నివసించే ప్రైవేటు ఉద్యోగినికి ఫోన్ కాల్ వచ్చింది. ఆ తర్వాత స్కైప్ వీడియో కాల్ వచ్చింది. అందులో పోలీసు దుస్తుల్లో ప్రత్యక్షమైన వ్యక్తి తాను ముంబయి పోలీసులమని పరిచయం చేసుకున్నాడు. ఫెడెక్స్‌లో మీ ఆధార్ కార్డు ద్వారా ముంబయి నుంచి ఇరాన్‌కు రిజ్వాన్ అహ్మద్‌కు పార్సిల్ బుకింగ్ జరిగిందని, అందులో నిషేధిత వస్తువులున్నాయని ఆరోపించాడు. ఎన్‌సీఆర్‌బీ, ఆర్‌బీఐ, ముంబయి సైబర్ పోలీసులు కూడా కేసు దర్యాప్తు చేస్తున్నారని, నేరం రుజువైతే కనీసం 3 నుంచి 7 ఏళ్ల కఠిన కారాగార శిక్ష పడుతుందని బెదిరించాడు. మీ పేరిట దాదాపు 30 బ్యాంకుల్లో ఖాతాలు ఉన్నాయని చెబుతూనే మరో వ్యక్తికి ఫోన్ ఫార్వర్డ్ అయింది. అవతలి వ్యక్తి ఆర్‌బీఐ అధికారినంటూ పరిచయం చేసుకొని, బాధితురాలి బ్యాంకు ఖాతా గురించి ఆరా తీశాడు. కేసు దర్యాప్తు పూర్తి అయ్యే వరకు ఆర్‌బీఐలో రూ.20 లక్షల వరకు డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నాడు. డబ్బు లేదని బాధితురాలు చెప్పడంతో ప్రీ అప్రూవ్డ్ పర్సనల్ లోన్స్‌కు సంబంధించిన ఐసీఐసీఐ బ్యాంక్ లింక్ పంపించాడు. బాధితురాలికి రూ.20 లక్షల లోన్ ఇప్పించాడు. ఆ మొత్తం బాధితురాలు నేరస్థుడి ఖాతాకు బదిలీ చేసేశారు. ఆ తర్వాత మోసపోయినట్లు గ్రహించారు.

మూసీలో దూకి.. మహిళ ఆత్మహత్య

చాదర్‌ఘాట్ వంతెన వద్ద ఘటన

కాచిగూడ, న్యూస్‌టుడే: చాదర్‌ఘాట్ వంతెనపై నుంచి అకస్మాత్తుగా ఓ మహిళ మూసీ నదిలోకి దూకి బలవన్మరణానికి పాల్పడింది. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్, అడ్మిన్ ఎస్సై సుభాష్‌ల వివరాల ప్రకారం.. 40-45 ఏళ్ల మధ్య వయసున్న గుర్తుతెలియని మహిళ శుక్రవారం సాయంత్రం వంతెన పైనుంచి మూసీ నదిలో దూకింది. గుర్తించిన పాదచారులు పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయడంతో వారు తక్షణం చాదర్‌ఘాట్ పోలీసులను అప్రమత్తం చేశారు. డీఆర్‌ఎఫ్ బృందాన్ని రప్పించి మహిళ కోసం గాలించారు. నదిలోని మురుగునీటి బురదలో చిక్కుకున్న ఆమెను బయటకు తీశారు. అప్పటికే ఊపిరాడక మృతి చెందింది. ఆ తర్వాత ఘటనాస్థలికి కాచిగూడ పోలీసులు చేరుకుని పరిశీలించారు. మృతురాలి వివరాలతోపాటు ఆమె బలవన్మరణానికి కారణాలు తెలియరాలేదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు వెల్లడించారు.



కేకు కోస్తున్న అభిషేక్ సింఘ్వీ

ఎంపీ అభిషేక్ సింఘ్వీకి ఆత్మీయ సత్కారం

బంజారాహిల్స్: తెలంగాణ నుంచి రాజ్యసభకు ఎన్నికైన అభిషేక్ సింఘ్వీని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు సత్కరించారు. బంజారాహిల్స్‌లోని ఎంపీ రేణుకా చౌదరి నివాసంలో అభిషేక్‌సింఘ్వీ కేక్ కోయగా, సీఎం రేవంత్‌రెడ్డి ఆయన్ని అభినందించారు. దేశ, రాష్ట్ర రాజకీయాలపై ఇరువురు కాసేపు ముచ్చటించుకున్నారు. కంట్రీక్లబ్ ఛైర్మన్ వై.రాజీవ్ రెడ్డి, మాజీ ఎంపీ కేకే పాల్గొన్నారు.

నేడు సాలార్‌జంగ్ మ్యూజియానికి సెలవు

చార్మినార్, న్యూస్‌టుడే: సాలార్‌జంగ్ మ్యూజియానికి దసరా వేడుకలను పురస్కరించుకుని శనివారం సెలవు ఉంటుందని మ్యూజియం అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం యథాతథంగా తెరిచి ఉంటుందన్నారు.

అమ్మానాన్న పనికి.. చిన్నారి ప్రాణాలు గాలిలో

8వ అంతస్తు నుంచి పడి బాలుడి దుర్మరణం



రామచంద్రాపురం రూరల్ : ఎనిమిదో అంతస్తులో తల్లిదండ్రులు పనిచేసుకుంటున్న సమయంలో ఓ బాలుడు ఆడుకుంటూ కింద పడి దుర్మరణం చెందాడు. కొల్లూరు సీఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం..ఛత్తీస్‌గఢ్‌కు చెందిన చెందిన సంజయ్ కుమార్ కొల్లూరు గ్రామంలోని మంజు మైత్రి నిర్మాణ సంస్థలో కార్మికుడిగా పని చేస్తున్నాడు. సంజయ్ శుక్రవారం తన భార్య కిరణ్‌కుమారి, ఏడాదిన్నర వయసున్న సిద్ధార్థతో కలిసి ఎనిమిదో అంతస్తుకి వెళ్లాడు. మధ్యాహ్నం సమయంలో సిమెంట్ కలుపుతుండగా ఆడుకుంటున్న కుమారుడు కనిపించాడు. చుట్టుపక్కల అంతా వెతుకుతూ కిందికి వెళ్లగా.. లిఫ్ట్ కోసం తవ్విన గుంతలో పడి ఉన్నాడు. గాయపడిన చిన్నారిని ఆస్పత్రికి తీసుకెళ్లగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తండ్రి సంజయ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ఖైరతాబాద్

• ఖైరతాబాద్ • జూబ్లీహిల్స్

'బదిలీల తర్వాతే కొత్త వారికి పోస్టింగ్ ఇవ్వాలి'

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: జీవో 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులు భార్యాపిల్లలు, వృద్ధ తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ ఎంతో అవస్థ పడుతున్నారని, తొలుత వీరిని సొంత ప్రాంతాలకు బదిలీలు చేసిన తర్వాతనే కొత్త వారికి పోస్టింగ్‌లు ఇవ్వాలని తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రశేఖర్‌గౌడ్, అధ్యక్షుడు బాలాచారి ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో కోరారు. గత ప్రభుత్వ అనాలోచిత ఉత్తర్వులతో తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ డీఏలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల విషయంలో గత ప్రభుత్వం చేసిన పొరపాట్లు పునరావృతం కాకుండా ఉద్యోగుల స్నేహపూర్వంగా ప్రభుత్వంగా ఉంటుందని ఆశిస్తున్నామన్నారు. ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలు కొనసాగిస్తే ఉద్యమ కార్యాచరణ ప్రకటించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రధానంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బీసీలకు రావాల్సిన ఉద్యోగాలను కోల్పోతున్నారని, వెంటనే ఆ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఆకట్టుకున్న ఫ్యాషన్ వాక్

ఫిల్మ్‌నగర్, న్యూస్‌టుడే: జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు ప్రాంతంలోని వారాహి సిల్క్స్‌లో శుక్రవారం ఫ్యాషన్ వాక్ సందడిగా నిర్వహించారు. ఆకట్టుకునే దుస్తుల్లో మోడళ్లు వీక్షకుల్ని కట్టిపడేశారు. సంప్రదాయ ఆవిష్కరణలో వారాహి సిల్క్స్ ఎల్లప్పుడు ముందంజలో ఉంటుందని వారాహి సిల్క్స్ నిర్వాహకురాలు స్పందన ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పింకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


హాజరైన పింకిరెడ్డి, స్పందన, మోడల్స్

శ్రీవారి ఆలయంలో పూర్ణాహుతి

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: శ్రీనగర్‌కాలనీలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పూర్ణాహుతి నిర్వహించారు. సాయంత్రం సింహ వాహన సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ఈవో శ్రీనివాసశర్మ పాల్గొన్నారు.





బషీర్‌బాగ్ ఓల్డ్ కమేళాలోని నల్లపోచమ్మ దేవాలయంలో అలంకారం


మధురానగర్‌లో బి-బ్లాకులో శ్రీనాగలక్ష్మి అమ్మవారు


శ్రీనగర్‌కాలనీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో..


వెంగళరావునగర్ డివిజన్ జీటీఎస్‌కాలనీలో..


షేక్‌పేట ఓయూ కాలనీ కనకదుర్గాలయంలో..

శక్తి స్వరూపిణి.. అభయ ప్రదాయిని

● మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చిన అమ్మవారు

దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు శుక్రవారం అమ్మవారు మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండపాలు, ఆలయాలను సందర్శించిన భక్తులు కుంకుమార్చనలు, చండీ హోమాలు, సహస్రనామార్చనలు చేశారు.

– న్యూస్‌టుడే, నారాయణగూడ, వెంగళ్‌రావునగర్, బోరబండ, ఖైరతాబాద్, షేక్‌పేట.


ఖైరతాబాద్‌లోని మారుతీనగర్ వెంకటలక్ష్మమ్మ ఆలయంలో కుంకుమార్చన


బోరబండ సైట్-I కాలనీలో దసరా కానుకలు అందచేస్తున్న అజహరుద్దీన్, ఫసియుద్దీన్


వెంగళరావునగర్ సి-బ్లాకులో దుర్గామాత మండపాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి

కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: కుటుంబ కలహాల నేపథ్యంలో యువకుడు ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడిన ఘటన మధురానగర్ ఠాణా పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రహ్మత్‌నగర్ కమాన్ గల్లీలో నివాసముంటున్న జి.శ్రీనివాస్ (27) కారు డ్రైవర్. ఆశ్వారావుపేటకు చెందిన మానసతో మూడేళ్ల క్రితం పెళ్లైంది. వీరికి ఓ పాప ఉంది. గురువారం రాత్రి ఇంట్లో ఎవరూలేని సమయంలో చీరతో ఫ్యానుకు ఉరివేసుకున్నాడు. సమీప బంధువు శివసాయి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నగదు బదిలీ చేస్తానని మోసం

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: నోట్లు తీసుకుని ఆన్‌లైనులో నగదు బదిలీ చేస్తానని నమ్మించి మోసానికి పాల్పడిన ఘటన మధురానగర్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డిగూడ ప్రాంతానికి చెందిన వి.రాజు కారు డ్రైవర్. గతనెల 23న రాత్రి 7.30గంటల సమయంలో యూసుఫ్‌గూడలోని ఎస్‌బీఐ ఏటీఎం వద్ద రూ.20 వేలను డిపాజిట్ చేయడానికి వచ్చాడు. అదే సమయంలో ఏటీఎంలో ఉన్న అపరిచిత వ్యక్తి తాను డబ్బులు విత్‌డ్రా చేయడానికి వచ్చానని, సాంకేతిక లోపం కారణంగా విత్‌డ్రా కావడం లేదని నమ్మించాడు. తనకు రూ.20 వేలు ఇస్తే ఖాతాకు ఆన్‌లైన్ ద్వారా పంపుతానని చెప్పాడు. దీంతో రాజు అతనికి రూ.20 వేలు ఇచ్చాడు. వెంటనే అతని ఖాతాకు ఆ మొత్తం నగదు బదిలీచేసినట్లు తన ఫోన్‌లో మేసేజ్ చూపించాడు. రాజు ఖాతాను పరిశీలించగా డబ్బులు రాలేదు. సాంకేతిక లోపం కారణంగా డబ్బులు రాలేదని, అయిదు నిమిషాల్లో వస్తాయని నమ్మించి, అక్కడినుంచి ఉడాయించాడు. అనంతరం ఫోన్ చేసినా స్పందించకపోవడంతో బాధితుడు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చరవాణి ఎత్తుకెళ్లిన ఆగంతుకులు

యూసుఫ్‌గూడ: స్నేహితుడి కోసం వేచి చూస్తున్న వ్యక్తి చేతిలోంచి చరవాణి ఎత్తుకెళ్లిన ఘటన మధురానగర్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగూడెం ప్రాంతానికి చెందిన అవినాష్ సైట్ ఇంజినీరుగా పనిచేస్తూ ఎస్సార్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ వసతిగృహంలో ఉంటున్నాడు. సొంతూరికి వెళ్లి తిరిగి వస్తూ ఈనెల 10న రాత్రి 11 గంటల సమయంలో మైత్రీవనం వద్ద బస్సు దిగి తన స్నేహితుడి కోసం ఎదురుచూస్తున్నాడు. ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు ఆగంతుకులు అవినాష్ చేతిలోని చరవాణి తీసుకుని ఉడాయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

భార్య స్నేహితురాలిపై దాడి

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: తన భార్య వివాహేతర సంబంధానికి కారణమంటూ ఓ వ్యక్తి ఆమె స్నేహితురాలిపై దాడిచేసిన ఘటన ఇది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.... జవహర్‌నగర్ సాయిబాబా ఆలయం ప్రాంతంలో నివాసముంటున్న ఓ మహిళకు ఈనెల 8న స్నేహితురాలి భర్త ఫోన్ చేసి నీ వల్ల నా భార్య ఓ యువకుడితో వివాహేతర సంబంధం పెట్టుకుందని మందలించాడు. 9న ఇంటికి వచ్చి ఆమె ఫోన్ తీసుకుని కాల్స్ పరిశీలించి వెళ్లాడు. అదేరోజు రాత్రి 10గంటల సమయంలో మరోమారు ఇంటికి వచ్చి ఆమెపై దాడి చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో దంపతులపై..

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: యువకుడిని కొడుతున్నారని నిలువరించేందుకు ప్రయత్నించిన దంపతులపై దాడిచేసిన ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రహ్మత్‌నగర్ ప్రాంతంలో నివాసముంటున్న ఆర్తీ, మహేష్ పండిత్‌లు భార్యభర్తలు. వీరింటి సమీపంలో నివాసం ఉండే మురళీ అనే వ్యక్తి ఓ యువకుడిని అకారణంగా కొడుతుండటంతో దంపతులు నిలువరించే ప్రయత్నం చేశారు. దీంతో ఆగ్రహానికి గురైన మురళీ వారిపై దాడిచేసి గాయపర్చాడు. బాధితుల ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

'ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఎందుకు స్పందించలేదు?'


మాట్లాడుతున్న రవీంద్ర నాయక్

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: మంత్రి కొండా సురేఖ తప్పు చేశారంటున్న సినీ పెద్దలు, కొందరు రాజకీయ నాయకులు ఫోన్ ట్యాపింగ్ వెలుగు చూసినపుడు ఎందుకు స్పందించలేదని మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఆధారంగానే మంత్రి మాట్లాడారు తప్ప వ్యక్తిగతంగా ఎవ్వరిని ఇబ్బంది పెట్టాలనే ఆలోచన కాదన్నారు. సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. బలహీన వర్గాలకు చెందిన మహిళా మంత్రులు కొండా సురేఖ, సీతక్కలపై తరచూ అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం చేసిన అవినీతి, ఫోన్ ట్యాపింగ్‌పై కేంద్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదన్నారు. కేసీఆర్ బాధితుల్లో తానూ ఉన్నానని, తెలంగాణ ఉద్యమ సమయంలో నగరంలో తనకున్న ప్లాట్లు విక్రయించేలా చేశారని, అలాగైతేనే టికెట్ ఇస్తానని, మొత్తం స్థలాలను స్వాహా చేయించారని ఆరోపించారు. ఆయన కుటుంబం భూకబ్జాలు, నయీమ్, గోల్డ్ ప్రసాద్‌ల నుంచి కాజేసిన మొత్తం బయట పెట్టాలని డిమాండ్ చేశారు. గడిచిన పదేళ్లలో 2500 చెరువులు కబ్జా చేశారని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రా తేవడం సరైన నిర్ణయమని దానికి అందరూ అండగా నిలవాలని కోరారు.


విఠల్‌వాడీలో ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ మహాలక్ష్మీగౌడ్

బతుకమ్మలో తెలంగాణ జీవన విధానం: దానం

హిమాయత్‌నగర్, సోమాజిగూడ, న్యూస్‌టుడే: రంగురంగుల పూల బతుకమ్మలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ఇక్కడి ప్రజల జీవన విధానం ఉందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. హిమాయత్‌నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మీ గౌడ్ ఆధ్వర్యంలో నారాయణగూడ విఠల్‌వాడిలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్‌రెడ్డి, పార్టీ నాయకుడు జి.రామన్‌గౌడ్‌లతో కలిసి ఆయన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. అందంగా బతుకమ్మలు అలంకరించిన వారికి, సంప్రదాయ వస్త్రాలు ధరించిన గృహిణులు, యువతులకు, దాండియా కళాకారులకు వ్యాపారవేత్త చిట్టబోయిన రమేష్‌యాదవ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.


బతుకమ్మ ఆడుతున్న ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి

పారిశుద్ధ్య సిబ్బందికి చీరల పంపిణీ

ఫిల్మ్‌నగర్, న్యూస్‌టుడే: దసరా పండుగను పురస్కరించుకొని మహిళా పారిశుద్ధ్య సిబ్బందికి జూబ్లీహిల్స్ మాజీ కార్పొరేటర్ మామిడి లక్ష్మీబాయి శుక్రవారం చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బొమ్మలేస్తాం.. అందంగా మారుస్తాం


నగర సుందరీకరణలో భాగంగా తెలుగుతల్లి ఫ్లైఓవర్ పిల్లర్లపై ఇలా వివిధ రకాల బొమ్మలు తీర్చిదిద్దుతున్నారు.









కూకట్‌పల్లి

తాగునీరు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తాం

బాలానగర్: తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆయన బాలానగర్ డివిజన్ పరిధి ఇంద్రానగర్‌లో పర్యటించారు. స్థానికంగా డ్రైనేజీ, తాగునీటి కోసం కొత్తగా పైపులైన్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. బస్తీవాసులకు ఇబ్బంది లేకుండా పనులు వేగంగా చేసేలా చూసుకోవాలని సూచించారు. కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, జలమండలి డీజీఎం నాగప్రియ తదితరులు పాల్గొన్నారు.


ఇంద్రానగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కృష్ణారావు



గజ వాహనంపై వేంకన్న దర్శనం

బాలానగర్, న్యూస్‌టుడే: బాలానగర్ సాయినగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం మూడోరోజు ఆలయ కమిటీ నిర్వాహకులు యాదగిరిరెడ్డి, సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం నిత్య హోమం, బలిహరణ, అభిషేకం, సామూహిక లక్ష పుష్పార్చన తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం రామావతార అలంకరణలో స్వామివారు గజ వాహనంపై కాలనీ పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం వేంకన్న కల్యాణం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

సంప్రదాయాన్ని గౌరవించరా?

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: బతుకమ్మ పర్వదినం సంప్రదాయాన్ని గౌరవించకుండా పోలీసులు అడ్డుకోవడంపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సద్దుల బతుకమ్మ సందర్భంగా రంగధాముని చెరువు కట్టపై ముగింపు వేడుకలకు భారీ ఏర్పాట్లు చేశామన్నారు. ఇది ప్రతి ఏడాది కొనసాగుతున్న ఉత్సవమని.. తెలంగాణ సంస్కృతికి అద్దం పడుతుందన్నారు. మహిళలు ఎంతో భక్తి, శ్రద్ధలతో బతుకమ్మల చుట్టూ చేరి ఆడి.. పాడి గౌరమ్మను పూజిస్తారన్నారు. రాత్రి 10గంటలు కాగానే సమయం అయిపోయిందని అందరూ వెళ్లిపోవాలని పోలీసులు అడ్డుకోవడంతో మహిళలు ఇబ్బంది పడ్డారన్నారు. చివరికి బతుకమ్మలను నిమజ్జనం కూడా చేయనివ్వకుండా వెనక్కి పంపడాన్ని ఆయన తప్పుపట్టారు. పోలీసులు సంప్రదాయాన్ని గౌరవించకుండా ఇలా చేయడం వెనుక ఉద్దేశమేమిటని ప్రశ్నించారు.

గుంతలు.. అధికారుల కళ్లకు గంతలు


కూకట్‌పల్లి మైత్రీనగర్-విజ్ఞాన్‌పురి కాలనీ రోడ్డులో ఇలా..

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఇటీవల కురిసిన వర్షాలకు వేర్వేరు చోట్ల రోడ్లు గుంతలు పడి అధ్వానంగా మారాయి. దీంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. మరమ్మతులు నిర్వహించాల్సిన అధికారులు ప్రేక్షకపాత్రకు పరిమితమయ్యారు.

చిరకాల స్వప్నం.. త్వరలో సాకారం

బోయిన చెరువుకు మహర్దశ

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ఓల్డ్‌బోయిన్‌పల్లి హస్మత్‌పేట బోయిని చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చాలన్న చిరకాల స్వప్నం సాకారం దిశగా అడుగులు పడుతున్నాయి. ఆ చెరువుతో నిత్యం నరకాన్ని చూసిన ప్రజలకు తొందరలోనే విముక్తి లభించనుంది. కొంతమేర ఉపశమనం లభించినప్పటికీ.. పూర్తిస్థాయిలో ఆహ్లాదం అందాల్సి ఉంది. వాస్తవంగా ఒకసారి ఈ దిశగా ఏర్పాట్లు జరగాల్సి ఉన్నప్పటికీ.. దశలవారీగా పనులు చేస్తుండడంతో కొంత ఆలస్యం జరుగుతోంది. మురుగు కలవకుండా చర్యలు తీసుకున్న అధికారులు.. కొంతమేర సుందరీకరించినా.. అత్యంత అధ్వానస్థితిలో ఉన్న చెరువు కట్టతో ప్రజలకు ఇబ్బందులు కొనసాగుతూ వచ్చాయి. ఎట్టకేలకు నగర సుందరీకరణలో నిధులు కేటాయించడంతో.. కట్టకు సైతం మహర్దశ లభించనుండడంతో.. స్థానికులు ఊపిరి పీల్చుకుంటున్నారు.


చెరువు కట్టపై స్తంభాలు

గుర్రపుడెక్కకు పరిష్కారం చూపితేనే ప్రయోజనం

చెరువులో మురుగు కలవడం లేదు. అయినా గుర్రపుడెక్క తరచూ పెరుగుతోంది. దీనికి శాశ్వత పరిష్కారం చూపించాల్సిన అవసరముంది. లేదంటే.. సుందరీకరించినా.. దోమల సమస్య వేధించే అవకాశం లేకపోలేదు. దీన్ని దృష్టిలో పెట్టుకొని గుర్రపుడెక్కను ఎప్పటికప్పుడు తొలగించి శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

గోడ నిర్మాణం.. స్తంభాల తొలగింపునకు కసరత్తు


కొనసాగుతున్న గోడ నిర్మాణం

హస్మత్‌పేట బోయిని చెరువు ఒకప్పుడు దోమల వృద్ధి కేంద్రంగా ఉండేది. ఈ చెరువు వల్ల చుట్టుపక్కల 10కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. చెరువు వలన కొందరు ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిన సందర్భాలున్నాయి. చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా చేసి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతూ వచ్చారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవ తీసుకొని చెరువు సుందరీకరణకు 2019లో రూ.14కోట్లు విడుదల చేయించగా.. ఈ పనులు ఇప్పటికే నీటిపారుదల శాఖ అధికారులు పూర్తిచేశారు. అందులో ప్రధానంగా మురుగు కలుస్తున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు.. కాలువ నిర్మాణంతో మళ్లించారు. కట్టపై గోడ లేకపోవడం.. ప్రమాదకరంగా ఉండడంతో 'ఈనాడు' కథనాన్ని ప్రచురించగా ఎమ్మెల్యే స్పందించి రూ.2.50కోట్లను విడుదల చేయించారు. ఇలా ఇప్పటికే 600మీటర్లకు పైగా పొడవు గోడ నిర్మాణం కూడా పూర్తయ్యింది. మిగిలిన 200మీటర్ల గోడ నిర్మాణం, కట్ట సుందరీకరణకు ఇటీవల రూ.2కోట్ల నిధులతో పనులు చేపట్టారు. గోడ నిర్మాణం ముగింపు దశకు చేరగా.. అడ్డుగా ఉన్న స్తంభాలు తొలగించి ఇరువైపులా కాలిబాట నిర్మాణం చేయనున్నారు. కట్టకు ఇరువైపులా గేట్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు కూకట్‌పల్లి సర్కిల్ ఈఈ గోవర్ధన్‌గౌడ్ చెప్పారు.



కూకట్‌పల్లి, బాలానగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి, బాలాజీనగర్: 8008573418
కేపీహెచ్‌బీకాలనీ:8008573195, మూసాపేట:8008573423, అల్లాపూర్:9491124918

మ్యాన్‌హోల్‌పై మూత ఏర్పాటు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి రంగధాముని చెరువు రోడ్డు నుంచి మూసాపేట ఆంజనేయనగర్‌కు వెళ్లే రోడ్డు మలుపులో మంజీరా స్లూయిజ్ వాల్వ్ మ్యాన్‌హోల్ మూత కుంగి ప్రమాదకరంగా మారింది. వర్షం పడినప్పుడు నీరు నిలిచి కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ విషయాన్ని జలమండలి అధికారుల దృష్టికి 'ఈనాడు' తీసుకెళ్లగా వారు సత్వరమే స్పందించి సిబ్బందితో మరమ్మతులు చేయించి మూత పునరుద్ధరించి సమస్యను పరిష్కరించారు.

పూడిక తరలింపు

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: కేపీహెచ్‌బీ పరిధి ధర్మారెడ్డికాలనీ ఫేజ్-1లో రోడ్డు మధ్యలో వదిలేసిన మురుగు పూడిక కుప్పలను జలమండలి సిబ్బంది తొలగించారు. ఎల్ఐజీ 19 ఎదురు లేన్‌లో వరుసగా కుప్పలు ఉండిపోవడంతోపాటు దుర్వాసన వస్తుండటం, వాహనదారుల రాకపోకలకు విఘాతం కలుగుతోంది. దీనిని తొలగించాలని 'ఈనాడు' జలమండలి సిబ్బంది దృష్టికి తీసుకెళ్లడంతో రహదారిని శుభ్రం చేశారు.



కూలిన గోడ .. ప్రమాదకరంగా నాలా


ప్రధాన రహదారి పక్కనే ఉన్న ధ్వంసమైన నాలా

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: కేపీహెచ్‌బీ నాలుగో రోడ్డులో ఓపెన్ నాలా గోడ ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. జీహెచ్ఎంసీ అధికారులు తూతూమంత్రంగా రక్షణ చర్యలు చేపట్టారు. రద్దీ రహదారిలో ఓపెన్ నాలా ప్రమాదకరంగా మారినా పునరుద్ధరణ చర్యల్లేవు. సెప్టెంబరు 21న వాటర్ ట్యాంకర్ అదుపు తప్పి నాలా గోడను ఢీకొట్టి ఇంజిన్ భాగం నాలాలోకి దిగబడి ఆగిపోయింది. నాలా గోడ, ఇనుప కంచె, పైపులు ధ్వంసమయ్యాయి. గతంలో నాలా వద్ద ప్రమాదం చోటుచేసుకుని ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. ఇరుకైన రహదారిలో రద్దీ ఎక్కువని తెలిసినా అధికారులు పనులు చేపట్టకపోవడంతో కాలనీవాసులు మండిపడుతున్నారు. 20 రోజులైనా పట్టించుకున్నవారే లేరని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెట్లకొమ్మలు సైతం నాలాలోకి వేలాడుతున్నాయి. నాలాకు అడ్డుగోడ నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.

త్రుటిలో తప్పిన భారీ ప్రమాదం


పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

గార్లదిన్నె, న్యూస్‌టుడే: గార్లదిన్నె మండలంలోని తిమ్మంపేట సమీపంలో 44వ జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో బస్సు డ్రైవరు అప్రమత్తతతో భారీ ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తెలంగాణ రాష్ట్రం జీడిమెట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 52 మంది ప్రయాణికులతో బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరింది. ఈక్రమంలో హైదరాబాదు నుంచి బెంగళూరుకు బెల్లంతో లోడుతో వెళ్తున్న ట్యాంకరు డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో తిమ్మంపేట సమీపంలో బస్సు ముందు భాగాన్ని ఢీకొంది. ఈఘటనలో బస్సు పొలాల్లోకి దూసుకెళ్లింది. బస్సులో ప్రయాణిస్తున్న హైదరాబాదుకు చెందిన గోపికృష్ణ, ఆజిత్‌ఖాన్, రూపవతి, పూర్ణిమ, శ్యామల, అన్నపూర్ణ, వైజర్‌రెడ్డి, మునిస్వామి, లాలుబాషా, శ్రీకాకుళం చెందిన విశ్వనాథరావు, కర్నూలు జిల్లా లక్ష్మిపురానికి చెందిన గురుమూర్తి, బస్సు డ్రైవరు రాము, ట్యాంకరు డ్రైవరు వసంతరావు గాయపడ్డారు. వీరిని అత్యవసర చికిత్స కోసం పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరికొంత మందిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన ప్రయాణికులను పోలీసులు హైదరాబాదుకు చెందిన మరో బస్సులో సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చారు. ఘటనా స్థలాన్ని శింగనమల సీఐ కౌలుట్లయ్య, ఎస్సై గౌస్‌బాషా పరిశీలించి ట్యాంకరు డ్రైవరు వసంతరావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.


మూసాపేట: అంబేడ్కర్‌నగర్‌లో..


ఫతేనగర్ జవహర్‌కాలనీలోని కనకదుర్గాదేవి ఆలయంలో..


జయ జయహే మహిషాసురమర్దిని

శరన్నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిదో రోజు మహిషాసుర మర్దిని అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మండపాల్లో నిర్వాహకులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


కూకట్‌పల్లి చిత్తారమ్మ ఆలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యుడు రమేశ్


అలంకరణలో మూసాపేట రేణుకాఎల్లమ్మ


కూకట్‌పల్లి చిత్తారమ్మ


బాలానగర్ కన్యకాపరమేశ్వరి ఆలయంలో..

చోరీ కేసులో అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : చోరీ కేసులో అంతర్‌రాష్ట్ర దొంగను అరెస్టు చేసినట్లు మదనపల్లె రూరల్ సీఐ కళా వెంకటరమణ తెలిపారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం కొత్తవారిపల్లె పంచాయతీ పూలవాండ్లపల్లెకు చెందిన రెడ్డిమోహన్ ఇంట్లో ఈ ఏడాది సెప్టెంబరు 26న గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి 8 గ్రాముల బంగారు, రూ.17 వేల నగదు చోరీ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. విచారణ ప్రారంభించి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం తట్టివారిపల్లె వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా అతను అనంతపురం రూరల్ మన్నాల గ్రామానికి చెందిన జె.పుల్లనాయుడుగా గుర్తించారు. అతను ప్రస్తుతం తిరుపతిలోని తీర్థకట్ట వీధిలో ఉంటున్నాడని తెలిపారు. ఇతను మదనపల్లెలోని వివిధ ప్రాంతాల్లో దొంగతనాలు చేశాడని, ఇతని వద్ద నుంచి రూ.1.50లక్షలు విలువైన 30 గ్రాముల బంగారు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇతనిపై ఇది వరకే కర్నూలు, ఆత్మకూరు, ప్రొద్దుటూరు, మార్కాపురం, డోన్, బళ్లారి, తెలంగాణ రాష్ట్రంలోని పలుచోట్ల నేరాలకు పాల్పడ్డాడని, 17 కేసులు ఉన్నట్లు సీఐ తెలిపారు. నిందితుడిని రిమాండుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

భవన నిర్మాణ కార్మికుల నిరసన

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: జగద్గిరిగుట్టలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎంటీ స్థలంలో రెండేళ్లుగా వారు అడ్డా ఏర్పాటు చేసుకుని కూలీ పనులు చేసుకుంటున్న స్థలాన్ని బ్లూక్రాస్ సంస్థకు కేటాయించినందుకు నిరసన చేపట్టారు. సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఏసురత్నం, సీపీఐ మండల కార్యదర్శి ఉమామహేష్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 ఏళ్లుగా జగద్గిరిగుట్ట చివరి బస్టాపు వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అడ్డా ఏర్పాటుచేసుకుని పనిచేస్తున్నారన్నారు.



బొమ్మలు ఏర్పాటు చేసి.. నిర్వహణ మరచి

నగర సుందరీకరణలో భాగంగా కూకట్‌పల్లి చౌరాస్తాలో ఏర్పాటు చేసిన బొమ్మలకు తొడిగిన దుస్తులు చిరిగిపోయాయి. దీంతో ఆ బొమ్మలు అందహీనంగా దర్శనమిస్తున్నాయి.




ఘనంగా ప్రపంచ గుడ్డు దినోత్సవం

కేపీహెచ్‌బీ కాలనీ, న్యూస్‌టుడే: కేపీహెచ్‌బీలో శుక్రవారం ప్రపంచ గుడ్డు దినోత్సవం నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ రోజూ గుడ్డు తినడంతో ఆరోగ్యాంగా ఉండొచ్చన్నారు. నవంబర్ 26 నుంచి 29 వరకు అంతర్జాతీయ కోళ్ల ప్రదర్శన ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రప్రసాద్‌కు పరామర్శ



కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: కుమార్తెను కోల్పోయిన సినీనటుడు రాజేంద్రప్రసాద్‌ను శుక్రవారం తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ అధ్యక్షుడు, తమిళనాడు తెలుగు యువశక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి పరామర్శించారు.



విజయదశమి శుభాకాంక్షల ప్రత్యేక అనుబంధం నేటి సంచికతో ఉచితంగా అందుకోగలరు.

కోనేర్లలో వ్యర్థాల తొలగింపు



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: బతుకమ్మ పండగ ముగియడంతో కోనేరులను శుభ్రం చేసే ప్రక్రియ మొదలైంది. కూకట్‌పల్లి రంగధాముని చెరువు కట్టపై బతుకమ్మ సంబరాలు చేసి.. కోనేరులో భారీగా బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కోనేరు పూర్తిగా నిండిపోవడంతో వ్యర్థాలను శుక్రవారం సిబ్బంది తీయడం ప్రారంభించారు. దీంతో పాటు ఓల్డ్‌బోయిన్‌పల్లి, అంబీర్ చెరువుల కోనేరులను శుభ్రం చేయాల్సి ఉంది.

వివాహమైన నెల నుంచే వేధింపులు

సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని బలవన్మరణం



కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: వివాహమైన 8 నెలలకే సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని బలవన్మరణానికి పాల్పడిన ఘటన కేపీహెచ్‌బీ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వరరావు, బాధిత మహిళ తండ్రి వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం, నందిపేటకు చెందినరావుల బుచ్చిరెడ్డి, కవిత దంపతుల కుమార్తె **సుప్రియరెడ్డి(26)**ను అదే జిల్లా దేవరకద్ర మండలం లక్ష్మీపల్లికి చెందిన మద్దూరు రాఘవేందర్‌రెడ్డికి ఇచ్చి మార్చి 24న వివాహం చేశారు. ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. కేపీహెచ్‌బీ ఠాణా పరిధి శంషీగూడలో ఉంటున్నారు. వివాహమైన నెల నుంచే రాఘవేందర్‌రెడ్డిని భార్యని వేధించసాగాడు. తాను చెప్పినట్టే వినాలని, ఆమె జీతం తన బ్యాంకు ఖాతాలోనే జమచేయాలని, ఇల్లు కట్టుకునేందుకు ఆమె పుట్టింటి నుంచి 3 ఎకరాలు రాయించుకురావాలని సుప్రియను రాఘవేందర్‌రెడ్డి ఒత్తిడి చేయసాగాడు. జీతం బ్యాంకు ఖాతాలోకి బదిలీ చేయించుకున్నా పర్వాలేదు. తమ కుమార్తెను మంచిగా చూసుకోవాలని సుప్రియ తల్లిదండ్రులు వియ్యంకులకు చెప్పారు. ఇలా గొడవల్లో సాగుతోన్న రాఘవేందర్‌రెడ్డి-సుప్రియ సంసారంలో గురువారం రాత్రి తీవ్ర విషాదం చోటుచేసుకుంది. 11.30 గంటల సమయంలో సుప్రియ ఉరివేసుకున్నట్టు పక్కింటి వారు ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. ఆ సమయంలో రాఘవేందర్‌రెడ్డి విధులకు వెళ్లాడు. తమ కుమార్తె రాత్రి 8 గంటల సమయంలో తమతో బాగానే మాట్లాడిందని, ఆమె మృతిపై అనుమానం ఉన్నట్టు పోలీసులకు ఫిర్యాదు చేశామని బుచ్చిరెడ్డి తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హిజ్రాల ఘర్షణ.. కేసు నమోదు

బాలానగర్, న్యూస్‌టుడే: దసరా మామూళ్ల విషయంలో హిజ్రాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణలో పలువురిపై కేసులు నమోదయ్యాయి. బాలానగర్ సీఐ నరసింహరాజు కథనం ప్రకారం.. శుక్రవారం శోభన సెంటర్ మార్కెట్‌లో కొందరు హిజ్రాలు దసరా మామూళ్లు వసూలు చేస్తున్నారు. ఇదే సమయంలో మరికొందరు హిజ్రాలు వచ్చి తమ ప్రాంతంలో ఎందుకు డబ్బులు వసూలు చేస్తున్నారంటూ వారిపై గొడవకు దిగారు. దీంతో ఇరు వర్గాల మధ్య కొట్లాట జరిగింది. పోలీసులు ఇరువురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

శేరిలింగంపల్లి

•శేరిలింగంపల్లి •పటాన్‌చెరు

బీసీ కుల గణనపై హర్షం



సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నీలం మధు

పటాన్‌చెరు: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అమలు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ పార్టీ నాయకుడు నీలం మధు హర్షం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. బీసీల సామాజిక, ఆర్థిక కుల సర్వే 60 రోజుల్లో పూర్తి చేసి, స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అమలు చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయమని చెప్పారు. సామాజిక న్యాయం దిశగా పాలన సాగుతుందని తెలిపారు.

తాగునీటి బిల్లుల చెల్లింపునకు అవకాశం

చందానగర్: తాగునీటి మొండి బకాయిదారులకు బిల్లుల చెల్లింపునకు జలమండలి విభాగం ఓటీఎస్ (వన్ టైం సెటిల్‌మెంట్) స్కీం ద్వారా అవకాశం కల్పిస్తోంది. ఈనెల 31 లోగాఅపరాధ రుసుం, వడ్డీ లేకుండా బకాయి బిల్లులు చెల్లించుకోవచ్చు. భవిష్యత్తులో తాగునీటి బిల్లులు సకాలంలో చెల్లిస్తామని, ఒకసారి ఓటీఎస్ స్కీం వినియోగించుకుంటామని బకాయిదారుడు ఒప్పంద పత్రం హఫీజ్‌పేట్ డివిజన్ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని డివిజన్ 15 జీఎం బ్రిజేష్‌కుమార్ తెలిపారు.

మహిషాసురమర్దిని.. శక్తిరూపిణి



సుమిత్రానగర్ కనకదుర్గాదేవి



వివేకానందనగర్‌లో..



గీతంలో మహిషాసుర మర్దిని నాటక ప్రదర్శన



రాయదుర్గం మండపంలో..

వివేకానందనగర్‌కాలనీ, భెల్ (శేరిలింగంపల్లి), చందానగర్, పటాన్‌చెరు, రామచంద్రాపురం రూరల్, రాయదుర్గం, న్యూస్‌టుడే: నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగు తున్నాయి. సద్దుల బతుకమ్మ పండుగ గురువారం అర్ధరాత్రి దాటేవరకు కొనసాగింది. తెల్లాపూర్, అమీన్‌పూర్, భారతినగర్ డివిజన్ పరిధి ఎల్‌ఐజీ కాలనీలో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఎల్‌ఐజీ కాలనీలో ఉత్తమ బతుకమ్మలకు ముగ్గురు మహిళలకు కార్పొరేటర్ సింధు బహుమతులు అందజేశారు. రుద్రారం గ్రామం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం నవరాత్రి ఉత్సవంతోపాటు విద్యార్థులు బతుకమ్మ జగ్ను- ఏ-బహారా అనే పేరుతో ఉత్సవాలు జరిపారు. మహిషాసుర మర్దని నాటిక ప్రదర్శించారు. బతుకమ్మ ఆడుతూ పాటలు ఆలపించారు. బీహెచ్ఈఎల్ పరిశ్రమలో కార్మికులు ఆయుధ పూజలు చేశారు.



చందానగర్ కేఎస్ఆర్ ఎన్‌క్లేవ్ సర్వీ సమాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుర్గామాతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



వివేకానందనగర్‌కాలనీలో చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే గాంధీ

వివేకానందనగర్ కాలనీ, న్యూస్‌టుడే: నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన 50మందికి శుక్రవారం ఎమ్మెల్యే గాంధీ సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. వివేకానందనగర్‌కాలనీలోని ఆయన కార్యాలయంలో మొత్తం రూ.21,34,000 చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు చంద్రకాంత్‌రావు, రాజేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గీతంలో ప్రపంచ వాస్తు శిల్పుల దినోత్సవం

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం ప్రపంచ వాస్తు శిల్పుల దినోత్సవాన్ని నిర్వహించారు. భవనాల రూపకల్పనపై ప్రత్యక్షంగా బొమ్మల రూపంలో గీసి చూపిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. హైదరాబాద్ చుట్టుపక్కల తీసిన ఛాయా చిత్రాలను ప్రదర్శించి గతంలో జరిగిన నిర్మాణ పనుల విధి విధానాలపై అధ్యాపకులు వివరించారు. కార్యక్రమంలో సహాయ ఆచార్యుడు తపస్విత బంజా, శివాని, భవ్య, మస్కాన్ అను శ్రీ తదితరులున్నారు.

కార్మికులకు దుస్తుల పంపిణీ

వివేకానందనగర్‌కాలనీ, న్యూస్‌టుడే: డివిజన్ పరిధిలోని కార్మికులకు శుక్రవారం వివేకానందనగర్‌కాలనీలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి దుస్తులు పంపిణీ చేశారు. దసరా పండుగను పురస్కరించుకొని పారిశుద్ధ్య, ఎంటమాలజీ, ఎలక్ట్రికల్ సిబ్బంది 130 మందికి దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన భారీ ప్రమాదం

12 మందికి గాయాలు

గార్లదిన్నె, న్యూస్‌టుడే: గార్లదిన్నె మండలంలోని తిమ్మంపేట సమీపంలో 44వ జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో బస్సు డ్రైవరు అప్రమత్తతతో భారీ ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు జహీరాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 52 మంది ప్రయాణికులతో బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరింది. హైదరాబాదు నుంచి బెంగళూరుకు బెల్లంపాకు లోడుతో వెళ్తున్న ట్యాంకరును డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో తిమ్మంపేట సమీపంలో బస్సు ముందు భాగాన్ని ఢీకొంది. ఈఘటనతో బస్సు బోల్తా పడింది. బస్సులో ప్రయాణిస్తున్న హైదరాబాదుకు చెందిన గోపికృష్ణ, అక్షిత్ బాబు, భూపతి, పూర్ణిమ, శ్యామల, అన్నెగౌడ్, వైఆర్‌రెడ్డి, మునిస్వామి, లాలుబాషా, శ్రీకాకుళం చెందిన విశ్వనాథరావు, కర్నూలు జిల్లా లక్ష్మీపురానికి చెందిన గురుమూర్తి, బస్సు డ్రైవరు రాము, ట్యాంకరు డ్రైవరు వసంతరావు గాయపడ్డారు. వీరిని పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరికొంత మందిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వీరిలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. మిగిలిన ప్రయాణికులను పోలీసులు హైదరాబాదుకు చెందిన మరో బస్సులో సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చారు. ఘటనా స్థలాన్ని శింగనమల సీఐ కౌలుట్లయ్య, ఎస్సై గౌస్‌బాషా పరిశీలించి ట్యాంకరు డ్రైవరు వసంతరావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

భార్య వేరుగా ఉంటోందని ఆత్మహత్య

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: భార్య తనతో కాకుండా వేరుగా ఉంటుందని మద్యం తాగి ఓ కూలీ ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. పటాన్‌చెరు ఎస్సై వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరు రామేశ్వరం బండ వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన సాయికుమార్(24) దేవిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. మద్యం తాగి తరచూ భార్యతో గొడవపడేవాడు. అది భరించలేక ఆమె భర్తతో కాక అదే కాలనీలో వేరుగా ఉంటుంది. భార్య తనతో ఉండడం లేదని మద్యం తాగి గురువారం రాత్రి తన ఇంటిలో ఇనుప చువ్వకు చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి అదృశ్యం



వంశీ

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: పటాన్‌చెరు ఠాణా పరిధిలో ఓ యువకుడు అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరు జేపీ కాలనీకి చెందిన వంశీ(21) ఈనెల 6న కారు డ్రైవింగ్ చేసేందుకు వెళుతున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లాడు. తర్వాత ఇంటికి తిరిగి రాలేదు. అతని ఫోన్ చేసినా స్పందనలేదు. కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. తల్లి దేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT KUKATPALLY
O.S.No.129 OF 2024

BETWEEN

Smt. Ketineni Prathyusha Sai, Aged about 30 years, D/o. Late Sri. Ketineni Kesava Rao, R/o H.No 8-479, Allwyn Colony, Miyapur, Serilingampally, Hyderabad-500049, Currently Residing R/o 2726, Aubrey Street, Unionville North Carolina, USA-28110 ...Plaintiff

AND

1. **Mandal Revenue Officer, Serilingampally**, Door No 2-54/A, Deputy Collector & Mandal Revenue Office Building, Serilingampally, R.R.Dist., - 500019
2. All Concerned ...Defendants

Whereas, the Plaintiff filed a suit praying the Hon'ble Court to declare her as the legal heir of the deceased i.e., Sri.Ketineni Kesava Rao with respect to the following properties-

SCHEDULE OF PROPERTY - 1

Open Plot of land bearing Plot No.479, ad. 150 Sq.Yards in Sy.No69, situated at Miyapur Village, Serilingampally Mandal, R.R. District bounded by- **NORTH:** 30' wide Road, **SOUTH:** Plot No. 486, **EAST:** Plot No.109, **WEST:** Plot No. 480 (Door No.8/479 with built up area of 616.45 sq. feet) purchased via sale deed bearing Doc.No.11406 of 1993

SCHEDULE OF PROPERTY – 2

Open Plot bearing Plot No. 386, in Sy.Nos.119/EE, 120/AA, ad. 200 Sq.Yards situated at Teegapur Village, Mandal Kothur, Sub Registrar Shadnagar, Dist Registrar Mahabubnagar and bounded by- **NORTH:** Plot No.385, **SOUTH:** Plot No. 387, **EAST:** 33'- 0" wide Road, **WEST:** Plot No.375 purchased via sale deed bearing Doc.No.9926 of 2006

SCHEDULE OF PROPERTY – 3

Open Plot ad. 200 Sq.Yards in Sy.No.143/1, situated at Zamidintakurru Gram & Panchayat, Pedaparupudi Mandal Krishna District, Andhra Pradesh and bounded by- **EAST** : Plot No.131, **SOUTH:** 40 feet wide Road, **WEST:** 40 feet wide Road, **NORTH:** Plot No. 125 purchased via sale deed bearing Doc.No. 400 of 2016

DETAILS OF MOVEABLE PROPERTY-4

Maruti Alto K10 VXI BSIV, bearing Registration No.TS07FK9645, issued by RTA Ranga Reddy.

Therefore, this Notice is issued against General Public (All Concerned) to file objections to the same on or before the 30th of October, 2024 at 10.30 O' Clock failing which the suit shall be decided in accordance with the law.

ADVOCATE FOR THE PLAINTIFF
MOIRA LEGAL, M.SRIKANTH BANARJI & ASSOCIATES

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, మా క్లయింట్లు 1) శ్రీ ఇరుకుల్ల పవన్‌కుమార్, తండ్రి: నాగభూషణం, వృత్తి: డాక్టర్ మరియు 2) శ్రీమతి అన్నం పద్మప్రియ, భర్త: పవన్‌కుమార్, వృత్తి: డాక్టర్, వీరి నివాసం: ముకరంపుర, కరీంనగర్ గారలు ఈ క్రింది షెడ్యూలులోని ఆస్తిని మెస్సర్స్ రంగ ప్రాపర్టీస్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజింగ్ పార్ట్‌నర్స్ 1) కొత్త అనిల్‌కుమార్, తండ్రి: నరసింహులు, ఇ.నెం. 11-13-126/1, రోడ్ నెం. 3, అల్లపురి, ఆర్.కె.పురం, కొత్తపేట, సరూర్‌నగర్, రంగారెడ్డి జిల్లా, 2) కొత్త భాస్కర్‌రావు, తండ్రి: శంకరయ్య, ఫ్లాట్ నెం. 80, సంజీవ్ హౌసింగ్ కాలనీ, మహేంద్రహిల్స్, ఈస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్, 3) కొత్త ప్రణవ్‌రాజ్, తండ్రి: సంజయ్‌కుమార్, ఇ.నెం. 5, లగ్జర గ్రీన్స్, ఎయిర్‌పోర్స్ స్టేషన్, న్యూబోయినిపల్లి, సికింద్రాబాద్, 4) కొత్త శ్రీ శౌర్య, తండ్రి: కొత్త శరత్‌చంద్ర విజయ్‌కుమార్, ఇ.నెం. 5, లగ్జర గ్రీన్స్, ఎయిర్‌పోర్స్ స్టేషన్, న్యూబోయినిపల్లి, సికింద్రాబాద్ గార్ల వద్ద కొనుగోలు చేయుటకు తేది: 31-08-2024 రోజున విక్రయ ఒప్పందం వ్రాసుకొని కొంత డబ్బు బయానాగా చెల్లించియున్నారు. లోగడ పైవారు సదరు ఆస్తిని సిహెచ్.ఉత్తం, తండ్రి: శ్రీనివాసులు గారి నుండి రిజిస్టర్ డాక్యుమెంటు నెం. 7300/2023, తేది: 11-05-2023న కొనుగోలు చేసియున్నారు. అంతకుముందు ఉత్తం గారు మెస్సర్స్ సుప్రీం ల్యాండ్ మార్క్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ పార్ట్‌నర్ సి.కల్యాణ్ & వి.శ్రీనివాస్‌రావు వీరి జిపిఎ ప్రతినిధి అయిన కె.బాలకోటిరెడ్డి గారి వద్ద రిజిస్టర్ డాక్యుమెంట్ నెం. 1877/2023, తేది: 03-02-2023 ద్వారా కొనుగోలు చేసియుండిరి. అంతకుముందు సుప్రీం ల్యాండ్‌మార్క్ గారు కె.శ్రీధర్ గారి వద్ద ఫైల్ నెం. 8943/ఎఆర్/2022 ద్వారా కొనుగోలు చేసియుండిరి. కె.శ్రీధర్ గారు ఇదే ఆస్తిని మాసుమా బేగం గారి వద్ద, వీరు అగ్రిమెంట్ ఆఫ్ సేల్ ద్వారా శ్రీమతి డి.ఉష గారి వద్ద కొనుగోలు చేసి యుండిరి. డి.ఉష గారు ఐడీఎల్ కెమికల్ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌజ్ బిల్డింగ్ సొసైటీ గారి వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 7436/1995, తేది: 05-07-1995 ద్వారా కొనుగోలు చేసియుండిరి.

కావున ఈ క్రింది షెడ్యూలులోని ఆస్తి కొనుగోలుపై ఎవరికైనా అక్షేపణలు గాని, అభ్యంతరాలు గాని ఉన్నయెడల సంబంధిత ఒరిజినల్ ఆధారాలతో ఈ క్రింది అడ్రస్‌లో 7 రోజుల్లోగా సంప్రదించగలరు. గడువు తర్వాత నా క్లయింటు మిగతా డబ్బులు చెల్లించి, రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. తర్వాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

ఆస్తి షెడ్యూలు

రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి షేర్‌లింగంపల్లి సర్కిల్ మరియు మండలంలోని కొండాపూర్ గ్రామంలో సర్వే నెం. 205, ప్లాట్ నెం. 560-ఎ, విస్తీర్ణం: 218 చ.గ.లులో ఇంటి నిర్మాణం గల ఇల్లు స్టిల్ట్ మరియు 2 పై అంతస్తులు దాని హద్దులు: తూర్పు: ఇతరుల భూమి, పడమర: ప్లాట్ నెం. 561, ఉత్తరం: 30 ఫీట్ల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 571.

సం/-. **(కె.గోపాల్‌రెడ్డి)**, న్యాయవాది
సెల్: 98490 59459, కరీంనగర్

బ్యాంక్ ఆఫ్ బరోడా - ఆపరేషన్స్ అండ్ సర్వీసెస్
తెలంగాణ నార్త్ రీజియన్. ఫోన్: 040-23429412

లీజుపై ప్రాంగణం కొరకు ప్రకటన

బ్యాంక్ ఆఫ్ బరోడా, జోనల్ కార్యాలయము, హైదరాబాద్ వారు హైదరాబాద్, కూకట్‌పల్లి, నిజాంపేట్ రోడ్డులో హౌసింగ్ శాఖను ఏర్పాటు చేయడానికి సుమారు 2000-2350 చదరపు అడుగుల కార్పెట్ విస్తీర్ణం కలిగి గ్రౌండ్‌ఫ్లోర్ లేదా ఫస్ట్ ఫ్లోర్ లేదా గ్రౌండ్‌ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ కలిపి తగినంత విద్యుత్‌శక్తితో అన్ని సౌకర్యాలు కలిగిన ప్రాంగణం యొక్క యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్స్ నుండి ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు. ప్రాంగణం వెంటనే లేదా 3 నెలలలోపు స్వాధీనం చేసుకొనుటకు సిద్ధంగా ఉండాలి. ఉద్దేశించిన ఆఫర్‌లు పైన తెలిపిన చిరునామాకు 02.11.2024 తేదీలోగా లేదా అంతకు ముందుగా "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్ బిడ్" రెండు వేర్వేరు సీల్డ్ కవర్‌లలో సమర్పించవలెను. పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ / గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్‌కు చెందిన ప్రాంగణాలకు ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కోసం దయచేసి మా వెబ్‌సైట్ www.bankofbaroda.com లోని టెండర్ల విభాగంలో లాగిన్ అవ్వగలరు. ఎటువంటి కారణాలను చూపకుండానే ఏదైనా ఆఫర్‌ను అంగీకరించడానికి లేదా తిరస్కరించే హక్కు బ్యాంకుకు కలదు. అప్లికేషన్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం: 02.11.2024, మ॥ 3.00 గం॥ల వరకు. సం/- జనరల్ మేనేజర్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్

శేరిలింగంపల్లి

•శేరిలింగంపల్లి • పటాన్‌చెరు

'ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఎందుకు స్పందించలేదు?'

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: మంత్రి కొండా సురేఖ తప్పు చేశారంటున్న సినీ పెద్దలు, కొందరు రాజకీయ నాయకులు ఫోన్ ట్యాపింగ్ వెలుగు చూసినపుడు ఎందుకు స్పందించలేదని మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఆధారంగానే మంత్రి మాట్లాడారు తప్ప వ్యక్తిగతంగా ఎవ్వరిని ఇబ్బందిపెట్టాలనే ఆలోచన కాదన్నారు. సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ. . బలహీన వర్గాలకు చెందిన మహిళా మంత్రులు కొండా సురేఖ, సీతక్కలపై తరచూ అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం అవినీతి, ఫోన్ ట్యాపింగ్‌పై కేంద్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదన్నారు. కేసీఆర్ బాధితుల్లో తానూ ఉన్నానని, ఉద్యమ సమయంలో నగరంలో తనకున్న ప్లాట్లు విక్రయించేలా చేశారని, అలాగైతేనే టికెట్ ఇస్తానని, మొత్తం స్థలాలను స్వాహా చేయించారని ఆరోపించారు. ఆయన కుటుంబం భూకబ్జాలు, నయీమ్, గోల్డ్ ప్రసాద్‌ల నుంచి కాజేసిన మొత్తం బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి విరాళం



దాతకు పత్రం అందజేస్తున్న సూపరింటెండెంట్ రాజు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం సమకూరింది. హైదరాబాద్‌లోని చందానగర్‌కు చెందిన విస్సంశెట్టి రాధిక ఆ మొత్తాన్ని దేవస్థానం సూపరింటెండెంట్ రాజుకి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా దాతను ప్రత్యేకంగా అభినందించి, స్వామి వారి ప్రసాదాలు, నిత్యాన్నదాన పత్రం అందజేశారు.

నేత్రపర్వం.. శాస్త్రీయ నృత్యాభినయం





మాదాపూర్, న్యూస్‌టుడే: శిల్పారామంలో శుక్రవారం సాయంత్రం కళాకారులు చూడముచ్చటైన శాస్త్రీయ నృత్యప్రదర్శనతో ఆకట్టుకున్నారు. బెంగళూరుకు చెందిన ఐక్యం డ్యాన్స్ కంపెనీ బృందం భరతనాట్య ప్రదర్శన నేత్రపర్వంగా సాగింది. చక్కటి హావభావాలతో లయాత్మంగా వారు ప్రదర్శించిన గణేశాపంచరత్న, దేవిస్తుతి, ఓంకార రూపిణి, తిల్లాన నృత్యాంశాలు అందరినీ అలరించాయి. అనంతరం నాట్యగురువు ఆనంద శంకర్ జయంత్ శిష్యబృందం శ్రీ నృత్యరూపకాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. వినసొంపైన కీర్తనలకు అనుగుణంగా నృత్యాభినయంతో చూపరులను మంత్రముగ్ధుల్ని చేశారు.

ప్రేమ పేరుతో వేధింపులు.. యువకుడిపై కేసు

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: యువతిని వేధిస్తున్న యువకుడిపై పటాన్‌చెరు ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా సిర్గాపూర్ మండలానికి చెందిన యువతి ఏఎన్ఎంగా పని చేస్తుంది. ఆరు నెలల క్రితం ఆటోడ్రైవర్ నేనావత్‌రెడ్డితో పరిచయమైంది. ప్రేమిస్తున్నానని చెప్పి యువతితో చనువుగా ఉండటంతో అతనితో బయటకు వెళ్లింది. ఈ సమయంలో ఆటో డ్రైవర్ ఫొటోలు తీసుకున్నాడు. రెండు నెలలుగా అతని ప్రవర్తన నచ్చక మాట్లాడటం మానేసింది. ఆమె శిక్షణ పొందే పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి తనతో మాట్లాడాలని లేకుంటే తీసుకున్న ఫొటోలు అందరికీ చూపిస్తానని బెదిరించేవాడు. ఈనెల 10న బీరంగూడ కూడలిలో బస్సు కోసం వేచి ఉండగా నేనావత్ రెడ్డి వచ్చి నీవు ఎవరితో మాట్లాడావు ఎవరితో తిరుగుతున్నావంటూ ఆమె చెంపపై కొట్టి ఫోన్ గుంజుకున్నాడు. అక్కడ ఉన్నవారు ఆమెను బస్సు ఎక్కించడంతో పటాన్‌చెరుకు వచ్చింది. అతను వెంబడించి పటాన్‌చెరు ప్రభుత్వాసుపత్రి వద్దకు రాగానే మళ్లీ కొట్టి ఫోను నేలకేసి కొట్టాడు. భయంతో మహిళా వసతి గృహంలోకి వెళుతుండగా గేటు వద్ద గొడవ చేశాడు. శుక్రవారం కూడా వసతి గృహం ముందుకు వచ్చి వస్తావా రావా అంటూ బెదిరింపులకు దిగాడు. దీంతో బాధితురాలు పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుత్బుల్లాపూర్

శిల్పారామంలో ప్రత్యేక కార్యక్రమాలు నేడు

ఉప్పల్, న్యూస్‌టుడే: దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్‌లోని శిల్పారామంలో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి. సాయంత్రం జమ్మిపూజతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. శుక్రవారం శిల్పారామంలో నాట్య గురువు ప్రతిభారాజ్‌గౌడ్ శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి, జానపద నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి.


కళాకారుల నృత్య ప్రదర్శన


సంప్రదాయ కళలను పరిరక్షించుకుందాం

గాంధీనగర్: సంప్రదాయ కళలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సిలికాన్ ఆంధ్ర ప్రొ.వేలూరి సుమిత్ర అన్నారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వైఎస్‌ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిక్కడపల్లిలో నిర్వహించిన కూచిపూడి నృత్యప్రదర్శన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. దసరా కవితలు, పాటలు పూర్వ వైభవాన్ని గుర్తుచేస్తాయన్నారు. కళాకారుల కూచిపూడి నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం నృత్యకళాకారులకు ప్రశంసాపత్రాలను అందజేసి సన్మానించారు. నిర్వహణ సంస్థ ఛైర్మన్ వైఎస్‌ఆర్ మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మనస్విని, ములుగు వర్ష, కావేరి, శ్రావ్య, అరుణా శ్రీనివాస్, రామ్‌కిషన్, అన్నపూర్ణ, మంజుల, అనంతరామకృష్ణ, సుబ్బలక్ష్మి, ప్రసాద్, రాణి పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట సీఐగా నర్సింహా


విధుల్లో చేరిన సీఐ

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: జగద్గిరిగుట్ట సీఐగా కేతూరి నర్సింహ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ 18 నెలలపాటు సీఐగా పనిచేసిన క్రాంతికుమార్ మియాపూర్‌కు బదిలీకాగా ఆయన స్థానంలో మేడ్చల్ సీసీఎస్‌లో సీఐగా పనిచేసిన కేతూరి నర్సింహ ఇక్కడికి వచ్చారు. శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతియుత వాతావరణం నెలకొల్పి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండేందుకు కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పూర్తిస్థాయిలో సహకరించాలని ప్రజలను కోరారు.



విజయదశమి శుభాకాంక్షల ప్రత్యేక అనుబంధం నేటి సంచికతో ఉచితంగా అందుకోగలరు.

భవనాల క్రమబద్ధీకరణకు మోక్షమెప్పుడో..?

- దరఖాస్తులు అందజేసి తొమ్మిదేళ్లు
- జరిమానాతో పన్నులు చెల్లించలేక బెంబేలు

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే: జీహెచ్‌ఎంసీ అనుమతులు లేకుండా నిర్మించిన ఇళ్లు, భవనాలను క్రమబద్ధీకరించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోంది. కానీ పునర్‌మదింపు పేరుతో మాత్రం సంబంధిత నిర్మాణాలకు వంద శాతం జరిమానాలతో ఆస్తి పన్ను విధిస్తుండడం విమర్శలకు తావిస్తోంది. నిధులు లేక విలవిలలాడుతున్న జీహెచ్‌ఎంసీ ఖజానాను నింపేందుకు తాజాగా డ్రోన్ కెమెరాలు, శాటిలైట్ ద్వారా సర్వేలు నిర్వహించి అనుమతి లేని ఇళ్లు, భవనాలకు రెండున్నరేళ్ల బకాయిలతో ఆస్తిపన్ను విధిస్తూ యజమానుల నడ్డి విరుస్తుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్లలో 70 శాతం ఇళ్లు, భవనాలకు నిర్మాణ అనుమతులు లేవు. కానీ సంబంధిత భవనాలకు భారీగా ఆస్తిపన్ను విధించి జప్తు నోటీసులు జారీచేస్తుండడంతో యజమానులు బెంబేలెత్తుతున్నారు. ఏటా ఫిబ్రవరి, మార్చి నెలల్లో నిర్వహించే ఆస్తి పన్ను పరిష్కార వేదికకు వచ్చే దరఖాస్తుల్లో 80 శాతం ఇవే ఉంటున్నాయి. 2015 నవంబరులో అప్పటి ప్రభుత్వం అనుమతి లేని భవనాలను క్రమబద్ధీకరణ (బీఆర్ఎస్) పథకంలో క్రమబద్ధీకరించుకునే వెసులుబాటు కల్పించింది. దీంతో జంట సర్కిళ్లలో ఈ పథకం కింద క్రమబద్ధీకరణకు 7356 దరఖాస్తులు వచ్చాయి. కానీ ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ అప్పట్లో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ సంస్థ ఉన్నత న్యాస్థానంలో వాజ్యం దాఖలు చేయడంతో సంబంధిత అర్జీలను పరిశీలించకుండా పక్కన పెట్టారు.


పట్టణంలో వెలసిన నిర్మాణాలు

60 శాతం బస్తీలు, కాలనీలు..

జంట సర్కిళ్లలో 60 శాతం బస్తీలు, కాలనీలు ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు వెలిశాయి. ఆయా ప్రాంతాల్లో భవన నిర్మాణ అనుమతులు జారీచేసే అవకాశం ఉండదు. దీంతో అయా ప్రాంతాల్లో అనుమతులు లేకుండానే బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో రూ.కోట్లు వెచ్చించి మౌలిక వసతులు కల్పిస్తున్న అధికారులు.. భవనాల క్రమబద్ధీకరణపై దృష్టిసారించడంలేదు. దీనికితోడు అనుమతి లేని లేఅవుట్లలో స్థలాలు కొనుగోలు చేసినవారు గతంలో ఎల్ఆర్ఎస్ పథకం కింద క్రమబద్ధీకరించుకొని జీ+2 నిర్మాణ అనుమతులు తీసుకుని మూడు నాలుగు అంతస్తులు నిర్మించారు. మరికొందరు ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేస్తున్నారు. ఇలా నిర్మించిన భవనాలకు క్రమబద్ధీకరించకుండా 100 శాతం జరిమానాలతో ఆస్తిపన్ను వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని పలువురు స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

కుత్బుల్లాపూర్ - 80085 73403, దుండిగల్ - 80085 73410
షాపూర్‌నగర్: 8008573404, పేట్‌బషీరాబాద్: 8008573405
నిజాంపేట: 8008573423, జీడిమెట్ల: 8008574405

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే:

? గాజులరామారం డివిజన్ పరిధిలోని హెచ్‌ఏఎల్ కాలనీలో రోజు విడిచి రోజు శుభ్రం చేయడం లేదు. నెల రోజులుగా ఒక్క రోడ్డులో కూడా పారిశుద్ధ్య కార్మికులు పనిచేయలేదు. – వెంకటప్పయ్య, హెచ్‌ఏఎల్ కాలనీ

✓ నిత్యం ప్రధాన రహదారులు, రెండుమూడు రోజులకోసారి వీధులను తప్పకుండా శుభ్రం చేస్తారు. సిబ్బందిని పంపించి ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తాం. – మమత, వైద్యాధికారి, జీహెచ్‌ఎంసీ

? సూరారం డివిజన్ కళావతినగర్‌లోని ఆంజనేయస్వామి దేవాలయం వీధిలో ఇంటి నంబరు 35-277 వద్ద నాలుగు వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి అంధకారం నెలకొంటోంది. –అంజయ్య, కళావతినగర్

✓ సిబ్బందిని పంపించి కొత్త వీధిదీపాలను ఏర్పాటుచేయిస్తాం. –రఘుపతిరెడ్డి, జీహెచ్‌ఎంసీ, విద్యుత్తు విభాగం

ఆలయ ప్రధాన ద్వారం పునర్నిర్మాణానికి అంకురార్పణ


పూజల్లో పాల్గొన్న ప్రతినిధులు

కుత్బుల్లాపూర్(రంగారెడ్డినగర్): రంగారెడ్డినగర్ డివిజన్ ఇందిరాగాంధీనగర్‌లో నల్లపోచమ్మ ఆలయం ప్రధాన ద్వారం పునర్నిర్మాణానికి అంకురార్పణ చేశారు. ప్రధాన ద్వారం నిర్మాణ దాతలు ఆదర్శనగర్‌కు చెందిన మిదొడ్డి రామకృష్ణ, గోపి సహకారంతో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కె.జయరాం, జేఏసీ కన్వీనర్ రవీందర్‌గుప్తా, గోపాల్, శంకర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

మురుగు నిలిచి.. ఇబ్బందులు కలిగించి



గాజులరామారం సర్కిల్ కైసర్‌నగర్‌లో రహదారి దెబ్బతింది. మురుగు కూడా రోడ్డుపైనే నిలుస్తోంది. వాహనదారులు, పాదచారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారుల అభివృద్ధికి ఇటీవల అంచనాలు రూపొందించామని, నిధులు మంజూరుకాగానే టెండర్లు నిర్వహించి పనులు చేపడుతామని సర్కిల్ ఈఈ కిష్టప్ప తెలిపారు.
–న్యూస్‌టుడే, కుత్బుల్లాపూర్

రావణ దహనానికి ఏర్పాట్లు


కొంపల్లి ఊర చెరువు కట్టపై రావణుడి కటౌట్

కొంపల్లి(పేట్‌బషీరాబాద్): కొంపల్లికి చెందిన భారాస నేత, మున్సిపల్ ఛైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ ఆధ్వర్యంలో కొంపల్లిలో 24 ఏళ్లుగా రావణ దహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గతంలో 30 అడుగుల ఎత్తుతో 10 తలల రావణుడి ప్రతిమను ఏర్పాటు చేసేవారు. ప్రస్తుతం రావణుడి విగ్రహం ఎత్తు మరో 10 అడుగులు పెంచారు. నగరంలోని ఖైరతాబాద్‌కు చెందిన కళాకారుడు లక్ష్మీనారాయణ పది రోజులుగా 20 మంది కార్మికులతో దీన్ని ఏర్పాటు చేయిస్తున్నారు. 40 అడుగులతో ఏర్పాటు చేసిన ప్రతిమకు రూ.2.20 లక్షలు ఖర్చయినట్లు తెలిపారు. ఈ సారి వాటర్ ప్రూఫ్‌నకు సంబంధించిన రంగులు వాడినట్లు చిత్రకారుడు చెప్పారు. ప్రతిమ వెనుక భాగంలో పెద్ద ఎత్తున బాణసంచా ఏర్పాటు చేసి గ్రామస్థుల మధ్య శనివారం సాయంత్రం దసరా ఉత్సవాల సందర్భంగా కాల్చనున్నారు.

● కుత్బుల్లాపూర్ గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం వద్ద నిర్వహించనున్న దసరా వేడుకలు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కె.ఎం.ప్రతాప్, యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.పి.విశాల్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించటానికి రామాంజయనేయ యువజన సంఘం నేతలు పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు.

అమ్మవార్లకు వెండి ఆభరణాల సమర్పణ


వెండి ఆభరణాలు


ఈఓకు ఆభరణాలు అందజేస్తున్న కార్పొరేటర్, కుటుంబసభ్యులు

షాపూర్‌నగర్: జగద్గిరిగుట్టపై వెలిసిన శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పద్మావతి, అలివేలు మంగ అమ్మవార్లకు శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ రూ.2 లక్షల విలువైన వెండి కిరీటాలను సమర్పించారు. అమ్మవార్లకు వెండి ఆభరణాలు చేయించాలని గతంలో కార్పొరేటర్ మొక్కుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రుల సందర్భంగా శుక్రవారం మొక్కు చెల్లించుకుకోవడం ఆనందంగా ఉందన్నారు. కుటుంబసభ్యులతో కలిసి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ఆలయ ఈఓ కృష్ణమాచార్యులకు వెండి ఆభరణాలను అందజేశారు. నాయకులు జైహింద్, అశోక్, మల్లేష్‌గౌడ్, పాపయ్య, విఠల్, సంతోష్, మహేష్, ఇందిర, శాంతి పాల్గొన్నారు.

ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం

పేట్‌బషీరాబాద్: కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్సీఎల్‌కాలనీ నార్త్ నోబుల్ పార్కులో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ నిర్వాహకుడు, సరస్వతి ఉపాసకులు రాచర్ల రవిచంద్ర శర్మ కమిటీ నేతలతో కలిసి తొలుత శృంగేరి వెళ్లి అక్కడ జగద్గురు విధుశేఖర బారతిస్వామి కలిసి ఇక్కడ దుర్గామాతను ప్రతిష్ఠించారు. ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి విధుశేఖర భారతి ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఉత్సవ కమిటీ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఏటా స్వచ్ఛందంగా ఉత్సవాలు నిర్వహిస్తూ ఆధ్యాత్మిక వాతావరణ ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, మున్సిపల్ ఛైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, కౌన్సిలర్ శిరీష, నేతలు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన భారీ ప్రమాదం

గార్లదిన్నె, న్యూస్‌టుడే: గార్లదిన్నె మండలంలోని తిమ్మంపేట సమీపంలో 44వ జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో బస్సు డ్రైవరు అప్రమత్తతతో భారీ ప్రమాదం తప్పింది. పోలీసుల కథనం ప్రకారం..తెలంగాణ రాష్ట్రం జహీరాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 52 మంది ప్రయాణికులతో బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరింది. ఈక్రమంలో హైదరాబాదు నుంచి బెంగళూరుకు బెల్లంపాకు లోడుతో వెళ్తున్న ట్యాంకరును డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో తిమ్మంపేట సమీపంలో బస్సు ముందు భాగాన్ని ఢీకొంది. ఈఘటనతో బస్సు బోల్తా పడింది. బస్సులో ప్రయాణిస్తున్న హైదరాబాదుకు చెందిన గోపీకృష్ణ, అక్షిత్‌బాబు, భూపతి, పూర్ణిమ, శ్యామల, అన్నెగౌడ్, వైఆర్ రెడ్డి, మునిస్వామి, లాలుబాషా, శ్రీకాకుళం చెందిన విశ్వనాథరావు, కర్నూలు జిల్లా లక్ష్మీపురానికి చెందిన గురుమూర్తి, బస్సు డ్రైవరు రాము, ట్యాంకరు డ్రైవరు వసంతరావు గాయపడ్డారు. వీరిని అత్యవసర చికిత్స కోసం పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరికొంత మందిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వీరిలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. మిగిలిన ప్రయాణికులను పోలీసులు హైదరాబాదుకు చెందిన మరో బస్సులో సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చారు. ఘటనా స్థలాన్ని శింగనమల సీఐ కౌలుట్లయ్య, ఎస్సై గోస్‌బాషా పరిశీలించి ట్యాంకరు డ్రైవరు వసంతరావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

భవన నిర్మాణ కార్మికుల నిరసన


జగద్గిరిగుట్ట హెచ్‌ఎంటీ స్థలంలో నిరసన తెలుపుతున్న భవననిర్మాణ కార్మికులు

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: జగద్గిరిగుట్టలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఎంటీ స్థలంలో రెండేళ్లుగా వారు అడ్డా ఏర్పాటు చేసుకుని కూలీ పనులు చేసుకుంటున్న స్థలాన్ని బ్లూక్రాస్ సంస్థకు కేటాయించినందుకు నిరసన చేపట్టారు. సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఏసురత్నం, సీపీఐ మండల కార్యదర్శి ఉమామహేష్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 ఏళ్లుగా జగద్గిరిగుట్ట చివరి బస్టాపు వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అడ్డా ఏర్పాటుచేసుకుని పనిచేస్తున్నారన్నారు. జనాభా పెరగడం, వాహనాల రద్దీ కారణంగా నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతుండడంతో రెండేళ్ల క్రితం హెచ్‌ఎంటీ ఖాళీ స్థలంలో అడ్డా ఏర్పాటుచేసుకుని పనిచేస్తున్నారన్నారు. ఈ విషయంపై కార్మికశాఖ, మండల రెవెన్యూ, కలెక్టర్ కార్యాలయాల్లోనూ గతంలో వినతిపత్రాలు అందజేసినట్లు చెప్పారు. రెండు నెలల క్రితం గాజులరామారం ఆర్ఐ సర్వే చేసి పరిశీలించారన్నారు. ఈ స్థలం బ్లూక్రాస్ సంస్థకు కేటాయించామని అడ్డాలోని కార్మిక జెండాలను తొలగించి స్థలాన్ని చదును చేయడం దారుణమన్నారు. చాలా స్థలం అందుబాటులో ఉందని, భవన నిర్మాణ కార్మికుల అడ్డాకు స్థలం కేటాయించిన తర్వాత మిగిలిన వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, హరినాథ్, దుర్గయ్య, బాబు, రవి, రాము, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

దివ్యనాగ సాయిబాబా విజయదశమి నేడు

పేట్‌బషీరాబాద్: పద్మానగర్ ఫేస్-2లో దివ్యనాగ సాయిబాబా ఆలయంలో శనివారం విజయదశమి మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ట్రస్టీ మురళి ఒక ప్రకటనలో తెలిపారు. విఘ్నేశ్వర పూజ, బాబాకు పంచామృత అభిషేకం, వస్త్ర అలంకరణ, అష్టోత్తర పూజ, బాబాను పల్లకీలో గ్రామోత్సవం, దీపాలంకరణ, శమి పూజతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు.

నాటక ప్రదర్శన 15న

గాంధీనగర్: ఆరాధన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15న త్యాగరాయ గానసభలో చింతామణి భవానీశంకరుల ప్రణయ సన్నివేశం నాటక ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు లోకం కృష్ణయ్య తెలిపారు.

ఒరిగిన స్తంభం.. పట్టించుకోరేం!



జీడిమెట్ల డివిజన్ పేట్‌బషీరాబాద్‌లో విద్యుత్తు స్తంభం ఒరిగి ప్రమాదకరంగా మారింది. ఎప్పుడ ఎవరిపై పడుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. నాలుగు నెలల క్రితం విద్యుత్తు అధికారులు ప్రమాదకరంగా ఉన్న స్తంభం పక్కనే మరో పోల్‌ను బిగించారు. కానీ పాత దాన్ని తొలగించ లేదు.
– న్యూస్‌టుడే, పేట్‌బషీరాబాద్


దూలపల్లిలోని ఆలయంలో ..


మల్లంపేటలో మహిషాసురమర్దినిగా..


దుండిగల్ గణపతి సచ్చిదానంద ఆశ్రమంలో..


నిజాంపేట కేటీఆర్ కాలనీలో నైవేద్యం


కొంపల్లిలో దుర్గాదేవి అలంకరణలో ..


గంగాలలితాకామేశ్వరీ సమేత సిద్ధేశ్వరస్వామి గుడిలో..

కనకదుర్గమ్మ.. కరుణించమ్మ

దుండిగల్, పేట్‌బషీరాబాద్, షాపూర్‌నగర్, నిజాంపేట, న్యూస్‌టుడే: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శుక్రవారం దేవీశరన్నరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించారు. మహిషాసురమర్దిని అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు కుంకుమార్చన చేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, నాయకులు, స్థానికులు భక్తిశ్రద్ధలతో దుర్గామాతకు పూజలు చేశారు.


ఎన్సీఎల్‌కాలనీ నార్త్‌లో ఎమ్మెల్యే వివేకానంద్


చిత్తారమ్మదేవాలయంలో కూన శ్రీశైలంగౌడ్


జగద్గిరిగుట్టలో భాజపా జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి


జగద్గిరిగుట్టలో కార్పొరేటర్ జగన్


సంజయ్‌గాంధీనగర్‌లో కార్పొరేటర్ సత్యనారాయణ


గాజులరామారంలో కుంకుమార్చన

వైభవంగా బతుకమ్మ సంబరాలు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్‌లో శుక్రవారం సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. బౌరంపేట ప్రణీత్ ప్రణవ్ బ్లూమ్స్‌ల, బ్యాంక్‌కాలనీలో, మీనాక్షిఎస్టేట్స్ కాలనీలోని ఉద్యానంలో గురువారం రాత్రి మహిళలు బతుకమ్మలను ఆడి పాటలు పాడారు. సమీపంలోని చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.
– న్యూస్‌టుడే, దుండిగల్, పేట్‌బషీరాబాద్,


దుండిగల్‌లో ..


బౌరంపేట ప్రణీత్ ప్రణవ్ బ్లూమ్స్‌లో


బ్యాంక్‌కాలనీలో..


మీనాక్షిఎస్టేట్స్ కాలనీలో

సికింద్రాబాద్
•సికింద్రాబాద్ • కంటోన్మెంట్ • సనత్‌నగర్

పద్మారావుగౌడ్‌కు ఆహ్వానం


ఆహ్వాన పత్రిక అందజేస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: ఈనెల 27వతేదీన జరిగే తన కుమార్తె వివాహానికి హాజరుకావాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్‌రెడ్డి సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు ఆహ్వానాన్ని అందజేశారు. శుక్రవారం సికింద్రాబాద్ టకారాబస్తీలోని పద్మారావుగౌడ్ నివాసానికి మాజీమంత్రి, మల్లారెడ్డితో కలిసి వెళ్లి ఆహ్వాన పత్రికను అందజేశారు.

లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ జయంతి

లాలాపేట, న్యూస్‌టుడే: లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ జయంతిని శుక్రవారం తార్నాకలో సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.సింహాద్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయనకు సూపర్ విప్లవకారునిగా పేరు వచ్చిందన్నారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్రొ.వెంకటరాజయ్య, బాలుయాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


నివాళి అర్పిస్తున్న సమాజ్‌వాది పార్టీ నాయకులు

మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలి: కేంద్రమంత్రి


జిమ్ ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: జిమ్‌ల ద్వారా ప్రతి ఒక్కరూ తమ శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం సనత్‌నగర్ నియోజకవర్గం రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని నల్లగుట్ట పరిధిలో ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు. మారుతున్న జీవన విధానాలలో అనేక మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ప్రతి రోజు ఇలాంటి ప్రదేశాల్లో కొంత సమయం కేటాయించాలని సూచించారు. మాజీమంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్ పాల్గొన్నారు.

సికింద్రాబాద్: సీతాఫల్ మండి డివిజన్ బీదలబస్తీలో కిషన్‌రెడ్డి ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు. సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీలో అనేక ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశాము, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని కిషన్ రెడ్డి వివరించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి పాల్గొన్నారు.

నిత్యం ట్రాఫికర్
రికార్డులకే పరిమితమైన అధికారుల ప్రతిపాదనలు

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: నిత్యం వేలాది వాహనాలతో రద్దీగా ఉండే సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్రాంతాన్ని ట్రాఫిక్ ఫ్రీజోన్‌గా మారుస్తామన్నారు.. ఫుట్‌పాత్‌ల ఆధునీకరణ, ప్రైవేట్ వాహనాల నియంత్రణతో పాటు ప్రయాణికుల సౌకర్యాలు మెరుగు పరుస్తామని చెప్పారు. అయితే అధికారుల ప్రతిపాదనలు రికార్డులకే పరిమితమయ్యాయి. పాదచారుల కోసం రూ.లక్షలు ఖర్చు చేసి నిర్మించిన ఫుట్‌పాత్‌లు దుకాణదారులు, చిరువ్యాపారులకు కేంద్రాలుగా మారాయి.


సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అవుట్‌గేట్‌లో..

గతంలో అధికారులతో పర్యవేక్షించి..

సికింద్రాబాద్ ప్రాంతానికి ప్రతి రోజు 4వేల ట్రిప్పుల ఆర్టీసీ బస్సులతో పాటు వందలాది ప్రైవేట్ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రైల్వే ప్రయాణికుల సంఖ్య కూడా మరింత ఎక్కువగానే ఉంటుంది. 2020 మే 18న అప్పటి నగర మేయర్ బొంతు రామ్మోహన్ రైల్వేస్టేషన్ పరిసరాలను జీహెచ్‌ఎంసీ, ఆర్టీసీ, ట్రాఫిక్ పోలీసులతో కలిసి పరిశీలించారు. ప్రైవేట్ వాహనాల రాకపోకలు ఎలా నియంత్రించి ట్రాఫిక్‌ను తగ్గించాలన్న విషయంలో వివిధ శాఖల అధికారులతో పర్యవేక్షించారు. బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులకు మంచినీటి సౌకర్యాలు కల్పించి, బస్ బేలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆర్టీసీ బస్సులు వచ్చి వెళ్లే మార్గాల్లో కొంత మార్పులు చేస్తామని పేర్కొన్నారు. 6 లైన్ల రోడ్లు ఉండే అన్నిచోట్ల పాదబాటలను పూర్తిగా ఆధునీకరణ చేస్తున్నామన్నారు. బ్లూసీ హోటల్ నుంచి రైల్వేస్టేషన్ వరకు రోడ్డును విస్తరించి బస్సులు తిరిగేందుకు అనువుగా చేస్తామని వివరించారు.

4 ఏళ్లు గడిచినప్పటికీ...


అధికారులు, అప్పటి మేయర్ పర్యవేక్షించి 4 ఏళ్ళు గడిచినప్పటికీ వారి ప్రతిపాదనలు నేటి మాటలుగా మిగిలిపోయాయి. సికింద్రాబాద్ ప్రధాన రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్లు, వ్యాపార కేంద్రాలు ఉండటం, రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్‌తో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వివిధ రాష్ట్రాల నుంచి రైళ్ల ద్వారా ప్రతిరోజు 2లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుండగా, ఆర్టీసీ బస్సుల ద్వారా మరో లక్ష వరకు వస్తుంటారు. రోడ్ల విస్తరణ లేక.. పాదబాటలు చిరువ్యాపారులకు పరిమితం కావడం, నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

అమీర్‌పేట, న్యూస్‌టుడే: (ఇవి శుక్రవారం నాటివి.. కిలోకు రూపాయల్లో) టమాటా 63, నల్ల వంకాయ 40, పొడుగు వంకాయ 28, బెండ 40, పచ్చిమిర్చి 28, బజ్జి మిర్చి 75, క్యాప్సికం 70, పచ్చకాకర 38, పందిరిబీర 45, క్యాబేజీ 21, క్యారెట్ 40, దొండ 28, గుండుబీన్స్ 100, గింజ చిక్కుడు 55, గోకరకాయ 35, కీర 22, దోస 28, బీట్‌రూట్ 25, ఉల్లి 45, ఆలు 37, చామ 37, మొరంగడ్డ 28, కంద 55, గోబీ 23, సొర 19, పొట్లకాయ 18, అరటి 9, మునగ 5, మామిడి 115, ముల్లంగి 6, ఉల్లిపొరక 55, వేరుశనగ 50, నిమ్మకాయలు(డజన్) 45, అల్లం(కోహిర్) 160, అల్లం(తెల్లది) 160, వెల్లుల్లి 320.

దివ్యాంగులకు మ్యాజిక్‌లో శిక్షణ ఇవ్వాలి

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: దివ్యాంగులకు మ్యాజిక్‌లో శిక్షణనివ్వాలని ఇంద్రజాలికుడు, డిఫరెంట్ ఆర్ట్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గోపీనాథ్ ముథుకడ్ అన్నారు. కేంద్ర సామాజిక న్యాయ శాఖ సహకారంతో దేశవ్యాప్తంగా 'ఇన్‌క్లూజివ్ ఇండియా' పేరిట అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం న్యూబోయిన్‌పల్లి మనోవికాస్‌నగర్‌లోని జాతీయ మానసిక దివ్యాంగుల సాధికారత సంస్థ(నిపిడ్)లో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ.. నిపిడ్‌తోపాటు వివిధ ఎన్జీవో సంస్థలు కొనసాగిస్తున్న దివ్యాంగుల పాఠశాలల్లో విద్య, సంగీతం, నృత్యం, చిత్రలేఖనంతో పాటు మ్యాజిక్‌లో శిక్షణనిస్తే వారు ఈ రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నిపిడ్ డయల్ విభాగాధిపతి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


ప్రదర్శన ఇస్తున్న గోపీనాథ్

ఆడుకుందామనుకుంటే.. అంధకారం

ఎస్సార్‌నగర్ గ్రంథాలయం ఉద్యానం గత వారం రోజులుగా చీకటి అలముకుంది. రోజూ వందలాది మంది సందర్శకులు ఇక్కడికి వస్తారు. అంధకారంలోనే చిన్నారులు ఆడుకోవల్సిన పరిస్థితి నెలకుంది. సంబంధిత అధికారులు పార్కులో వెలగని విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, సంజీవరెడ్డినగర్



నగదు, బంగారు ఆభరణాలు మాయం

అమీర్‌పేట, న్యూస్‌టుడే: తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీకి పాల్పడిన ఘటన ఎస్సార్‌నగర్ ఠాణా పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బీకేగూడ బాలయ్యనగర్‌లో నివాసం ఉంటున్న ఎం.రోస్లిన్ గత నెల 27న ఇంటికి తాళం వేసి తల్లిదండ్రుల వద్దకు వెళ్లింది. తిరిగి గురువారం ఇంటికి చేరుకుంది. తలుపు తాళం లేకుండా తెరచి ఉండటంతో అనుమానంతో లోనికి వెళ్లి చూడగా బీరువాలోని నాలుగున్నర తులాల బంగారు ఆభరణాలు, బ్యాగ్‌లోని రూ.50వేల నగదు కనిపించలేదు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: రైలు పట్టాల పక్కన గుర్తుతెలియని మృతదేహాన్ని సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. సఫీల్‌గూడ- ఆర్‌కే పురం రైల్వేస్టేషన్ల మధ్య రైలు పట్టాల పక్కన ఓ వృద్ధుడు(70) మృతిచెంది ఉన్నట్లుగా గుర్తించి జీఆర్పీ పోలీసులకు తెలియజేశారు. ఘటన స్థలానికి వెళ్లిన వారు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడి వద్ద ఎలాంటి చిరునామా లభించకపోవడంతో గాంధీ మార్చురీకి తరలించారు.

మెట్రో పిల్లర్ వద్ద..

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: మెట్రో పిల్లర్ సమీపంలో గుర్తు తెలియని మృతదేహాన్ని గోపాలపురం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై సుబ్బారావు కథనం ప్రకారం... చిలకలగూడ ఎక్స్‌రోడ్డు సమీపంలోని మెట్రో పిల్లర్ సీ-1156 వద్ద ఓ వ్యక్తి(50) అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లుగా పోలీసులకు సమాచారం అందింది. ఘటన స్థలానికి వెళ్లిన వారు 108కి తెలియజేశారు. అక్కడికి వచ్చిన సిబ్బంది ఆ వ్యక్తిని పరీక్షించి మృతిచెందినట్లుగా నిర్ధారించారు. ఎలాంటి చిరునామా లభ్యం కాకపోవడంతో మృతదేహాన్ని గాంధీమార్చురీకి తరలించారు.

రైలు పట్టాల పక్కన కాలువలో..

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: రైలు పట్టాల పక్కన మురుగునీటి కాలువలో మహిళ మృతదేహాన్ని సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై మాజీద్ కథనం ప్రకారం.. శుక్రవారం అల్వాల్- క్యావలరీ బ్యారక్ రైల్వేస్టేషన్ల మధ్య డౌన్‌లైన్ ప్రాంతంలో రైలు పట్టాల పక్కన కాలువలో మహిళ(40) మృతదేహం ఉన్నట్లుగా రైల్వే కీమ్యాన్ గుర్తించాడు. ఈ విషయాన్ని జీఆర్పీ పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి వెళ్లిన వారు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


ప్రకాష్‌నగర్ భూలక్ష్మీదేవి


బేగంపేట కట్టమైసమ్మ..


అమీర్‌పేట కనకదుర్గ..



గణపతి ఆలయ ప్రాంగణంలో..


అమీర్‌పేటలో..

మహిషాసుర మర్దినిగా అమ్మవారు

సికింద్రాబాద్, కంటోన్మెంట్ సనత్‌నగర్ నియోజకవర్గాల పరిధిలో దేవీ శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా పలు ఆలయాల్లో అమ్మవార్లకు మహిషాసురమర్దినిగా అలంకారణ చేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాలు, దేవాలయాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. – న్యూస్‌టుడే బృందం


బోయిన్‌పల్లిలో ఎమ్మెల్యే శ్రీ గణేశ్


సనత్‌నగర్‌లో అమ్మవారు..


కస్తూర్బానగర్: పూజలో ఎమ్మెల్యే తలసాని


అమ్మవారిని దర్శించుకున్న సీపీ సీవీ ఆనంద్


పూజలో మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి


ఉజ్జయిని మహంకాళి ఆలయంలో పూర్ణాహుతి


ఉత్సవాల్లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి


బీకేగూడ: వేడుకలో మాజీ మంత్రి తలసాని

బతుకమ్మ ఆటాపాటలు.. హోరెత్తిన కాలనీలు

సనత్‌నగర్, కంటోన్మెంట్, సికింద్రాబాద్ నియోజకవర్గాల పరిధిలో సద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం అర్ధరాత్రి వరకు కొనసాగాయి. బస్తీ, కాలనీల్లో స్థానిక మహిళలు బతుకమ్మలను తీసుకువచ్చి ఒకచోట పేర్చి ఆటాపాటలతో అలరించారు. – న్యూస్‌టుడే బృందం


రవీందర్‌నగర్ కాలనీలో..


జయనగర్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మాట్లాడుతున్న డా.కోట నీలిమ


రవీందర్‌నగర్ కాలనీలో..


బహుమతులు అందుకున్న వారితో అన్నపూర్ణ

ఘనంగా బియాండ్ బిర్యానీ పుస్తకావిష్కరణ

మారేడుపల్లి: ఈస్ట్ మారేడుపల్లి సెయింట్ జాన్స్ బాప్తిస్టు చర్చి ఎదురుగా గురుస్వామి సెంటర్లో బియాండ్ బిర్యానీ పుస్తకావిష్కరణ శుక్రవారం రాత్రి జరిగింది. అతిథులుగా తెలంగాణ గవర్నమెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్ ఐఏఎస్, జర్నలిస్టు సోమశేఖర్ ములుగు, విశ్రాంత ఐఏఎస్ బీపీ. ఆచార్య, సెంటర్ ఫర్ డెక్కన్ స్టడీస్ హైదరాబాద్ సాజద్ షాహిద్, మోడరేటర్ మోహన్ గురు స్వామి, పుస్తకావిష్కర్త దినేశ్ శర్మ పాల్గొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం, భవిష్యత్ కార్యాచరణ అంశాల గురించి ప్రసంగించారు.

వేర్వేరు రైళ్లలో బంగారు గొలుసుల అపహరణ

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: రెండు వేర్వేరు రైళ్లలో కుటుంబసభ్యులతో కలిసి నగరానికి వస్తున్న ఇద్దరి మెడలోని బంగారు గొలుసులు అపహరణకు గురయ్యాయి. జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం... ఆంధ్రపదేశ్, తూర్పు గోదావరికి చెందిన వెంకట పద్మావతి గృహిణి. ఆమె గురువారం కుటుంబసభ్యులతో కలిసి రాజమండ్రి రైల్వేస్టేషన్ నుంచి స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైల్లో సికింద్రాబాద్‌కు బయలుదేరింది. శుక్రవారం తెల్లవారు జామున రైలు నల్లపాడు రైల్వేస్టేషన్‌కు చేరుకున్న సమయంలో కిటికీలో నుంచి ఆగంతుకుడు ఆమె మెడలోని మంగళసూత్రాన్ని అపహరించాడు. రైలు సికింద్రాబాద్‌కు చేరుకున్న అనంతరం జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

దానాపూర్- సికింద్రాబాద్ రైలు ఎక్కుతుండగా

బిహార్ అమిషాబాద్‌కు చెందిన ఓం ప్రకాష్ తన కుటుంబసభ్యులతో కలిసి సికింద్రాబాద్ వెళ్లడానికి అర జంక్షన్ రైల్వేస్టేషన్ వద్దకు వెళ్లాడు. బుధవారం రాత్రి రైలు ఎక్కుతున్న సమయంలో మెడలోని బంగారు గొలుసును ఆగంతుకుడు అపహరించుకుని పారిపోయాడు. అప్పుడే రైలు బయలుదేరుతుండటంతో వెంటనే 139 నంబరుకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశాడు. శుక్రవారం ఉదయం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్న అనంతరం జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అర రైల్వేస్టేషన్‌కు కేసును బదిలీ చేస్తున్నారు.

మల్కాజిగిరి

అల్వాల్ రైతు బజార్లో కూరగాయల ధరలు

అల్వాల్: (శుక్రవారం నాటివి..కిలో రూ.లో) టమాటా 43, వంగ 23, బెండ 35, పచ్చిమిర్చి 35, కాలీఫ్లవర్ 23, క్యాబేజీ 23, క్యారెట్ 33, దొండ 35, ఆలు 37, ఉల్లి 34, సొర 15, పొట్ల 18, బీన్స్ 115, గోరుచిక్కుడు 35, చిక్కుడు 55, దోస 25, బీర 38, కాకర 32, చామ గడ్డ 35, కీర 35, క్యాప్సికం 70, బీట్‌రూట్ 23, కంద గడ్డ 45, చిలకడదుంప 28, మామిడి 105, మునగ 85, ముల్లంగి 6 (ఒకటి).

రామకృష్ణాపురంలో..

డిఫెన్స్‌కాలనీ: టమాటా కిలో రూ.43, వంగ 35, బెండ 35, పచ్చిమిర్చి 35, కాకర 32, బీర 38, క్యాబేజీ 23, బీన్స్ 115, క్యారెట్ 33, దొండ 35, చిక్కుడు 55, క్యాప్సికం 70, ఆలు 37, కీర 21, దోస 23, చామగడ్డ 35, అరటి 8, బీట్‌రూట్ 23.

వీనుల విందుగా సంగీత విభావరి

గౌతంనగర్, న్యూస్‌టుడే: శిర్డీ సాయిబాబా సమాధి ఉత్సవాలు మల్కాజిగిరి సాయిబాబా ఆలయంలో రెండు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం కల్యాణ మండపంలో మైటీ మ్యూజికల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి సంగీత విభావరి విశేషంగా ఆకట్టుకుంది. శనివారం ఆలయ ప్రాంగణంలో జమ్మిపూజ నిర్వహించనున్నట్లు సాయి సమాజ్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ చింతల మల్లేష్‌గౌడ్ తెలిపారు.

రావణ దహనానికి భారీ ఏర్పాట్లు

నేరేడ్‌మెట్, గౌతంనగర్‌లలో సిద్ధం చేసిన నిర్వాహకులు

నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే: నేరేడ్‌మెట్ ప్రధాన రహదారిలో 47వ రావణమేళా ఉత్సవం శనివారం నిర్వహించడానికి నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. దసరా పండుగ నేపథ్యంలో ప్రతి ఏటా ఇక్కడ జరిగే రావణ దహన కార్యక్రమం మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎంతో వేడుకగా జరుగుతుంది. శనివారం రాత్రి 7 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన 30 అడుగుల రావణ విగ్రహాన్ని దహనం చేయనున్నట్లు నిర్వాహకులు కటికల నరేష్ బృందం తెలిపింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, స్థానిక కార్పొరేటర్లు హాజరవుతారని పేర్కొన్నారు.

ట్రాఫిక్ దారి మళ్లింపు... ఇక్కడి ప్రధాన రోడ్డులో ఉత్సవం సందర్భంగా ఆర్టీసీ బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు ఇతర వాహనాలను దారి మళ్లించనున్నట్లు మల్కాజిగిరి ట్రాఫిక్ ఇంఛార్జి ఇన్ స్పెక్టర్ నరసింహ తెలిపారు. శనివారం రాత్రి ఆరు నుంచి 10 గంటల వరకు ఈ మార్గంలో రాకపోకలు ఉండవన్నారు. మల్కాజిగిరి నుంచి నేరేడ్‌మెట్ వైపు వచ్చే వాహనాలు వినాయకనగర్ వద్ద కుడివైపు ఓల్డ్ సఫిల్‌గుడా మీదుగా వెళ్లాలని సూచించారు. నేరేడ్‌మెట్ నుండి మల్కాజిగిరి వచ్చే వాహనాలు పాత పోలీస్ స్టేషన్ చౌరస్తా నుండి రైతు బజార్ మార్గంలో వెళ్లాలని కోరారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు నేరేడ్‌మెట్ సీఐ సందీప్ కుమార్ తెలిపారు.

గౌతంనగర్ రైల్వేగేటు సమీపంలో..

గౌతంనగర్, న్యూస్‌టుడే: గౌతంనగర్ రైల్వేగేటు సమీపంలోని దుర్గాభవాని ఆలయం వద్ద భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసముదిరాజ్ ఆధ్వర్యంలో రావణ దహనం కార్యక్రమం శనివారం సాయంత్రం నిర్వహించనున్నారు. దాండియా, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.

ఫ్లెక్సీల చించివేతపై ఫిర్యాదు

రావణ దహనం కార్యక్రమం సందర్భంగా గౌతంనగర్ రైల్వేగేటు సమీపంలో ఏర్పాటు చేసిన భాజపా నాయకులు ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు గురువారం రాత్రి చించివేశారు. ఈ విషయమై శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చించివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



30 అడుగుల రావణాసురుడి ప్రతిమ

త్రిభువన పోషిణి దుఃఖ నివారిణి సింధుసుతే

మహిషాసురమర్దినికి ప్రత్యేక పూజలు

గౌతంనగర్, మల్కాజిగిరి, మౌలాలి, అల్వాల్, నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే: దసరా నవరాత్రోత్సవాల్లో భాగంగా మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని అమ్మవారి ఆలయాల్లో మహిషాసురమర్దినిగా శుక్రవారం ప్రత్యేక పూజలందుకున్నారు. మహిళలు పెద్ద ఎత్తున కుంకుమ పూజలు నిర్వహించారు. పలు మందిరాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు సాగాయి. పలుచోట్ల అన్నప్రసాద వితరణ చేశారు. పెద్దఎత్తున భక్తులు దేవాలయాలు సందర్శించారు. గౌతంనగర్ దుర్గా భవాని ఆలయం, వాణీనగర్ ఆలయంలో ఉమాదేవి, మల్లన్నగుడిలోని నల్లపోచమ్మ అమ్మవారు మహిషాసురమర్దినిగా ప్రత్యేక పూజలందుకున్నారు. హోమాలు నిర్వహించారు. ★ మల్లికార్జున్‌నగర్‌లో కూచిపూడి నృత్య భారతి అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. మనస్విని, నిహారిక, హర్షితలు ప్రదర్శన కనుల విందుగా సాగాయి. డాక్టర్ సీవీ సాంబమూర్తి, రాజేశ్వరి, సురేష్‌కుమార్ పాల్గొన్నారు. ★ కానాజిగూడా మరకతలక్ష్మీ గణపతి, టెంపుల్ ఆల్వాల్‌లోని ఉమా చంద్రమౌళీశ్వర, మచ్చ బొల్లారం లోని మహంకాళి ఆలయాల్లో భక్తులు అమ్మవారికి ఘనంగా పూజలు చేశారు. ★ గౌతంనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిరణ్‌పట్నాయక్, కందిబండ నర్సింహారావు, సుజాత తదితరులు పాల్గొన్నారు.



మహిళల సామూహిక కుంకుమ పూజలు



వాణీనగర్ ఆలయంలో మహిషాసురమర్దినిగా ఉమాదేవి



మారుతీనగర్ కాశీవిశ్వనాథ దేవాలయంలో..



పాతమల్కాజిగిరి మండపంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మికి సత్కారం



అనంత సరస్వతీనగర్‌లో..



శృంగేరి శంకరమఠంలో..



ఓల్డ్‌సఫిల్‌గూడలో..



కట్టమైసమ్మ ఆలయంలో..

శ్రీవారికి ప్రత్యేక పూజలు

గౌతంనగర్: మిర్జాలగూడ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సంపత్‌కుమార్, శ్రీనివాసాచార్యులు, శ్రీధరాచార్యుల అర్చక బృందం ఆధ్వర్యంలో వేడుకగా సాగుతున్నాయి. శుక్రవారం ఉదయం హోమం అనంతరం స్వామి వారు మాకాపు అలంకరణలో ప్రత్యేక పూజలందుకున్నారు. సాయంత్రం శయనాలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



మాకాపు అలంకరణలో వేంకటేశ్వరస్వామి

ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు



విజేతకు బహుమతి అందజేస్తున్న సమితి సభ్యులు

అల్వాల్, న్యూస్‌టుడే: మచ్చబొల్లారం సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. స్థానిక కాలనీ బస్తీలకు చెందిన 100 మంది మహిళలు ఈ పోటీలో పాల్గొన్నారు. పూలతో బతుకమ్మలను అందంగా పేర్చడం, పాటలు పాడటం, సంప్రదాయాల ఆధారంగా విజేతలను ఎంపిక చేశారు. సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలుగా ఈ పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఛైర్మన్ నల్ల సురేష్ అంజిరెడ్డి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు: కలెక్టర్

శామీర్‌పేట, న్యూస్‌టుడే: విజయదశమి పండుగను జిల్లా ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కలెక్టర్ గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బ్యాటరీకి ఛార్జి పెట్టే క్రమంలో 5 వాహనాలు దగ్ధం

అల్వాల్, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనానికి ఛార్జింగ్ పెట్టిన క్రమంలో మంటలు వెలువడి..దాంతో పాటు పక్కనున్న ఐదు వాహనాలు దగ్ధమయ్యాయి. అల్వాల్ పోలీసుల కథనం ప్రకారం హస్మత్‌పేటలోని అంజయ్యనగర్‌లో నివసించే దిలీప్ కుమార్ శుక్రవారం రాత్రి తన విద్యుత్ ద్విచక్ర వాహనానికి భవనం పార్కింగ్ స్థలంలో ఛార్జింగ్ పెట్టాడు. తెల్లవారుజామున ఈ వాహనం నుంచి మంటలు వ్యాపించి అక్కడే ఉన్న ఐదు ద్విచక్రవాహనాలు, రెండు సైకిళ్లకు మంటలు వ్యాపించాయి. స్థానికులు మంటలు ఆర్పేసరికే ఆయా వాహనాలు దగ్ధమయ్యాయి. ఘటనలో రూ.8 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు పోలీసులు తెలిపారు

సంప్రదాయ కళలను పరిరక్షించుకుందాం

గాంధీనగర్: సంప్రదాయ కళలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని సిలికాన్ ఆంధ్ర ప్రొ.వేలూరి సుమిత్ర అన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లోభాగంగా వైఎస్ ఆర్ మూర్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిక్కడపల్లిలో నిర్వహించిన కూచిపూడి నృత్యప్రదర్శన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. దసరా కవితలు, పాటలు మన పూర్వ వైభవాన్ని గుర్తుచేస్తాయన్నారు. ఈ సందర్భంగా కళాకారుల కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం నృత్యకళాకారులకు ప్రశంసాపత్రాలను అందజేసి సన్మానించారు. నిర్వహణ సంస్థ ఛైర్మన్ వైఎస్ఆర్ మూర్తి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రముఖులు మనస్విని, ములుగు వర్ష, కావేరి, శ్రావ్య, అరుణాశ్రీనివాస్, రామ్‌కిషన్, అన్నపూర్ణ, మంజుల, అనంతరామకృష్ణ, సుబ్బలక్ష్మి, ప్రసాద్, రాణి పాల్గొన్నారు.

ముషీరాబాద్

• ముషీరాబాద్ • అంబర్‌పేట

దసరా సంబురాల్లో హరియాణా గవర్నర్


బండారు దత్తాత్రేయతో నేతలు

శంషాబాద్, న్యూస్‌టుడే: శంషాబాద్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో దసరా వేడుకల్లో భాగంగా శనివారం రాత్రి నిర్వహించిన రంగ్‌తాలి కార్యక్రమానికి హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అగర్వాల్ సమాజం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దాండియా ఆట పాటలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ.. దేవి శరన్నవరాత్రుల వేడుకలు భారత దేశానికే ప్రతీక అన్నారు. కార్యక్రమంలో మయూర్ అగర్వాల్, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా.ప్రేమ్‌రాజ్, మహిపాల్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ముందస్తుగా దసరా వేడుకలు

కాచిగూడ, న్యూస్‌టుడే: విజయదశమి ముందస్తు వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. శుక్రవారం కాచిగూడలోని సాయికృష్ణ న్యూరో ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన పూజా కార్యక్రమాలకు ఎండీ డా.రాంరెడ్డి, డా. టీవీ శ్రీనివాస్, డా.ఎన్ఎస్ రావు, డా.ప్రణయ్‌కుమార్‌రెడ్డి, డా.చలపతి రావు, డా.ఏఆర్ రెడ్డి, డా.విద్యాసాగర్‌రెడ్డి, డా.చంద్రకాంత్, డా.శ్రీధర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.


పూజలో ఎండీ డా.రాంరెడ్డి, డా.టీవీ శ్రీనివాస్, డా.ఎన్ఎస్ రావు, డా.ప్రణయ్‌కుమార్‌రెడ్డి, డా.చలపతిరావు, డా. ఏఆర్‌రెడ్డి, డా.విద్యాసాగర్‌రెడ్డి, డా.చంద్రకాంత్, డా.శ్రీధర్‌రెడ్డి

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత: వీహెచ్


వి.హనుమంతరావును సత్కరిస్తున్న దుర్గాప్రసాద్‌రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, శ్రీకాంత్‌గౌడ్

విద్యానగర్, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడంతోపాటు యువతనూ భాగస్వాములు చేయాల్సిన అవసరం ఉందని ఆలయాల నిర్వాహకులను ఏఐసీసీ కార్యదర్శి వి.హనుమంతరావు కోరారు. దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని శుక్రవారం బాగ్‌అంబర్‌పేట డివిజన్ అంబర్‌పేట మహంకాళి దేవాలయంలో నిర్వహించిన చండీ హోమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ.. ఆరోగ్యం సహా మానసిక ప్రశాంతతకూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదం చేస్తాయని చెప్పారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్, సమితి సలహాదారులు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, గిరిధర్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, సుధాకర్, మాజీ కార్పొరేటర్లు కె.పద్మావతి, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయ కళలను పరిరక్షించుకుందాం


కళాకారులతో వైఎస్ఆర్ మూర్తి, సుమిత్ర

గాంధీనగర్: సంప్రదాయ కళలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని సిలికాన్ ఆంధ్ర ప్రొ.వేలూరి సుమిత్ర అన్నారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లోభాగంగా వైఎస్ఆర్ మూర్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిక్కడపల్లిలో నిర్వహించిన కూచిపూడి నృత్యప్రదర్శన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. దసరా కవితలు, పాటలు మన పూర్వ వైభవాన్ని గుర్తుచేస్తాయన్నారు. ఈ సందర్భంగా కళాకారుల కూచిపూడి నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం నృత్యకళాకారులకు ప్రశంసాపత్రాలను అందజేసి సన్మానించారు. నిర్వహణ సంస్థ ఛైర్మన్ వైఎస్ఆర్ మూర్తి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రముఖులు మనస్విని, ములుగు వర్ష, కావేరి, శ్రావ్య, అరుణాశ్రీనివాస్, రామ్‌కిషన్, అన్నపూర్ణ, మంజుల, అనంతరామ కృష్ణ, సుబ్బలక్ష్మి, ప్రసాద్, రాణి పాల్గొన్నారు.

విజయదశమి వేడుకలకు సర్వం సిద్ధం

ముషీరాబాద్, న్యూస్‌టుడే: దసరా పర్వదినాన్ని ఘనంగా నిర్వహించేందుకు ముషీరాబాద్ నియోజకవర్గంలో ఏర్పాట్లు జోరందుకున్నాయి. సద్దుల బతుకమ్మ వేడుకలు కనులపండువగా ముగియడంతో.. విజయదశమిని కూడా వైభవంగా జరుపుకొనేందుకు సిద్ధమయ్యారు. ఇళ్లు, వ్యాపార సముదాయాలు, దుకాణాలు, కార్యాలయాలను మామిడి తోరణాలు, బంతిపూల మాలలతో శుక్రవారం రాత్రి కల్లా సుందరంగా అలకరించారు. పర్వదినం సందర్భంగా శనివారం ఉదయం ఆయుధ, వాహనాల పూజలు చేసేందుకు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. చారిత్రక ఆలయ ప్రాంగణాల్లోని జమ్మి చెట్ల వద్ద శమీ పూజల కోసం.. మైదానాల్లో రావణ దహనం కార్యక్రమాలకూ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు. మరోవైపు, ఆలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద జీహెచ్ఎంసీ ప్రత్యేకంగా విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేసింది. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన అమ్మవారి ప్రతిమలను పదిరోజు పూజల అనంతరం నిమజ్జనం చేసేందుకు ట్యాంక్‌బండ్ పరిసరాల్లోని


పూజా సామగ్రి కొనుగోలు చేస్తూ..

పీవీ మార్గ్‌లో ఏర్పాట్లపైనా దృష్టి సారించింది. ముషీరాబాద్ ఠాణా పరిధిలో-55, చిక్కడపల్లి పరిధిలో-44, దోమలగూడ పరిధిలో 24 చొప్పున మండపాల్లో ప్రతిష్ఠించిన మాతా విగ్రహాలు నేటి నుంచి మూడు రోజుల పాటు నిమజ్జనానికి తరలివెళ్తాయని చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్ తెలిపారు. ★ శనివారం దసరా కావడంతో స్థానిక మార్కెట్లన్నీ శుక్రవారం రాత్రివరకు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. ముషీరాబాద్ శివాలయం చౌరస్తా, దయార మార్కెట్, రాంనగర్ కూడలి, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో పూజాసామగ్రి విక్రయాలతో సందడి నెలకొంది.

రావణ దహనం.. సంప్రదాయబద్ధం

● దసరా సందర్భంగా ఏటా నిర్వహణ ● అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో నేడే

అంబర్‌పేట, న్యూస్‌టుడే: దసరా పండగను పురస్కరించుకుని అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో శనివారం రాత్రి జరగనున్న రావణ దహనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా పది తలల రావణాసురుడి బొమ్మ దహనాన్ని ఏటా నిర్వహిస్తున్నారు. దశాబ్దాలుగా ఈ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా జరుపుతున్నారు. బాణసంచాతో కూర్చిన రావణుని దహనం కార్యక్రమాన్ని తిలకించడానికి స్థానికులతోపాటు నగరం నలమూలల నుంచి వేల మంది ప్రజలు వస్తుండటం విశేషం.


బాణసంచాతో కూర్చి సిద్ధంచేసిన బొమ్మ

1978లో ప్రారంభం: అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ప్రధాన కార్యదర్శిగా ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు 1978లో ఐదు అడుగులతో ప్రత్యేకంగా తయారుచేయించిన రావణుడి బొమ్మ దహనం కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ మైదానంలో ప్రారంభించారు. 1993లో ఆనాటి సేవా సమితి ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్‌రెడ్డి, కోశాధికారి చింతల శ్రీనివాస్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో 25 అడుగుల ఎత్తుతో కూడిన 10 తలల రావణ దహనం, దసరా సమ్మేళనాన్ని ప్రారంభించారు. ఇది నేటికీ సంప్రదాయబద్ధంగా కొనసాగుతోంది.

ఆకట్టుకునేలా బాణసంచా


ఈ దఫా వేడుకల కోసం ఏపీలోని రాజమహేంద్రవరానికి చెందిన వాసు బృందం వారు బాణసంచాను కూర్చి 30 అడుగుల ఎత్తైన రావణుని విగ్రహాన్ని తయారుచేసి దహనానికి సిద్ధం చేశారు. కార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చే వారిని మరింతగా ఆకట్టుకునేలా ఆకాశదీపాలు, గన్ రాకెట్స్, క్రాకరింగ్ ట్రీ, డబుల్ వీల్‌రింగ్, నాగసర్పం, క్రాకరింగ్ షాట్స్, సౌండ్స్ ట్రీ, స్టార్ వీల్, బాంబుల చెట్టు, ఎస్ వీల్, జింగా బాక్సులు తదితర బాణసంచాను కాల్చుతారని సేవా సమితి సలహాదారు దుర్గాప్రసాద్‌రెడ్డి, అధ్యక్షుడు శంకర్‌గౌడ్ వివరించారు.

ఆదిపరాశక్తి.. నమోస్తుతే..

ముషీరాబాద్, గాంధీనగర్, రాంనగర్, బాగ్‌లింగంపల్లి, అంబర్‌పేట, కాచిగూడ, గోల్నాక, బర్కత్‌పుర, నల్లకుంట, విద్యానగర్, న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల పరిధిలో 9 రోజులుగా వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా చారిత్రక ఆలయాలు, పలు ప్రాంతాల్లోని మండపాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రతిమలకు భక్తిశ్రద్ధలతో పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. పలు మండపాల వద్ద నిర్వాహకులు అన్నదానం కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం ముషీరాబాద్ మహంకాళిలోని అమ్మవారు దుర్గాదేవిగా.. భోలక్‌పూర్ దేవునితోట భవానీశంకరాలయంలోని అమ్మవారు మహిషాసురమర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులూ అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ★ న్యూనల్లకుంటలోని మదర్ డెయిరీ పార్కులో జరిగిన చండీ హోమంలో అంబర్‌పేట ఎమ్మెల్యే దంపతులు కాలేరు వెంకటేశ్, పద్మ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.


జైస్వాల్‌గార్డెన్‌లో మహంకాళి అలంకరణ


శంకరమఠంలో రాజరాజేశ్వరిగా శారదాంబ


మహిషాసురమర్దినిగా అంబర్‌పేట మహంకాళి


న్యూనల్లకుంటలో చండీహోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, పద్మ దంపతులు


ముషీరాబాద్‌లో యువజన కాంగ్రెస్ నేత అర్వింద్‌కుమార్‌యాదవ్


ఖాద్రీబాగ్‌లో భాజపా జిల్లా అధ్యక్షుడు గౌతంరావు, రవీందర్‌గౌడ్


అంబర్‌పేటలో మాజీ మంత్రి కృష్ణాయాదవ్, దయాకర్‌యాదవ్, సాయి, అఖిల్


కృష్ణానగర్‌లో నాగేందర్ బాబ్జి, మధుసూదన్‌రెడ్డి, ఎర్రబోలు నర్సింహారెడ్డి, శ్రీరాములు ముదిరాజ్


ముషీరాబాద్‌లో ఎంపీ లక్ష్మణ్‌ను సత్కరిస్తూ..

14న షణ్ముఖశర్మ ప్రవచనం

కాచిగూడ: 'చతురామ్నాయ పీఠాలు- శృంగేరి విశిష్టత, జగద్గురు భారతీ తీర్థ మహాస్వామి వైభవం' పై ఆధ్యాత్మికవేత్త సామవేదం షణ్ముఖ శర్మ ప్రవచనాన్ని ఈ నెల 14న నల్లకుంట శంకరమఠంలో నిర్వహిస్తున్నట్లు అహం బ్రహ్మాస్మి ఫౌండేషన్ నిర్వాహకులు ప్రవీణ్ కులకర్ణి, సంస్థ సభ్యులు గీతామూర్తి తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ... శృంగేరి శారదా పీఠం జగద్గురు శంకరాచార్య భారతీ తీర్థ మహాస్వామి 'సువర్ణ భారతి మహోత్సవం' సందర్భంగా ఈ ప్రవచనం ఉంటుందని పేర్కొన్నారు.

రతన్‌టాటాకు నివాళులు

గోల్నాక, న్యూస్‌టుడే: పారిశ్రామిక దిగ్గజం రతన్‌టాటాకు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం నెహ్రూనగర్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి తెలంగాణ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కాలేరు శ్రీనివాస్‌రావు హాజరై.. చిత్రపటం వద్ద అంజలి ఘటించారు. దేశంలో పారిశ్రామికరంగం అభివృద్ధికి రతన్‌టాటా ఎంతగానో కృషిచేశారని కొనియాడారు.

అరకొర ఏర్పాట్లు.. నిమజ్జన వేళ అవస్థలు


రాంనగర్‌లో నీటితో నింపని తాత్కాలిక కొలను


జెమినికాలనీ సాయిబాబా ఆలయం వద్ద కొలను దుస్థితి

రాంనగర్, న్యూస్‌టుడే: జీహెచ్ఎంసీ, జలమండలి అధికారుల మధ్య సమన్వయలేమితో సద్దుల బతుకమ్మ పండగ రోజున మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. గురువారం సంబంధిత వేడుకల ముగింపును పురస్కరించుకుని.. బతుకమ్మల నిమజ్జనం కోసం జీహెచ్ఎంసీ సర్కిల్-15 పరిధిలోని ముషీరాబాద్‌లో 70 వరకు తాత్కాలిక నీటి కొలనులు ఏర్పాటు చేశారు. అయితే, కొన్నిచోట్ల డస్టుతో నింపిన సంచులను చుట్టూ పేర్చి వాటి మధ్యలో మధ్యలో ప్లాస్టిక్ కవర్‌లను వేసి వెళ్లిపోయారు. మరికొన్నిచోట్ల కర్రలతో ఏర్పాటు చేసినా.. ప్లాస్టిక్ కవర్లలో నాణ్యత లేకపోవడంతో నీళ్లు పోయగానే రంధ్రాలు పడి రోడ్డుపైకి ప్రవహించాయి. మరికొన్నిచోట్ల ఏర్పాటుచేసిన కొలనుల్లో నీళ్లు కూడా నింపకపోవడంతో అతివలకు అవస్థలు తప్పలేదు. అనంతరం ఈ విషయమై బల్దియా అధికారులను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. తాత్కాలిక కొలనులను నీటితో నింపే విషయాన్ని జలమండలి అధికారులు చూసుకోవాలంటూ డీఈ గీత నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు.

సద్దుల పండగ.. అర్ధరాత్రి వరకు సందడిగా


బతుకమ్మలతో గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య


బర్కత్‌పుర రెడ్డి కళాశాల సమీపంలోని అమ్మవారి ఆలయం వద్ద మహిళలు

న్యూస్‌టుడే యంత్రాంగం: సద్దుల బతుకమ్మ వేడుకలు ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల పరిధిలో గురువారం అర్ధరాత్రి వరకు కనులపండువగా కొనసాగాయి. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ మహిళలు, యువతులతోపాటు చిన్నారులూ ఉత్సాహంగా ఆడిపాడారు. ముషీరాబాద్ డివిజన్‌లోని జీహెచ్ఎంసీ వాలీబాల్ క్రీడా మైదానం సహా పలు ప్రాంతాల్లో జరిగిన సంబంధిత వేడుకల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. న్యూనల్లకుంటలో జరిగిన సంబురాల్లో బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దిన మహిళలకు నల్లకుంట కార్పొరేటర్ అమృత బహుమతులను అందజేశారు.


డీడీ కాలనీలో వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, భాజపా నేతలు ఎన్.గౌతంరావు తదితరులు

కార్మికుల సంక్షేమానికి అవిశ్రాంత పోరాటం: ఐఎన్‌టీయూసీ

బర్కత్‌పుర: కార్మికుల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా పోరాడుతున్నామని ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు జి.సంజీవరెడ్డి తెలిపారు. సుమారు 77 ఏళ్లుగా వివిధరూపాల్లో పోరాటాలు చేపట్టి కార్మికుల వేతనాలు, సంక్షేమం, భద్రతపై ప్రభుత్వాలు చట్టాలను తీసుకొచ్చేలా కృషి చేసిందన్నారు. బర్కత్‌పురలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో.. ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘంగా జలమండలి కామ్‌గార్ యూనియన్ ఏర్పడిందని ప్రకటించారు. అనంతరం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌డీ చంద్రశేఖర్ సమక్షంలో జలమండలి కామ్‌గార్ యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు బి.భూమయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.రామరాజు, ప్రధాన కార్యదర్శి సీహెచ్ సురేష్‌బాబు, కోశాధికారి టి.సురేష్, ముఖ్య ఉపాధ్యక్షులు ఆర్.సీతయ్యలకు సంబంధితపత్రాలను అందజేశారు. సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తమ యూనియన్‌ల బలోపేతంతోపాటు కార్మికుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకు పోరాటాలు చేపట్టాలని కోరారు. జలమండలి కార్మికుల సమస్యల పరిష్కారంపైనా దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు.


జలమండలి కార్మిక సంఘ ప్రతినిధులకు అనుబంధపత్రం అందచేస్తున్న సంజీవరెడ్డి

పెయింటర్ అదృశ్యం

నల్లకుంట: పనికి వెళ్లిన వ్యక్తి కనిపించకుండాపోయిన సంఘటన నల్లకుంట ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ వివరాల ప్రకారం.. నర్సింహబస్తీకు చెందిన బూడిద రామ్మూర్తి(36) పెయింటర్. ఈ నెల 10న ఉదయం 9 గంటలకు.. పనికి వెళ్తున్నట్లు కుటుంబికులకు చెప్పి ఇంటినుంచి బయల్దేరాడు. రాత్రి వరకు తిరిగిరాకపోవడంతో.. ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ అని వచ్చింది. అతడి భార్య మాధవి ఫిర్యాదుతో శుక్రవారం కేసు నమోదు చేశారు.

మహిళ మృతదేహం స్వాధీనం

కాచిగూడ: గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని కాచిగూడ రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప, హెడ్ కానిస్టేబుల్ చిన్నానాయక్ వివరాల ప్రకారం.. 55-60 ఏళ్ల మధ్య వయసు కలిగిన మహిళ మృతదేహాన్ని శుక్రవారం ఫలక్‌నుమా స్టేషన్ వద్ద స్వాధీనం చేసుకున్నారు. ఆమె వివరాలు తెలియరాలేదు.



ఈ రోడ్డులో నడిచేదెలా..

మేడ్చల్ పారిశ్రామిక వాడలో రోడ్డు పూర్తిగా బురదతో నిండిపోయింది. పాదచారులు, వాహనదారులు ముందుకు సాగే అవకాశం లేకుండా మారింది. చెక్‌పోస్ట్ భారత్‌గ్యాస్ గోదాము సమీపంలో రోడ్డుపై పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. సమీప పరిశ్రమల నుంచి మురుగు గుంతల్లో చేరుతోంది. – న్యూస్‌టుడే, మేడ్చల్

ఉప్పల్

•ఉప్పల్ •మేడ్చల్

శిల్పారామంలో నేడు ప్రత్యేక కార్యక్రమాలు



కళాకారుల నృత్య ప్రదర్శన

ఉప్పల్, న్యూస్‌టుడే: దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్‌లోని శిల్పారామంలో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి. సాయంత్రం జమ్మిపూజతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. శుక్రవారం శిల్పారామంలో నాట్య గురువు ప్రతిభారాజ్‌గౌడ్ శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి, జానపద నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి.

జిల్లా ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు: కలెక్టర్

శామీర్‌పేట, న్యూస్‌టుడే: విజయదశమి పండుగను జిల్లా ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు.

దసరాకు సర్వం సిద్ధం..



జమ్మి చెట్టు

కీసర, న్యూస్‌టుడే: దసరా పండుగ వచ్చిందంటే చాలు... చిన్నలు, పెద్దలు కొత్త బట్టలు ధరించి ఊళ్లోని ఆలయాలకు వెళ్లి పూజలు చేయిస్తారు. కొన్ని చోట్ల ఇళ్లలో బొమ్మల కొలువు పెట్టడం ఆనవాయితీ. ఈ పండుగ వెనక ఓ విశిష్టత ఉంది.

పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. జగన్మాత దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు యుద్ధం చేసి వధించి జయాన్ని పొందిన సందర్భంగా 10వ రోజు ప్రజలంతా



ఇదే విజయపతాకం ఎగరేసే వేదిక



గుమ్మడికాయలు

సంతోషంగా పండగ జరుపుకుంటారు. అదే విజయదశమి. ఈ రోజున రావణ వధ, జమ్మి ఆకుల పూజ చేస్తారు. అందుకే పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అందరు డప్పు చప్పుళ్లతో జమ్మి చెట్టు వద్దకు ఊరేగింపుగా వెళ్లి అక్కడ జమ్మి చెట్టుకు పూజలు చేస్తారు. ఆ ఆనవాయితీ నియోజకవర్గంలోని మేడ్చల్, శామీర్‌పేట్, కీసర, ఘట్‌కేసర్, మూడుచింతలపల్లి మండలాలు, నాగారం, దమ్మాయిగూడ, ఘట్‌కేసర్, పోచారం, గుండ్లపోచంపల్లి, మేడ్చల్, బోడుప్పల్, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్ పురపాలికల్లో ఈ ఆనవాయితీ ఇప్పటికి కొనసాగుతుంది.

- కీసరలో కొన్ని వందల ఏళ్ల నుంచి గ్రామస్థులు కొత్త బట్టలు ధరించి పంచాయతీ కార్యాలయం ఆవరణలో పూజలు చేసి, విజయ పతాకం ఎగురవేస్తారు.
- మేడ్చల్‌లో బొడ్రాయి నుంచి డప్పు చప్పుళ్లతో జమ్మి చెట్టు వద్దకు వెళ్లి పూజలు చేస్తారు. ప్రధాన వీధిలో రావణాసురుడి దహనం చేస్తారు.
- మేడ్చల్ మండలం పూడూరులో విజయానికి చిహ్నంగా విజయ పతాకం ఎగరేస్తారు.

విజయీభవ..!

- మార్పులకు సిద్ధం
- పర్యావరణ పరిరక్షణ
- చెడు అంశాలను పారదోలుదాం..

ఘట్‌కేసర్, న్యూస్‌టుడే: చెడుపై విజయం సాధించడానికి సిద్ధం చేసేలా విజయదశమి స్ఫూర్తిని ఇస్తోంది. ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న అంశాలపై పాలకులు దృష్టి సారించాలి. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

ఈ ఏడాది మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో విజయ దశమి.. కొత్త ఆశలను తీసుకొచ్చింది. 8 ఏళ్ల నాటి వరకు రంగారెడ్డి జిల్లాగా పేరు ఉన్నా.. మేడ్చల్, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలుగా మారిపోయింది. మారిన రుతువులో పూల గంధాల్లో మైమరించి.. కొత్త జీవితానికి అడుగులు వేయమంటోంది. అమ్మవారి తొమ్మిది రకాల చెడులపై విజయం సాధించినట్లుగానే.. ప్రజలను సైతం సమస్యలపై పోరాడి.. . విజయం వైపు అడుగులు వేయమంటోంది. ఈ పండుగ ప్రత్యేకతను పురాణాలు అద్భుతంగా వివరించాయి. అలనాటి విశేషాలు ఇప్పటి సమస్యలకు పరిష్కారంగా చూపుతున్నాయి.. జిల్లాను మూడు జిల్లాలుగా విభజన చేయడంతో రాష్ట్ర రాజధాని సమీపంలో ఉన్న గ్రామాలు మరింత అభివృద్ధిలోకి వస్తాయని ప్రభుత్వం భావించి ఆ దిశగా చర్యలు చేపట్టింది. కొత్తగా ఏర్పాటైన జిల్లా, రెవెన్యూ డివిజన్లు, మండలాలు, పోలీసు సబ్ డివిజన్లను దసరా నుంచి ప్రారంభించారు. ఆ రోజు జిల్లా ప్రజలకు మంచి జరగాలని ఆ దుర్గామాతనే వేడుకున్నారు.



ఘట్‌కేసర్‌లో పరిశుభ్రతపై అవగాహనలో మున్సిపల్ సిబ్బంది

స్వచ్ఛభారత్ నిరంతర ప్రక్రియ

'స్వచ్ఛభారత్' ఉద్యమం మొదలై ఎనిమిది ఏళ్లు గడిచింది. పరిశుభ్రమైన ప్రదేశాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు చాలా మందికి చేరింది. స్వచ్ఛత అనేది ఒక కార్యక్రమంగా భావించాల్సిన అంశం కాదు. అది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాల్సిన విషయం.

★ దోమల నివారణకు ఈ పనులు అనుకూలంగా ఉంటాయి. లేకపోతే దోమల తీవ్రతతో డెంగీ, చికున్‌గన్యా, మలేరియా లాంటి వ్యాధులు వస్తాయి.

★ చెత్తను తీసుకెళ్లి వీధిలో పారవేయకుండా చెత్తను బండ్లలోనే వేయాలి.

★ పుర పాలికల్లో తడి, పొడి చెత్త వేసేందుకు బుట్టలు పంపిణీ చేశారు. వాటిలోనే చెత్తను వేస్తే పరిసరాలు అపరిశుభ్రంగా మారకుండా ఉంటాయి.

చదువుపై శ్రద్ధ

- ఇప్పటికీ జిల్లాలో 30లక్షలపైగా జనాభా కలిగి ఉన్నా.. అక్షరాస్యత 76.25 శాతానికి మించడం లేదు. మహిళల్లో చదువుకున్న వారు 69.4 మంది మాత్రమే ఉన్నారు. అన్ని సమస్యల్ని అమ్మవారు తొమ్మిది రోజులపాటు ఎలా పోరాడి విజయం సాధించారో.., మనమంతా అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆధ్యాత్మిక గురువులు బోధిస్తున్నారు.
- రాష్ట్రంలోనే అత్యధికంగా మేడ్చల్‌జిల్లాలో 3,327 పారిశ్రామిక అనుమతులను టీఎస్‌ఐపాస్ గత ఎనిమిది ఏళ్లుగా ఇచ్చింది. ఈ పరిశ్రమలు పూర్తి స్థాయిలో అమలయితే జిల్లాలో కొంత మేరకు నిరుద్యోగ సమస్య తీరే అవకాశాలు ఉన్నాయి.
- శామీర్‌పేటలో శాశ్వత కలెక్టరేట్ భవన నిర్మాణం పూర్తి అయి అందులోనే పాలన కొనసాగుతోంది. రాచకొండ పోలీసు కమిషనరేట్‌కు శాశ్వత భవనానికి మేడిపల్లి మండలంలో 52 ఎకరాలు ప్రభుత్వం కేటాయించింది.

బారు కాదు... జీహెచ్ఎంసీ పార్కు



నాచారం, న్యూస్‌టుడే: మల్లాపూర్‌లోని శక్తిసాయినగర్ బస్సుకూడలి వద్ద ఉన్న జీహెచ్ఎంసీ పార్కు మందుబాబులకు అడ్డాగా మారింది. రాత్రి 9గంటలు దాటితే మందుబాబులంతా చేరి పార్కును దుర్గంధ భరితంగా మార్చుతున్నారు. మద్యం సీసాలు, తినిపడేసిన ఆహారపదార్థాలు పడేయడంతో దుర్వాసన వస్తోంది. జులాయిల ఆగడాలతో కాలనీవాసులు నరకయాతన పడుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు.

నాగారంలో జూద స్థావరంపై పోలీసుల దాడి

కీసర: ఓ విల్లాలోని జూద స్థావరంపై కీసర పోలీసులు దాడి చేశారు. 8 మంది యువకులను అదుపులోకి తీసుకొని రూ.3.41 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. కీసర సీఐ వెంకటయ్య వివరాల ప్రకారం. నాగారం పురపరిధిలోని రాంపల్లిలో మోడీ విల్లాలో కొందరు యువకులు జూదం ఆడుతుండటంతో ఎస్ఐ నాగరాజు శుక్రవారం సాయంత్రం సిబ్బందితో దాడి చేశారు. ఇందులో నాగారం చెందిన ఓ ప్రజాప్రతినిధి కుమారుడితో పాటు రాంపల్లి, దమ్మాయిగూడ, అహ్మద్‌గూడ ఆర్‌జీకేకు చెందిన యువకులు ఉన్నారు

లారీ ఢీ కొని వ్యక్తి మృతి

మేడ్చల్, న్యూస్‌టుడే: కుత్బుల్లాపూర్ మండలం బహదూర్‌పల్లిలో నివాసం ఉండే నీలగిరి జగన్నాథ సాహూ(40) శుక్రవారం సాయంత్రం బాసురేగడి ప్రాంతంలోని ఎమ్ఈఐఎల్ కంపెనీలో విధులు ముగించుకుని ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. వీఆర్ఎల్ ఆర్ఎమ్సీ కంపెనీ సమీపంలో ఎదురుగా వచ్చిన డీసీఎం అతివేగంగా ఢీ కొట్టింది. సాహూ మీదునుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీ కొని..

మేడ్చల్, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఓ వ్యక్తి మృతిచెందాడు. మేడ్చల్ జాతీయరహదారి డబీల్‌పూర్ కూడలి సమీపంలో శుక్రవారం గుర్తు తెలియని వాహనం ఢీ కొంది. 40ఏళ్లున్న వ్యక్తి మృతి చెందాడని పోలీసులు తెలిపారు.

భక్తుల కల్పవల్లి మాతా నిమిషాంబికాదేవి



బంగారు,వెండి చీరెలో అమ్మవారు...

సోమ క్షత్రియ వంశస్థుల ఇలవేల్పుగా పూజలందుకుంటున్న మాతా నిమిషాంబికాదేవి ఆలయాన్ని బోడుప్పల్‌లో 2006లో నిర్మించారు. కర్ణాటక రాష్ట్రం గంజాం జిల్లాలో మాతా నిమిషాంబికా దేవి స్వయంభూగా వెలిసిందని అక్కడి స్థల పురాణంలో తెలుస్తోంది. హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు చెందిన సోమక్షత్రియ, నకాషి వృత్తిదారులు అక్కడి దాకా వెళ్లి దర్శించుకోవడం వ్యయప్రయాసలతో కూడిన పనిగా భావించి చందాలు వేసుకొని ఆలయం నిర్మించారు. అమ్మవారికి 'నిమిషాల్లోనే కోర్కెలు తీర్చే' తల్లిగా పేరుంది. ఐదుగురు వ్యక్తులు సభ్యులుగా ఏర్పడి 1999లో ఆలయ నిర్మాణానికి స్థలం కొనుగోలు చేశారు. 2004 నుంచి 2006వరకు ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆలయంలో ప్రతి ఏటా వార్షికోత్సవాలు, బ్రహ్మోత్సవాలతోపాటు అమ్మవారి అవతరణ వేడుకలు, శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, పండుగలు, పర్వదినాలను పురస్కరించుకొని ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తుంటారు. బంగారు, వెండి చీరెలు, లక్షగాజుల వేడుక, శాకాంబరి ఉత్సవం ప్రత్యేకం. ఆలయానికి జంట నగరాలతోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన భక్తులు దర్శిస్తుంటారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, నవావరణపూజలు, చండీ హోమం ప్రత్యేకం. 16 ప్రదక్షిణలు చేసి కోరికలు కోరితే నిమిషాల్లోనే తీరుస్తుందని నమ్మకంతో అమ్మవారిని పూజిస్తారు. మహిళలు అధిక సంఖ్యలో నిత్యం ఆలయానికి వస్తుంటారు. – న్యూస్‌టుడే, బోడుప్పల్

యువకుడి అదృశ్యం

నాచారం: ఇంట్లో నుంచి వెళ్లిన యువకుడు తిరిగి చేరుకోలేదు. సీఐ రుద్వీర్‌కుమార్ వివరాల ప్రకారం.... మల్లాపూర్ పాతగ్రామానికి చెందిన బి. రమేష్ ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తాడు. ఈనెల 1న మల్లాపూర్‌లోని ఇంటికి వచ్చి తిరిగి ఎర్రమంజిల్ పోతున్నానని తల్లిదండ్రులకు చెప్పి వెళ్లారు. ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు.

జయ.. జయహో మహిషాసుర మర్దిని



హెచ్‌బీకాలనీ




తిరుమలానగర్



మేడ్చల్‌లో..




బోడుప్పల్‌లో



మోహన్‌రావునగర్



జైజవాన్ కాలనీ



ఉప్పల్ వెలుగుగుట్ట



కీసరగుట్టలో



తూంకుంట



గోఖలేనగర్..



గాయత్రి మహాక్షేత్రంలో..



చక్రీపురం కాలనీలో..



ఉప్పల్ అమృత కాలనీలో..

కాలనీ కమాన్ ప్రారంభం

బోడుప్పల్ ప్రజలకు చేసే సేవా కార్యక్రమాలే చిరస్థాయిగా నిలుస్తాయని బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం కమలానగర్‌కాలనీ కమాన్‌ను ఆయన కార్పొరేటర్లు నర్సింహారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, దాత వెంకట్‌రెడ్డి,నియోజకవర్గం కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కిషోర్ గౌడ్‌లతో కలిసి ప్రారంభించారు.

రావణ దహనం, జమ్మిపూజకు ఏర్పాట్లు



ఉప్పల్‌లో

ఉప్పల్: ఉప్పల్, చిలుకానగర్ ప్రాంతాలలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి. ఉప్పల్ మున్సిపల్ మైదానంలో దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రావణ దహనం, జమ్మిపూజతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. బాణసంచాతో రావణ దహన కార్యక్రమం జరగనుంది.

జగన్మాత వీడ్కోలుకు వేళాయె..



నీటి కొలనును పరిశీలిస్తున్న అధికారులు



జమ్మికొట్టే ప్రదేశంలో విద్యుత్తు దీపాల అమరిక

కాప్రా, న్యూస్‌టుడే: కాప్రా సర్కిల్ పరిధిలో విజయదశమి వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. సర్కిల్ పరిధిలోని రావణాసురుని దహనం చేసే ప్రాంతాలు, జమ్మికొట్టే కాలనీల్లో నిర్వాహకులతో కలిసి జీహెచ్ఎంసీ, విద్యుత్తు విభాగం ఆధ్వర్యంలో సన్నాహాలు చేశారు. నిమజ్జనానికి అమ్మవారి విగ్రహాలను తరలించే ప్రధాన రహదారులకు మరమ్మతులు చేపట్టారు.

- నవరాత్రి ఉత్సవాల్లో పూజలు అందుకున్న దుర్గామాత విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు కాప్రా, చర్లపల్లి చెరువుల్లోని కృత్రిమ కొలనును సిద్ధం చేశారు. విద్యుత్తు దీపాలు, రక్షణ వ్యవస్థ, సీసీ కెమెరాలు, మంచినీరు వంటి సౌకర్యాలను చేశారు.
- అమ్మవారి విగ్రహాల ఊరేగింపుల సమయంలో రాచకొండ పోలీసులు నిబంధలను విధించారు. డీజే, హోరు శబ్దాలను నిషేధించారు.

ఏర్పాట్లు	కాప్రా సర్కిల్
• కేటాయించిన నిధులు	: రూ.7.50 లక్షలు
• నిమజ్జన నీటి కొలనులు	: 2 (కాప్రా, చర్లపల్లి చెరువులు)
• పారిశుద్ధ్య సిబ్బంది	: 30 మంది
• రావణాసుర దహన ప్రాంతాలు	: 7
• జమ్మికొట్టే ప్రాంతాలు	: 24

నిబంధనలు పాటించాలి: జి.అంజయ్య, ఇన్‌స్పెక్టర్, కుషాయిగూడ

విజయదశమి వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలి. పట్టణంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశాం. డీజేలను నిషేధించాం.

పకడ్బందీగా ఏర్పాట్లు: ఎన్.నాగేందర్, ఈఈ, జీహెచ్ఎంసీ


విజయదశమి సందర్భంగా ఏర్పాట్లు పూర్తి చేశాం. చిన్న విగ్రహాల నిమజ్జనానికి కొలనులను సిద్ధం చేశాం. నిర్వాహకులు భారీ విగ్రహాలను సరూర్‌నగర్, ట్యాంక్‌బండ్‌కు తరలించాల్సిందే.

కిరాణ దుకాణంలో చోరీ

కీసర, న్యూస్‌టుడే: కీసరలోని శివాజీనగర్‌కాలనీలో గురువారం అర్ధరాత్రి ఓ కిరాణ దుకాణంలో చోరీ జరిగింది. రూ.10 లక్షల విలువ చేసే సామగ్రితో పాటు నగదు ఎత్తుకెళ్లారు. కీసర సీఐ వెంకటయ్య వివరాల ప్రకారం. శివాజీనగర్‌కాలనీలోని ఆలీ కిరాణ దుకాణం షటర్‌ను ఇనుప రాడ్లతో పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. సీసీ కెమెరా కనెక్షన్లు కట్ చేసి డీవీఆర్ ఎత్తుకెళ్లారు. దుకాణంలో ఉన్న రూ.4 లక్షలు విలువ చేసే సిగరెట్ ప్యాకెట్లు, ప్రైవేటు చిట్టీ ఎత్తగా వచ్చిన డబ్బులు తెచ్చి డ్రాలో పెట్టిన రూ.5.23 లక్షల నగదును తీసుకెళ్లారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కీసర పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ ట్రాలీని ఢీకొట్టిన వ్యాన్ డ్రైవర్

బయోటెక్ ఉద్యోగిని దుర్మరణం



ఎవిలిన్

శామీర్‌పేట, న్యూస్‌టుడే: ఐదు నిమిషాల్లో బయోటెక్ సంస్థలోకి వెళ్లే సమయంలోనే వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపాడు. ముందు వెళ్తున్న ట్రాక్టర్ ట్రాలీని వెనక నుంచి అతివేగంగా ఢీకొట్టడంతో ఉద్యోగి దుర్మరణం చెందారు. రాజీవ్ రహదారిపై శుక్రవారం ఈ ప్రమాదం జరిగింది. ఇన్‌స్పెక్టర్ యాదయ్యగౌడ్ కథనం ప్రకారం.. గ్రేటర్ హైదరాబాద్, బేగంపేట ప్రాంతానికి చెందిన ఏవిలిన్(31) మరో 8 మంది ఉద్యోగులతో వింగర్ వ్యాన్‌లో హైదరాబాద్ నుంచి తుర్కపల్లి వెళ్తున్నారు. రాజీవ్ రహదారి దిగి జీనోమ్వ్యాలీ రోడ్డులోకి వెళ్లే సమయంలోనే వింగర్ వాహనం డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి మజీద్‌పూర్-మురహరిపల్లి గ్రామాల మధ్య ట్రాక్టర్ ట్రాలీని వెనక నుంచి ఢీకొట్టారు. డ్రైవర్‌కు ఎడమ వైపు ముందు సీటులో కూర్చున్న ఏవిలిన్ తలకు తీవ్ర గాయాలై సంఘటన స్థలంలోనే దుర్మరణం చెందారు. బయోటెక్ కంపెనీ ఉద్యోగులు భవానీ, జ్యోత్స్నలకు స్వల్ప గాయాలయ్యాయి.

అనుమానాస్పద స్థితిలో బాలిక ఆత్మహత్య

శామీర్‌పేట, న్యూస్‌టుడే: తూంకుంట పుర పాలిక పరిధిలో ఓ బాలిక అనుమానాస్పదస్థితిలో ఆత్మహత్యకు పాల్పడింది. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా నుంచి బతుకు దెరువుకు వలస వచ్చిన కుటుంబంలోని కుమార్తె(12) ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కారణాలు తెలియలేదని శామీర్‌పేట ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనాథ్ వివరించారు.